www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 10 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి మార్గశిర అమావాస్య

30 డిసెంబర్ 2024 - 05 జనవరి 2025

వెల : ₹20/-




# అరాచక వికటిరోష్టు!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# సంభాల్ తవ్వకాలలో...

సంభాల్ (ఉత్తరప్రదేశ్) పరిణామాలు అందరికీ తెలిసినవే అయినా, ఆ క్రమంలోనే కొత్తగా బయటపడిన ఒక చారిత్రక వాస్తవం గురించి కూడా కొంచెం తెలియాలి. అక్కడ జామా మసీదు హిందూ దేవాలయమన్న వివాదంతో కోర్టు సర్వేకి ఆదేశించింది. భారత పురావస్తు సర్వే శాఖ ఆధ్వర్యంలో సర్వే జరుగుతున్నది కూడా. ఆ క్రమంలోనే 150 ఏళ్ల నాటి ఒక మెట్ల బావి కూడా బయటపడింది. ఇది ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నాటి యోధులకు ఆశ్రయమిచ్చింది. సర్వేలో భాగంగా లక్ష్మణ్‌గంజ్ అనే చోట కూడా తవ్వకాలు జరుపుతున్నారు. అందులోనే ఈ మెట్లబావి బయటపడింది. ఇది బంకె బిహారీ ఆలయానికి సమీపంలోనే ఉండడం విశేషం. 400 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ బావి ఉంది. ఆందోళనలను అణచివేయడానికి వెళ్లే ప్రభుత్వ బలగాలను గమనించేందుకు కూడా ఈ బావి ఉపయోగపడేది. పాలరాతితో నిర్మించిన ఈ బావి బయటపడిన సంగతిని జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా మీడియాకు వెల్లడించారు. దీనినే స్థానికులు బావోలి అని పిలుస్తారు. నాలుగు అంతస్తులు ఉన్న ఈ బావిలో రెండు మూడు అంతస్తులు పాలరాయితో కట్టారు. పై అంతస్తు ఇటుకలతో నిర్మించారు. బిలారీ వంశీకుల కాలంలో దీనిని నిర్మించారు. అంతకు రెండు రోజుల ముందు ఇక్కడి అయిదు క్షేత్రాలను, 19 బావులను భారత పురావస్తు శాఖ వెలికి తీసింది.



# దీపావళి నుండి సంక్రాంతి వరకు

## జాగృతి కానుక ! త్వరపడండి..

ధర్మరక్షణ కోసం, ఈ మట్టి పరిమళంతో వెలువడుతున్న పత్రిక జాగృతి...
1948లో ప్రారంభమై 77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ భావాల పత్రిక..జాగృతి..
గర్వించదగిన తెలుగు వారపత్రిక... ఎన్నో ప్రత్యేక సంచికలను వెలువరిస్తున్నది.

**ఇలాంటి పత్రికలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాము**

~~850/-~~ **750/-**

**నవంబర్ 1 నుంచి జనవరి 15 వరకు**
**సం॥ర చందాలో రూ.100/- మరియు**
**5 సం॥రాల చందాలో రూ.500లు**
**ప్రత్యేక తగ్గింపును అందిస్తుంది.**

~~4000/-~~ **3500/-**

**కావున వెంటనే మీరు చందాదారులుగా చేరండి... చేర్పించండి...**

సంవత్సర చందా రూ.750/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

5 సం.రాల చందా రూ.3500/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1374/-
https://payit.cc/S32796

**Jagriti Bank A/c details**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,
Hyderabad. IFSC : UTIB0002157,

వివరాలకు సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ :
040-2756 1453
99599 97013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.3500** **సంవత్సర చందా రూ.750**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

రైళ్లు పట్టాలు తప్పడం ప్రపంచమంతటా ఉంది. ఆ విషాదం నుంచి ఆయా సమాజాలు బయటపడడానికి చాలా కాలమే పడుతుంది కూడా. ఆ ప్రమాదాలలో కొన్ని నిర్లక్ష్యం కారణంగా జరిగినవి. ఇంకొన్ని ఇతర తప్పిదాల కారణంగా, అడపాదడపా ప్రకృతి వైపరీత్యాలు కూడా అందుకు కారణమవుతూ ఉంటాయని మనకు తెలుసు. కానీ మన దేశంలో రైళ్లు పట్టాలు తప్పడానికి కొద్దినెలల క్రితం కొన్నిచోట్ల జరిగిన ప్రయత్నాలు జాతిని తీవ్ర విభ్రాంతికి గురి చేశాయంటే సత్యదూరం కాబోదు. పట్టాలను కలిపి ఉంచే సీలలను తొలగించడం, బండరాళ్లను అడ్డంగా పెట్టడం, గ్యాస్ సిలిండర్‌లు పెట్టడం, భారీ దుంగలు పేర్చడం వంటి చర్యలు మనం గమనించాం.

సీలల తొలగింపు, బండరాళ్లు, గ్యాస్ సిలిండర్లు, దుంగలు వంటివన్నీ ముమ్మాటికీ ఎవరో కుట్ర చేసిన కారణంగానే కనిపిస్తాయి. కొన్ని వందల మందిని చంపి ఏదో సాధిద్దామనుకోవడం కనీస మానవత్వం ఉన్నవారు చేయవలసింది కాదు. కానీ, తమకూ మానవత్వానికీ చుక్కెదురని కొందరు వ్యక్తులు చెప్పదలుచుకున్నారు. వారు నమ్మే మతాలు ఈ ధోరణిని సమర్ధిస్తున్నాయని అనుకోవాలేమో కూడా. అందులో ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్న వర్గాలకు చెందిన అమాయకులు కూడా ఉంటారు. వారి ప్రాణాల కంటే, తమ కాఠిన్యం వెల్లడి కావడమే ముఖ్యమని, భీతావహ సృష్టే ముఖ్యమని ఆ మతాలు అనుకుంటున్నందుకే చేయూతనిస్తున్నాయంటే తప్పుకాదు. ఒకటి వాస్తవం. దేశంలో కల్లోలం రేపే, వందలాది మంది అమాయకుల ప్రాణాలు తీసే ఇలాంటి చర్యలు వరసగా జరిగితే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించలేదు. ఏదో విధంగా వాటి మూలాలు కనుగొనే ప్రయత్నం తప్పక చేస్తుంది. చేయాలి.

ఇప్పుడు అదే జరిగింది. రైళ్లను పడగొట్టేందుకు ఆ మధ్య వరసగా జరిగిన విఫలయత్నాల మీద ప్రభుత్వం కన్నేసినట్టే ఉంది. ఈ క్రమంలో బయటపడిన విషయాలు అత్యంత జుగుప్సాకరంగా, బాధాకరంగా ఉన్నాయి. ఇందులో విద్యను విషపూరితం చేయడం ఉంది. మతానికీ, మారణకాండకీ లంకె పెట్టే ఉన్మాదం ఉంది. పైగా ఆ మూలాలన్నీ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఉత్తరప్రదేశ్

**శాలివాహన 1946 శ్రీ క్రోధి మార్గశిర అమావాస్య**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం
**అదొక చీకటిరోజు!**



ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి
20లో



జాతీయం
**కశ్మీర్ తరహాలోనే సంభాల్ అల్లర్లు?**
26లో

# జాగృతి

## సంపాదకీయం

యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) బయటపెట్టినవే. ఝాన్సీ, కాన్పూర్‌లలో ఆ ప్రయత్నాలు జరిగాయి. ఎన్ఐఏ, ఏటీఎస్ వెల్లడించిన వాస్తవాలను బట్టి రైళ్లను పట్టాలు తప్పించడ మెలాగో కొన్ని మదర్సాలలో తర్ఫీదు ఇస్తున్నారు. అంటే మదర్సాలలో రైళ్లను ప్రమాదాలకు గురి చేసే పద్ధతుల గురించి పాఠ్యప్రణాళికలు ప్రవేశపెట్టారు. కొన్ని మదర్సాలు తమ విద్యార్థులను ఉగ్రవాదం వైపు నడిపిస్తు న్నాయి. అందులో భాగంగానే రైళ్లను పడగొట్టే పనికి పురిగొల్పుతున్నాయని పలు మదర్సాలలో తనిఖీలు చేసిన తరువాత తేలింది. అయితే ఈ క్షుద్ర విద్యని నేరుగా బుర్రలకెక్కించే పని చేయకుండా, ఆన్‌లైన్ పద్ధతిని ఆశ్రయించారు.

## నివ్వెరపరిచే నిజం

తనిఖీలలో చాలా వీడియోలు దర్యాప్తు సంస్థల చేతికి చిక్కాయి. రైళ్లను కూల్చమని యువతకు బోధించడంతో పాటు, ఆ పని ఎలా చేయాలో కూడా ఈ వీడియోల ద్వారా మదర్సాలు మార్గాలు కూడా చూపించాయి. ఈ మహా దారుణమైన ఘాతుకానికి సంబంధించి ముఫ్తీ ఖాలిద్ నద్వీ అనే వ్యక్తిని దర్యాప్తు సంస్థలు అదుపులోకి తీసుకుని ప్రశ్నించాయి. ఈ మాట చెప్పుకోవలసి రావడం సిగ్గు చేటే అయినా, ఇతడు మదర్సాలో విద్యాబుద్ధులు నేర్పే ఉద్యోగంలో, అంటే బోధకునిగా ఉన్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఒక వర్గం మీడియా మాత్రమే వెల్లడించింది. డిసెంబర్ 15న నద్వీ ఇంటిని దర్యాప్తు సంస్థలు ముట్టడించాయి. కొన్నిగంటల పాటు తనిఖీ చేశాయి. దొరికిన ఆధారాల మేరకు నద్వీని అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేశాయి. ఆ తరువాతి పరిణామాలు మరింత ప్రమాద భరితంగా కనిపిస్తున్నాయి.

రైళ్లు పడగొట్టడం, వందలాది ప్రాణాలు హరించడం వంటి చర్యలకు ప్రోత్సహించే వ్యక్తిని చూసి అతడి వర్గం తలదించుని ఉండవలసింది. గడ్డి పెట్టవలసింది. కానీ అందుకు విరుద్ధంగా జరిగింది. నద్వీని పోలీసు స్టేషన్‌కు తరలిస్తున్న వాహనానికి స్థానికంగా ఉండే ఆ వర్గీయులు పెద్ద ఎత్తున అడ్డుపడ్డారు. ఇందులో పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఉండడమే దిగ్భ్రాంతి కలిగిస్తుంది. అతడిని అదుపులోకి తీసుకున్న తరువాత ఒక మసీదు నుంచి వినిపించిన హెచ్చరిక ఫలితమే అదంతా. మొత్తానికి నద్వీని పోలీసుల అదుపులో నుంచి తప్పించారు. అయితే దర్యాప్తు సంస్థలు వెనక్కి తగ్గలేదు. భద్రతా బలగాల అదుపులో ఉన్న నద్వీని విడిపించడానికి మూకుమ్మడి దాడికి దిగన నేరంపై దాదాపు 100 మంది మీద కేసులు పెట్టారు. వాళ్ల కోసం వేట కూడా మొదలయింది. ఏమైనా దర్యాప్తు బృందాలు మళ్లీ నద్వీని పట్టుకుని పోలీసు స్టేషన్‌లోనే విచారించారు. ల్యాప్‌టాప్, మొబైల్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. నద్వీకి ఉగ్రవాద కార్యకలాపాలతోను, విదేశీ నిధుల వ్యవహారాలలోను సంబంధాలు ఉన్నట్టు గుర్తించారు.

గడచిన మూడు మాసాలలో పట్టాల మీద ప్రమాదకర వస్తువులు ఉంచి రైళ్లను ప్రమాదాలకు గురి చేయాలన్న ప్రయత్నం పలుసార్లు జరిగింది. రైళ్ల డ్రైవర్లు, స్థానికుల జాగరూకత వల్ల అదృష్టవశాత్తు పెను ప్రమాదాలు తప్పాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్, కాళింది ఎక్స్‌ప్రెస్‌లను ప్రమాదాలకు గురి చేయడానికి ఈ దుష్ట పన్నాగాలు పన్నారు. వందే భారత్ రైలు మీద రాళ్లు రువ్విన దుర్ఘటనలు కూడా జరిగాయి. ఈ దేశంలో విపక్షాల ధోరణి, ఒక వర్గం మీడియా ధోరణి, ఉదారవాదులు, సెక్యులరిస్టుల అంధత్వం ఆత్మహత్యా సదృశం కాదా? రైలు ప్రమాదాలకు గురైనప్పుడు ప్రభుత్వాల మీద ధ్వజమెత్తిన ఆ వ్యవస్థలు, ఆ ప్రమాదాలకు హేతువులు బయటపడుతున్నప్పుడు మౌనం దాల్చడం ఏమిటి? ఇది జాతిని నిర్వీర్యం చేసే జాడ్యం కాదా? ★

30 డిసెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**చీర చిరిగింది**

– బలభద్రపాత్రుని శంకర్





| | | |
|---|---|---|
| ప్రియాంక సంచుల సంచలనం (అరంగేట్రం) | – | 15 |
| వెండితెరపై రాజకీయ నీడలు? (తెలంగాణ) | – | 16 |
| రైల్వే సేవలు విస్తృతం.. దండిగా నిధులు (ఆంధ్రప్రదేశ్) | – | 18 |
| సిరియా మరొక అఫ్ఘానిస్తాన్‌గా మారుతుందా? (అంతర్జాతీయం) | – | 24 |
| పుస్తకం 'మస్తక' భూషణం (మహిళ) | – | 28 |
| పూర్వికుల నెత్తురు నోరు విప్పుతోంది! (గతం) | – | 30 |
| ఒక దేశం – ఒకే ఎన్నిక (చర్చ) | – | 34 |
| అవీ ఇవీ | – | 36 |
| నవతరం విజయాల 2024! (క్రీడ) | – | 43 |
| విజయాలను మించిన వివాదాలు! (సినిమా) | – | 50 |

2024 లోక్‌సభ ఎన్నికలలో 99 సీట్లు గెలిచి ఇక తిరుగులేదనుకుంటూ విర్రవీగడం మొదలుపెట్టిన కాంగ్రెస్‌కూ, దాని మిత్రులకు ఆపై వరసగా అపజయాలే ఎదురయ్యాయి. ఆదానీ అనే మొండికత్తితో కొంతకాలంగా చేస్తున్న విన్యాసాలు విఫలమయ్యాయి. ప్రతి అంశానికి అధికార పార్టీని బోనులో ఎక్కించే ప్రయత్నం నిరంతరం బెడిసికొడుతూనే ఉంది. ఆఖరికి రాజ్యాంగమనే అస్త్రాన్ని బయటకు తీసింది. లోక్‌సభ ఎన్నికలలో రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని, 400 స్థానాలు అడుగుతున్నది అందుకేనని బీజేపీ మీద దుమ్మెత్తి పోసి, కాస్త లబ్ధి పొందింది. ఇంకా ఇంకా పొందాలన్న దురాశకు పరాకాష్ట లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ. కానీ ఏమైంది? రాజ్యాంగ రక్షణలో, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ చేసినవన్నీ చారిత్రక తప్పిదాలేనన్న సంగతి ఈ చర్చతో వెల్లడైంది. రాజ్యాంగాన్ని రక్షించామని, అంబేడ్కర్‌ను గౌరవించామని చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి ఒక్కటంటే, ఒక్క బలమైన వాదన కూడా కనిపించలేదు. అందుకే వినిపించలేకపోయింది. ప్రథమ ప్రధాని నెహ్రూ నుంచి ఇందిర, రాజీవ్, నేడు రాహుల్ వరకు ఎక్కడో ఒకచోట, ఏదో ఒకసారి అంబేడ్కర్‌ను కించపరిచినవారే. రాజ్యాంగం పరువును మంటగలిపినవారే. ఆ పచ్చి నిజమే సభలో వెల్లడైంది. జాతి గమనించింది. దీనితో తీవ్ర నిరాశకు గురైౖ అమిత్ షా ఉపన్యాసంలో ఒక మాటను పట్టుకుని గెలవాలని అనుకుంది. కానీ ఆ ప్రయత్నం కూడా కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదాలన్న కోరికనే ప్రతిబింబించింది. ఆఖరికి కాంగ్రెస్ పార్టీ దేశ అత్యున్నత చట్టసభ ముందు బీజేపీ సభ్యుల మీద భౌతికదాడికి దిగింది. సాక్షాత్తు ఆ పార్టీ నాయకుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఒక గూండా కంటే తక్కువగా ఏమీ ప్రవర్తించలేదు. ఆయన దురుసు పరివర్తన కారణంగా ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. ఒక మహిళా ఎంపీ, అందునా ఆదివాసీ వనిత రాహుల్ మీద తీవ్ర ఆరోపణలే చేశారు. ఆ బీజేపీ ఎంపీలు ప్రదర్శించిన నటనకు పురస్కారాలు ఇవ్వవచ్చునంటూ సమాజ్‌వాదీ ఎంపీ జయా బాధురి చేసిన విమర్శ విపక్షాల జుగుప్సాకర దృష్టికి అద్దం పట్టాయి. కాంగ్రెస్ ప్రవర్తన ప్రజాస్వామ్యానికి చేటు చేసేదే. ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ రక్షణ గురించి కంకణం కట్టుకున్నట్టు చెబుతున్న పార్టీ పార్లమెంట్ ముంగిట రక్తపాతం సృష్టించింది. దీనికి మకరద్వారం వేదిక అయింది. ఒకటి తథ్యం. ఈ పరిణామాలన్నీ అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఏనాడూ గౌరవించలేదన్న నిజాన్ని మరొకసారి ఈ తరానికి తెలియచేయడానికే ఉపకరించాయి.






భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించినందుకు హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలంటూ ఇండియా కూటమి ఆరంభించిన రగడ తీవ్ర పరిణామాలకు దారి తీసింది. తాము బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను అవమానించలేదని, విపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని ఎన్డీఏ సభ్యులు ఎదురు దాడికి దిగిన నేపథ్యంలో డిసెంబర్ 19న పార్లమెంట్ ప్రాంగణంలో గందరగోళ వాతావరణం నెలకొన్నది. దేశ అత్యున్నత చట్టసభ వాకిలి రణరంగంగా మారింది. ఒకరిని మరొకరు తోసివేసే దశకు రగడ చేరుకోవడంతో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. రాహుల్ గాంధీ తోసివేయడంతోనే తమ ఎంపీలు గాయపడ్డారని ఎన్డీఏ ఆరోపిస్తే, ఎన్డీఏ ఎంపీల కారణంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గాయపడ్డారని ఇండియా కూటమి ఎంపీలు ప్రత్యారోపణ చేశారు. చివరకు రాహుల్ గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. రెండు కూటముల ఎంపీలు పరస్పరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఇటువంటి సంఘటన జరగలేదు. డిసెంబర్ 19న పార్లమెంట్ మకరద్వారం వద్ద అధికార, విపక్ష నేతల మధ్య జరిగిన తోపులాట సంఘటనల నేపథ్యంలో ఇటువంటివి పునరావృత్తం కాకుండా ఉండేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పార్లమెంట్ ప్రవేశ ద్వారాల వద్ద ధర్నాలపై నిషేధం విధించడం తర్వాతి పరిణామం.

### అసలేం జరిగిందంటే...

భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో రెండు రోజుల



ఇండీ కూటమి ఎంపీల రగడ

# క చీకటిరోజు!

చర్చ జరిగింది. డిసెంబర్ 18న జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తూ, రాజకీయ లబ్ధి కోసం అంబేద్కర్ పేరును ఉపయోగించుకోవడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. అంబేద్కర్, అంబేద్కర్ అంటూ జపం చేస్తున్నారు. దీనికి బదులుగా దేవుడి పేరు తలచుకుంటే పుణ్యమైనా వస్తుంది, స్వర్గానికి వెళ్లవచ్చని అన్నారు. నిజానికి అమిత్ షా అన్న మాటలు అంబేద్కర్‌ను ఉద్దేశించినవి కావు. విపక్ష స్వార్థ ఓటు బ్యాంకు రాజకీయాల గురించి మాత్రమేనని అర్థమవుతుంది. ఆయన పేరు ఓట్లను రాల్చకపోతే ఆ పార్టీలు ఆయన్ను పట్టించుకుంటాయా? ఇవాళ నెహ్రూ, గాంధీల పేర్లు చెబితే ఓట్లు రాలవు. వారి పేర్లకంటే ఓట్లు పడే అంబేద్కర్ పేరుకే ప్రాధాన్యతనిచ్చేది అందుకనే! ఒక్క కాంగ్రెస్ మాత్రమే కాదు, దేశంలో


ఆసుపత్రిలో గాయపడిన బీజేపీ ఎంపీలు రాజ్‌పుత్, సారంగి

చాలా రాజకీయ పార్టీల పరిస్థితి ఇదే. నిజానికి ఎత్తుగడ. ఫలితంగా రాజకీయ పార్టీలు 'రిజర్వేషన్ల'ను, 'ఓటు బ్యాంకును' ఒక తేనెతుట్టె మాదిరిగా మార్చేశాయి.

**పరస్పర దాడులు**

అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు తీవ్రంగా విమర్శించడం సహజ పరిణామమే. ఎక్స్ వేదికగా రాహుల్ స్పందిస్తూ మనుస్మృతిని (నిజానికి హిందూ పురాణాల ప్రకారం ఇప్పుడున్నది యాజ్ఞ్యవల్క స్మృతి) విశ్వసించేవారు కచ్చితంగా అంబేద్కర్‌తో విభేదిస్తారని ట్వీట్‌లో పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను హోంమంత్రి అవమానించడంతో బీజేపీ–ఆర్ఎస్ఎస్‌లు త్రివర్ణ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు అశోక్ చక్రాన్ని విమర్శించారని సంఘ్



పరివార్ మనుస్మృతిని అమలు చేయాలను కుంటున్నారని ఖర్గే అన్నారు. అంబేద్కర్ దేవుడికంటే తక్కువేం కాదు. ఆయన దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారికి, మైనారిటీలకు, పేదలకు దూతగా ఉన్నారన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ అంబేద్కర్ సేవలను తక్కువ చేసి చూపుతున్నా యంటూ అధికార పక్షంపై ఎదురుదాడికి దిగారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరలించేందుకే బీజేపీ ఈ ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై వారు చర్చించాలనుకోవడంలేదని ఖర్గే అన్నారు. అంబేద్కర్ అంటే బీజేపీకి ఎటువంటి గౌరవం లేదని, సంకుచిత రాజకీయ లక్ష్యాల కోసం ఆయన్ను కించపరచాలని చూస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. రాజ్యసభలో అమిత్ షా చేసిన ప్రసంగాన్ని తొలగించాలని ఎక్స్ మాధ్యమాన్ని ప్రభుత్వం కోరగా దాన్ని తిరస్కరించిందని కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనేత్ తెలిపారు.

పరిస్థితి తీవ్రత గమనించిన బీజేపీ నాయకత్వం తమ వాదనకు పదును పెంచింది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా రంగంలోకి దిగి, చారిత్రకంగా కాంగ్రెస్ అంబేద్కర్‌కు ఏ తీరున వ్యతిరేకంగా వ్యవహరించిందో వివరిస్తూ ఎదురు దాడికి దిగారు. హోంమంత్రి అమిత్ షా కూడా ప్రెస్‌మీట్ పెట్టి రాజ్యాంగానికి, అంబేద్కర్‌కి కాంగ్రెస్ వ్యతిరేక మంటూ ఆరోపణలు గుప్పించారు. ఇదే సమయంలో బీజేపీ మంత్రులు కూడా చురుగ్గా సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టారు. భద్రతా సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపి ఆ దారి గుండా వెళ్లాలని పదేపదే అభ్యర్థించినా రాహుల్ వారి అభ్యర్థనను తిరస్కరించారని మరో ఎంపీ బాన్సూరీ స్వరాజ్ వెల్లడించారు. ఇదిలావుండగా రాహుల్ గాంధీపై నాగాలాండ్‌కు చెందిన బీజేపీ ఎంపీ ఫగ్నాన్ కొన్యాక్ రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేశారు. పార్లమెంట్ బయట డిసెంబర్ 19న జరిగిన నిరసనల్లో రాహుల్ గట్టిగా అరుస్తూ తన సమీపానికి వచ్చి తనతో అనుచితంగా ప్రవర్తించారని, ఇది తనకు తీవ్ర అసౌకర్యానికి గురిచేసిందని, ఆ ఫిర్యాదు తర్వాత విలేకర్లకు చెప్పారు. అంబేద్కర్‌పై విపక్షాలు అబద్ధాలు చాలించాలని బీజేపీ అధ్యక్షులు జె.పి. నడ్డా హితవు పలికారు. రాజ్యాంగ నిర్మాతకు సముచిత గౌరవం ఇచ్చింది బీజేపీనే. ఆయన్ను తక్కువ చేసి చూపించి అవమానించింది కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. నిజం ఎప్పటికైనా బయటపడుతుందన్నారు. ఏతావాతా డిసెంబర్ 19న మొత్తం అంబేద్కర్ సమస్య పార్లమెంట్‌ను కుదిపేసింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హోం మంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా రాజ్యసభ ఛైర్మన్‌కు హక్కుల నోటీసును ఇచ్చారు.

**పరిణామాల పరంపర**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా విపక్ష ఎంపీలు పార్లమెంట్ మకరద్వారం వద్ద డిసెంబర్ 19 ఉదయం నిరసనకు దిగారు. మరోపక్క అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందంటూ అధికార బీజేపీ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లనే వీరు గాయపడ్డారని బీజేపీ ఆరోపిస్తోంది. అదే సమయంలో అక్కడకు ఎన్‌డీఏ కూటమి ఎంపీలు చేరుకున్నారు. వీరిని లోపలికి వెళ్లనీయకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని బీజేపీ ఆరోపించింది. ఈ క్రమంలోనే గందరగోళం చోటుచేసుకొని బీజేపీ ఎంపీలు ముకేష్ రాజ్‌పుత్, ఒడిషా ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. "నేను మెట్లమీదనిల్చొని ఉండగా రాహుల్ గాంధీ ఒక ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కింద పడ్డాను" అని 69 ఏళ్ల సారంగి ఆరోపించారు.

"జరిగిందంతా మీకు కెమేరాల్లో కనబడి ఉండవచ్చు. నేను పార్లమెంట్‌లోకి వెళుతుండగా బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. తోసేసారు. బెదిరించారు మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు పార్లమెంట్‌లోకి వెళ్లే హక్కుంది. వారు అడ్డుకున్నారు. ఇక్కడ సమస్యేంటంటే రాజ్యాంగంపై వారు (బీజేపీ) దాడి చేస్తున్నారు. అంబేద్కర్‌ను అవమానించారు" అని రాహుల్ విమర్శించారు. బీజేపీ ఎంపీలే తమను నెట్టేశారంటూ వీడియోను కాంగ్రెస్ 'ఎక్స్' పోస్ట్‌లో షేర్ చేసింది. బీజేపీ ఎంపీలు నెట్టేయడం వల్ల తన మోకాలికి గాయమైందని మల్లికార్జున్ ఖర్గే లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. ఈ తోపులాట ఘటనపై విచారణ జరపాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

**నిజమైన అభిమానం ఏదీ?**

డిసెంబర్ 19న విపక్షాలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై నిరసనలు కొనసాగించాయి. నీలంరంగు టీషర్ట్ (అంబేద్కర్‌కు సంబంధించిన రంగు) ధరించిన రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎదుట సహచర విపక్ష నాయకులతో కలిసి డిసెంబర్ 19న ధర్నా చేశారు. అమిత్ షాను పదవినుంచి తొలగించాలన్నది ఆయన డిమాండ్. ఇక రామ్‌గోపాల్ యాదవ్‌తో సహా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు తమ పార్టీ ట్రేడ్‌మార్క్ అయిన ఎర్ర రంగు టోపీలు ధరించి, పార్లమెంట్ ప్రాంగణంలో మరోచోట తమ నిరసన తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ తన వాట్సాప్ గ్రూప్‌లో ఒక పోస్ట్ పెట్టింది. రాజ్యసభలో తృణమూల్ నాయకుడు దేరక్ ఒబ్రెయిన్, హోం మంత్రికి వ్యతిరేకంగా ప్రివిలేజ్ నోటీసు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ మనుమడు, వంచిత్ బహుజన్ అగాఢీ నాయకుడు ప్రకాష్ అంబేద్కర్ చేసిన ట్వీట్‌ను పోస్ట్ చేసింది. అంబేద్కర్ కోసం పోరాటం చేస్తున్న విపక్షాల్లో కూడా ఎవరి గుర్తింపు కోసం వారి ఆరాటం ఇక్కడ కనిపిస్తుంది తప్ప వారిలో

నిజమైన అంబేడ్కర్ పట్ల అభిమానం కనిపించడం లేదు. ఈ గందరగోళంపై సహజంగానే ఆప్ అధినేత కేజ్రీవాల్, సీపీఎం, ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్‌లు బీజేపీకి వ్యతిరేకంగా స్పందించారు. విచిత్రమేమంటే దక్షిణాది రాష్ట్రాల్లో తమిళనాడు నుంచి మక్కల్ మీది మయ్యమ్ పార్టీ నాయకుడు కమల్ హాసన్, తమిళగ వెట్రి కళగమ్ అధినేత, సినీనటుడు విజయ్‌లు కూడా అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా స్పందించడం రాజకీయ లబ్ధికోసం తప్ప మరోటి కాదు. తమిళ రాజకీయ శైలి తెలిసిందేగా.

**అంబేడ్కర్‌ను గుర్తించింది బీజేపీనే**

నిజానికి ఇతర పార్టీల మాదిరిగానే బీజేపీ ఎస్.సి ల ప్రాధాన్యం గుర్తించింది. అంబేడ్కర్ విషయంలో మాత్రమే కాదు ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం విషయంలో కూడా మిగిలిన పార్టీలకంటే ఎంతో దూకుడుగా వ్యవహరించింది కూడా. మార్చి 20, 2018న సుప్రీంకోర్టు ఈ చట్టంలోని తీవ్రతను తగ్గిస్తూ ఆదేశాలివ్వడంతో, బీజేపీపై వత్తిడి పెరిగింది. ఈ తీర్పు బీజేపీ అనుకూల అగ్రవర్ణ ఓటర్లకు సంతోషం కలిగించినప్పటికీ, పార్టీ అధినాయకత్వం మాత్రం దళితుల ఆగ్రహాన్ని చవిచూడటానికి సిద్ధంగా లేదు. ఈ నేపథ్యంలోనే అదే ఏడాది ఆగస్ట్ 2 వ తేదీన పార్లమెంట్‌లో ఒక బిల్లును ఆమోదింపజేయడం ద్వారా ఎస్సీ/ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని కఠినంగానే ఉండేలా చూసింది.

ఆ విధంగా సుప్రీంకోర్టు ఆదేశాలను అడ్డుకోగలిగింది. అంబేడ్కర్ పుట్టిన ప్రదేశం నుంచి ప్రతి ప్రాంతాన్ని గుర్తించి అభివృద్ధి చేసింది బీజేపీయే. పంచతీర్థ, చైతన్యభూమి సమస్య, అంబేడ్కర్ చివరిదశలో గడిపిన ఇల్లు లండన్‌లో అంబేడ్కర్ నివసించిన ఇల్లు కొనుగోలు చేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చామని బీజేపీ చెబుతోంది. ఇవన్నీ అంబేడ్కర్ పట్ల కృతజ్ఞతతో ప్రభుత్వాలు, ప్రజలు చేసే పనులని అనుకున్నా, ఆ పని కాంగ్రెస్ చేయలేదు కదా! మరి కాంగ్రెస్‌కు కృతజ్ఞత ఉన్నట్టా లేక బీజేపీకా? నిజం చెప్పాలంటే అంబేడ్కర్ నాయకారాధనకు వ్యతిరేకం. కానీ ఆయన పేరును చెప్పుకొని నేటి ఐదోతరం కాంగ్రెస్ నాయకులు కూడా రాజకీయాలు చేయడం దురదృష్టం. విచిత్రమేమంటే అంబేడ్కర్ బతికున్న కాలంలో ఆయన్ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించింది కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలే! రాజ్యాంగసభలో సభ్యుడిగా అంబేడ్కర్‌కు కాంగ్రెస్ అవకాశం కల్పించలేదు. తూర్పు బెంగాల్‌కు చెందిన ఒక దళిత నేత రాజ్యాంగ సభలో తనకు బదులుగా అంబేడ్కర్‌కు అవకాశం ఇచ్చారు. 1952 పార్లమెంట్ ఎన్నికల్లో అంబేడ్కర్ ఓటమికి కాంగ్రెస్ శాయశక్తులా కృషిచేసింది. కేవలం మహాత్మా గాంధీ సూచన మేరకు నెహ్రూ అంబేడ్కర్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారు.

# ముసాయిదా సంఘ అధ్యక్షునిగా అంబేడ్కర్‌ను ఊహించని నెహ్రూ

భారత రాజ్యాంగాన్ని సుదీర్ఘం, సంక్లిష్టం, పదాల పుట్ట అని ఒక వ్యక్తి వ్యాఖ్యానించాడు. ఆయనే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమీక్షిస్తూ, 'లాయర్స్ పేరడైజ్' అని పేరు పెట్టాడు. అతడే సర్ ఎడ్వర్డ్ ఐవర్ జెన్నింగ్స్. ఆ బ్రిటిష్ పౌరుడికీ, భారత రాజ్యాంగానికీ సంబంధం ఏమిటి?

భారత రాజ్యాంగ రచన గాంధీజీ జీవించి ఉండగానే మొదలయింది. రాజ్యాంగ రచన ముసాయిదా సంఘం అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తే మంచిదో సూచించమని గాంధీజీ ప్రథమ ప్రధాని నెహ్రూను అడిగారు. నెహ్రూ ఎడ్వర్డ్ ఐవర్ జెన్నింగ్స్ పేరును సూచించారు. ఆయన బ్రిటిష్ పౌరుడు. కానిస్టిట్యూషన్ లాలో నిపుణుడు. కొన్ని చిన్న దేశాల రాజ్యాంగాలకు అతడే రచయిత. అయితే అంతిమంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌నే రాజ్యాంగ పరిషత్ చైర్మన్‌గా నియమించాలని నెహ్రూ అనుకున్నారు. ఎందుకు?

భారతదేశంలో అంటరాని వారి, అణగారిన వర్గాల రక్షకునిగా డాక్టర్ అంబేడ్కర్‌ను పరిగణిస్తాం. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర అసాధారణమైనదని తరువాత ఇటీవలి చరిత్ర రుజువు చేసింది. అయినా రాజ్యాంగ పరిషత్‌లో ముసాయిదా సంఘం అధ్యక్షునిగా అంబేడ్కర్‌ను నియమించాలని ఆనాడు నెహ్రూ భావించలేదు. ఇది కొద్దిమందికే తెలుసు. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు జూలై 1946లో ఎన్నికలు జరిగాయి. ఆ సెప్టెంబర్‌లోనే పరిషత్ ఆవిర్భవించింది. దేశానికి నెహ్రూ నాయకత్వంలో




తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినది కూడా అప్పుడే. ఇక రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడిగా నెహ్రూ మధ్య పరగణాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ పరిషత్ డిసెంబర్ 6,1946న ఏర్పడింది. డిసెంబర్ 9న తొలి సమావేశం జరిగింది. 11వ తేదీన డాక్టర్ బాబూరాజేంద్ర ప్రసాద్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆగస్ట్ 29, 1947న రాజ్యాంగ పరిషత్ ముసాయిదా సంఘాన్ని నియమించుకుంది. ముసాయిదా సంఘంలో ఏడుగురు సభ్యులు ఉన్నారు. ఈ అంశం గురించి కూడా కాంగ్రెస్ సంస్థలో పెద్ద చర్చ జరిగింది. ఈ ప్రక్రియలో ప్రథమ ప్రధాని కాబట్టి నెహ్రూ కీలక పాత్రే పోషించారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ నెహ్రూ ప్రభుత్వంలో పనిచేశారు. ఎక్కువ నిర్ణయాలు ఆ ఇద్దరూ కలసి తీసుకున్నారు.

'అంబేడ్కర్: భారత రాజ్యాంగ నిర్మాణం' పేరుతో డాక్టర్ హెచ్‌వీ హాండే ఒక పుస్తకం రాశారు. అందులో పేర్కొన్న అంశం కొంచెం విస్తుగొలుపుతుంది. రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షునిగా ఎవరిని నియమిస్తే బాగుంటుందో సూచించమని నెహ్రూను గాంధీజీ అడిగారు. బ్రిటిష్ జాతీయుడు ఐవర్ జెన్నింగ్స్ పేరును ప్రతిపాదించారు. కొందరు చరిత్రకారులు, రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం ముసాయిదా సంఘం అధ్యక్ష బాధ్యతలను అంబేడ్కర్ చేపట్టడం నెహ్రూకు ఇష్టం లేదు. అదే కాదు, భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనలేదు కాబట్టి అంబేడ్కర్‌ను నెహ్రూ ఇష్టపడేవారు కాదని చెబుతారు. తన ప్రతిపాదనను గాంధీజీ ఆమోదిస్తారనే నెహ్రూ మొదట నమ్మారు. కానీ గాంధీజీ ఐవర్ పేరును తిరస్కరించారు. ఈ విషయంలో సర్దార్ పటేల్ కూడా గాంధీజీ వాదనకు బలం చేకూరే విధంగా మౌనంగా ఉండిపోయారు. అందుకే మొదట అంబేడ్కర్ ముసాయిదా సంఘం సభ్యులుగా మాత్రమే చేరారు. తరువాత ఆయనకే అధ్యక్ష పదవిని అప్పగించారు. రాజ్యాంగ రచన పూర్తయిన తరువాత దానిని రాజ్యాంగ పరిషత్ ఎదుట ముసాయిదా సంఘం ఉంచింది. నిజానికి ఈ ముసాయిదాను అంతకు ముందే మైసూరుకు చెందిన ప్రఖ్యాత పత్రికా రచయిత, న్యాయవాది, మేధావి బెనెగల్ నరసింహారావు తయారుచేశారు. 1942 క్రిప్స్ మిషన్ రాక తరువాత 1943లో సర్దార్ పటేల్, నెహ్రూ కలసి రాజ్యాంగ రచన బాధ్యతను నరసింగరావుకు అప్పగించారు. దానిని అంబేడ్కర్ నాయకత్వంలోని ముసాయిదా సంఘం దాదాపు మూడేళ్లు సమీక్షించింది. ఆఖరికి జనవరి 26, 1950న ఆమోదం పొందింది. ★

# 'అంబేడ్కర్ నిష్క్రమిస్తే నష్టమేమీ లేదు!'

## రాజీనామా యోచనపై నెహ్రూ వ్యాఖ్య



మంత్రి మండలి నుంచి నిష్క్రమించాలన్న యోచనలో అంబేడ్కర్ ఉన్నారని బీసీ రాయ్ ప్రథమ ప్రధాని నెహ్రూకు తెలియచేశారు. అందుకు నెహ్రూ చాలా తాపీగా ఇలా చెప్పారట, 'అంబేడ్కర్ నిష్క్రమణతో మంత్రి మండలి బలహీనమేమీ కాదు'. రాజ్యాంగ రచన బాధ్యత స్వీకరించిన వ్యక్తిని గురించి నెహ్రూ అన్న మాటలివి (నెహ్రూ ఎంపిక చేసిన రచనలు, 16వ వాల్యూమ్). కానీ ఇప్పుడు కాంగ్రెస్ ఆ అంబేడ్కర్ తమ వాడంటూ గంగవెర్రులెత్తున్నది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మీద కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలకు వక్రభాష్యం చెబుతున్న కాంగ్రెస్, ఇదే అదనుగా ఏదో విధంగా రాజ్యాంగ నిర్మాతను తమ శిబిరంలోకి చేర్చుకోవాలని విఫలయత్నం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా అమిత్ షా వ్యాఖ్యలను సమర్ధించారు. ఈ అంశంలో రాజ్యసభలో కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే మాత్రం అమిత్ షా రాజీనామా చేయవలసిందేనని పట్టుపట్టారు. ఒకటి వాస్తవం. అంబేడ్కర్ వారసత్వం కోసం ఏనాడూ కాంగ్రెస్ ప్రయత్నించలేదు. ఆయన వారసత్వాన్ని కోరుకోలేదు. చారిత్రకాధారాలు ఈ వాస్తవాన్నే ఘోషిస్తాయి. తాజా వాదనలలో కూడా అంబేడ్కర్‌ను ఓట్లు తెచ్చే కొత్త ఆయుధంగానే కాంగ్రెస్ పార్టీ చూస్తున్నది. పాత సంగతులన్నీ జనం మరచిపోయారని దాని నమ్మకం.

అంబేడ్కర్‌ను గౌరవించాలన్న పట్టింపు నెహ్రూలో ఏమీ కానరాదు. అది ఆయన స్వీయరచనలలోనే కనిపిస్తుంది. నెహ్రూ మనసులో ఇందుకు సంబంధించి ఆయనే బయటపెట్టారు. నెహ్రూ ఎంపిక చేసిన రచనలు పదహారో వాల్యూమ్, రెండో భాగంలో బీసీ రాయ్‌కి రాసిన ఉత్తరంలో ఇది వ్యక్తమైంది. ఎస్‌సీలు, ఎస్‌టీల సమస్యలకు సంబంధించి నెహ్రూ ప్రభుత్వ స్పందన సంతృప్తికరంగా లేదని కూడా అంబేడ్కర్ వ్యాఖ్యానించిన సంగతి కూడా అదే వాల్యూమ్‌లో ఉన్నది. విదేశ, రక్షణ వ్యవహారాల సంఘాల నుంచి కూడా తనను దూరంగా ఉంచడం గురించి అంబేడ్కర్ ప్రస్తావించారు. వీటన్నిటి కారణంగా అంబేడ్కర్ కేంద్ర మంత్రిమండలి నుంచి రాజీనామాకు సిద్ధపడ్డారు. నెహ్రూ అడ్డుకోలేదు. ఈ విషయాలను బీజేపీ ప్రముఖుడు ఒకరు బయటపెట్టారు. మరొక బీజేపీ ప్రముఖుడు మరొక అంశం కూడా వెలికి తెచ్చారు. ఆ అంశాలు 'ముఖ్యమంత్రులకు లేఖలు' అన్న పుస్తకంలోనివి. అందులోనిదే జూన్ 18,1959 నాటి లేఖ మరొక విస్తుపోయే అంశాన్ని వెల్లడిస్తున్నది. ఇది ఒక మేయర్‌కు నెహ్రూ రాసిన లేఖ. అంబేడ్కర్ మరణించిన తరువాత ఆయన పేరిట స్మారక కట్టడాల మాట వినిపిస్తున్నది. ఆ ప్రతిపాదన నెహ్రూకు ఆమోదయోగ్యం కాదు అన్నదే అందులో సారాంశం. కానీ బీజేపీ అంబేడ్కర్ జీవితంతో సంబంధం ఉన్న ఐదు ప్రదేశాలను అభివృద్ధి చేయాలని భావించింది. నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినది బీజేపీయే. పరినిర్వాణ స్థలిలో 2018లో ప్రధాని నరేంద్ర మోదీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జాతీయ స్మారకాన్ని ప్రారంభించారు.

ఎన్నికలలో పోటీ చేసిన అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా నెహ్రూ ప్రచారం చేశారు. ఈ విషయాన్ని ఇటీవల లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా బయటపెట్టారు. 1952, 1954లో రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులు అంబేడ్కర్‌ను ఓడించారు. 1952లో బొంబాయి నార్త్ నియోజక వర్గం నుంచి అంబేడ్కర్‌ను ఓడించిన కాజ్రోల్కర్‌కు పద్మభూషణ్ పురస్కారం కూడా దక్కింది. ఆ ఎన్నికలలో అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా నెహ్రూ కూడా ప్రచారంలో పాల్గొన్నారు. 1954లో భాండ్రా ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలలో కూడా అంబేడ్కర్ పార్లమెంటులో ప్రవేశించకుండా చూడడానికి కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డింది. ★

దళితుల ప్రాతినిధ్యం, హక్కులపై 1940 దశకంలో అంబేడ్కర్‌కు, కాంగ్రెస్‌కు మధ్య తీవ్ర విభేదాలు కొనసాగాయి. మరి రాజ్యాంగ నిర్మాతగా అంబేడ్కర్‌పై అంతటి గౌరవం ఉన్న కాంగ్రెస్, ఆయన జీవించి ఉండగా భారతరత్న ఎందుకు ప్రకటించలేదు? కేవలం జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలకు వారు జీవించి ఉన్న కాలంలోనే భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్‌కు మనసొప్పింది మరి! అంబేడ్కర్‌కు మరణానంతరం 1990లో భారతరత్న పురస్కారాన్ని ప్రభుత్వం ఇచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు కూడా మరణానంతరం 1991లో భారతరత్న ఇచ్చారు. ఇవి కూడా దివంగత పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో! నెహ్రూకు 1955లో, ఇందిరాగాంధీకి 1971లో ఇచ్చారు.

హిందూకోడ్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు న్యాయ శాఖ మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌కు, నెహ్రూకు మధ్య పెద్ద గొడవలు జరిగాయి. అంబేడ్కర్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ రాజీనామా చేశారు. బ్రిటన్‌లో అంబేడ్కర్‌ను గొప్ప మేధావిగా గుర్తించారు. అక్కడ ఆయనకు ఎన్నో పురస్కారాలు లభించాయి.



సారంగికి డా. లక్ష్మణ్, కిషన్‌రెడ్డి, సంజయ్ పరామర్శ

అంబేడ్కర్ ఎన్నికల్లో పోటీచేస్తే శతవిధాలా ఆయన్ను ఓడించడానికి నెహ్రూ ప్రయత్నించారు. ఫలితంగా అంబేడ్కర్ రెండుసార్లు ఓడిపోయారు. కాంగ్రెస్ అప్పట్లో అంబేడ్కర్‌ను అవమానించినప్పుడు, జనసంఘ్ ఆయనకు రక్షణగా నిలిచిందని అమిత్ షా అన్న మాటలు గుర్తుంచుకోవాలి. ఇదంతా చేసి మరిప్పుడు కాంగ్రెస్ ఓట్లకోసం చేస్తున్న రాజకీయాలు కాక మరేంటి?

### ప్రభావం చూపే మూడు అంశాలు

నిజానికి 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్సీలుగా పేర్కొంటున్న దళితుల సంఖ్య మొత్తం జనాభాలో 17%. దళిత ఓటర్లను ముఖ్యంగా మూడు అంశాలు ప్రభావితం చేస్తాయి. ఒకటి రిజర్వేషన్, రెండవది ఎస్సీ/ఎస్టీల అత్యాచార నిరోధక చట్టం, మూడవది అంబేడ్కర్ కీర్తి. ఎస్సీ/ఎస్టీల రిజర్వేషన్ ప్రభావం ఎట్లా ఉంటుందో గత ఎన్నికల్లో

చూశాం. ఎట్లా అంటే 400 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుపు సాధించాలంటూ బీజేపీ చేసిన ఎన్నికల ప్రచారానికి కౌంటర్‌గా రాహుల్ గాంధీ నేతృత్వం లోని విపక్షాలు ఇది కేవలం రిజర్వేషన్లకు వ్యతి రేకంగా రాజ్యాంగ సవరణ తీసుకొని రావడానికే నంటూ ప్రచారం మొదలుపెట్టారు. ఈ ప్రచారం బీజేపీ అధిక స్థానాల్లో విజయం సాధించకుండా చక్కగా పనిచేసిందనే చెప్పాలి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఎస్సీ/ఎస్టీలకు రిజర్వ్ చేసిన 84 స్థానాల్లో, కాంగ్రెస్ 20 సీట్లను గెలుచుకోగలిగింది. ఇక ఇండియా భాగస్వామ్య పార్టీలు మరో 33 స్థానాలు గెలుచుకున్నాయి. ఒక బీజేపీ విషయానికి వస్తే ఇవే 84 స్థానాల్లో 29 సీట్లను కైవసం చేసుకుంది. ఎన్డీఏ గ్రూపు మొత్తం కలిపి 39 స్థానాల్లో గెలిచాయి. 2019లో ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో 46 సీట్లు గెలుచు కున్న బీజేపీకి ఇది శరాఘాతం వంటిదే. ఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భాగవత్ 'సోషల్ రివ్యూ' పై చేసిన వ్యాఖ్యలను 2015 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలు ఇదే విధంగా అనుకూలంగా చక్కగా మలచుకున్నాయి. ఇక లలూప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్‌లు ప్రతిరోజూ ఇదే రిజర్వేషన్ సమస్యలను లేవనెత్తుతూ యధాశక్తి బీజేపీ అవకాశాలను దెబ్బతీశారు. విషయం అర్థం చేసుకున్న బీజేపీ అగ్రనాయకత్వం దిద్దుబాటు చర్యలు తీసుకున్నా అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి పోయింది.

**తిరుగులేని దళిత నేత**

నిజానికి దేశంలో దళితులకు తిరుగులేని నాయకుడిగా డా॥బాబా సాహెబ్ అంబేద్కర్‌ను పరిగణిస్తారు. అందుకనే ఆయనకు వ్యతిరేకంగా ఎవ్వరూ ఎటువంటి వ్యాఖ్య చేయడానికి సాహసిం చరు. నిజానికి ఆయన జీవించిన కాలంలో ఇంతటి ప్రచారం దక్కలేదు. ఇదే అప్పుడు కూడా కొనసాగితే ఆయన ఎన్నికల్లో ఓటమి పాలయ్యేవారు కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం పేరుమోసిన గొప్ప నాయకులకు ఉన్న ఆకర్షణ కంటే కూడా అంబేద్కర్ ప్రతిష్ట ఇప్పుడు చాలా ఎక్కువన్న సత్యం గుర్తించాలి. అప్పట్లో విద్యకోసం తాను పడిన కష్టం నేపథ్యంలో, ఈ సామాజిక ప్రతికూలతలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలు అవసరమని గట్టిగా విశ్వసించారు. ఇందుకోసం ఆయన గాంధీజీ అహింసా ఆయుధాన్ని, దళిత ఉద్యమాల్లో ప్రవేశ పెట్టారు. నిజం చెప్పాలంటే గాంధీజీ ఎక్కడ నిలుపు చేశారో అక్కడినుంచి అంబేద్కర్ తన ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఆవిధంగా తమ హక్కుల కోసం పోరాడటంలో దళితులను ఒక ఆయుధంగా మలిచారు. ఇందులో భాగంగానే 1942లో ఆయన షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్‌ను నెలకొల్పారు. దళితుల హక్కులకోసం ఇది పోరాటం సలిపింది. ఆయన రాజ్యాంగం ముసాయిదా కమిటీకి ఛైర్మన్‌గా



వ్యవహరించారు. మరో ముఖ్య విషయమేంటంటే అంబేద్కర్ అనుసరించి విజయం సాధించిన ఒక ప్రత్యేక 'సంస్కృతి'ని మరో నాయకుడు ఇప్పటివరకు అందుకోలేకపోయారన్నది సత్యం. ఆ 'సంస్కృతి' కారణంగానే స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటుతున్నా, ఆయన భారత రాజకీయాలను ఇంకా శాసించే స్థితిలోనే ఉన్నారు. అందుకనే ప్రస్తుతం విపక్షాలు 'అంబేద్కర్' అనే బ్రహ్మాస్త్రాన్ని అధికార బీజేపీపై ప్రయోగిస్తున్నాయి.

**అంబేద్కరే ఆయుధం**

ఒకరకంగా చెప్పాలంటే స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి నాయకుల్లో ఇప్పుడు ప్రజల్లో బాగా ప్రాచు ర్యంలో ఉన్న పేరు డా॥బాబాసాహెబ్ అంబేద్కర్. రిజర్వేషన్ల సమస్య ఉన్నంతవరకు ఆయన పేరు ప్రతి ఒక్క దేశవాసికి తప్పనిసరిగా గుర్తుంటుంది. విచిత్ర మేమంటే స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నెహ్రూ, గాంధీల ప్రభావం అమితంగా ఉండటంతో అంబేద్కర్‌కు 'రాజ్యాంగ నిర్మాత'గా ఒక గౌరవం దక్కినా, ప్రజా బాహుళ్యంలో ఆయన ప్రభావం తక్కువ! కానీ తర్వాతి కాలంలో భారత రాజకీయాల్లో 'రిజర్వేషన్ల' ప్రాధాన్యత పెరిగిన కొద్దీ అంబేద్కర్ పేరును ఉపయోగించు కోవడం పెరుగుతూ వచ్చింది. ఈ 'రిజర్వేషన్ల' ప్రాధాన్యత అప్పుడే ప్రజలు గుర్తించినట్లయితే ఆయన నెహ్రూని మించిన ప్రఖ్యాతి పొంది వుండేవారు. బడుగు వర్గాలకు సమాన హక్కులపై ఆయన లేవదీసిన చర్చను కాంగ్రెస్ నేతలెవ్వరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పాపులారిటీ 'హోరు'లో అవి కొట్టుకు పోయాయి. మరిప్పుడు రిజర్వేషన్లు, ఓటుబ్యాంకు రాజకీయాలకు బలవుతున్నాయి.

**భస్మాసుర రాజకీయాలు**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20తో ముగిసాయి. స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలో మొదటివారం సభ పలుమార్లు వాయిదా పడింది. రాజ్యాంగం, ఫెడరలిజం, ప్రజాస్వామ్యంపై చర్చ, బి.ఆర్. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు, రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌పై విపక్షాల అవిశ్వాస తీర్మానం వంటి అనేక అంశాలు సభలో చర్చకు దారితీశాయి. ఇదే సమావేశంలో ఒక దేశం, ఒకే ఎన్నికలు బిల్లుపై చర్చ జరిగింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయ నానికి కేంద్ర ప్రభుత్వం 31 మంది ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ సంఘాన్ని ఏర్పాటు చేసింది. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. శీతాకాల సమావేశాల ప్రారంభంలో వక్ఫ్‌బిల్లు ఏమైనా కలిసొ స్తుందేమో అని కాంగ్రెస్ అనుకున్నా కుదరలేదు. ఆదానీ సమస్యను లేవనెత్తినా ఎదురు తన్నింది. రైతు అందోళనలపై బీజేపీని ఇరకాటంలో పెట్టాలనుకున్నా అదీ తిప్పికొట్టింది. రాజ్యాంగం పాచిక పారలేదు. చివరకు అంబేద్కర్ సమస్యలను ముందుకు తెచ్చి దాన్ని రచ్చ చేయాలనుకుంటే బెడిసి కొట్టింది. మిత్రపక్షాలు వారిస్తున్నా వినకుండా రాహుల్ గాంధీ ఇటువంటి విఫల ప్రయోగాలు చేస్తూ లేనిపోని ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైఖరి బీజేపీని మరింత బలోపేతం చేసే విధంగా ఉంటున్నాయని ఇండియాకూటమిలోని భాగస్వామ్య పక్షాలు గట్టిగా అభిప్రాయపడుతున్నాయి. అదానీ విషయానికి వస్తే కాంగ్రెస్, మిత్రపక్షాలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆదానీ పెట్టుబడులకు అర్రులు చాస్తున్నాయి. తేజ్‌పూర్ డీప్‌సీ పోర్ట్ విషయంలో తప్పుచేశానని మమతా బెనర్జీ ఇప్పటికే తలపట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు నుంచి ఆదానీ తప్పుకోవడం వల్ల ఆ రాష్ట్రాలు ఆదాయ రూపంలో ఆర్థిక నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. బీజేపీ వైఫల్యాలపై కాకుండా, ఆదానీని పట్టుకొని వేలాడితే మొదటికే మోసమొస్తుందని మిత్రపక్షాలు హితవు చెబుతున్నా రాహుల్ పట్టించుకోవడం లేదు. ఇది స్వీయ హననం తప్ప మరోటి కాదు. రాజకీయం చేయదలచుకుంటే ఎన్డీఏ కూటమిలోని బలమైన నాయకులను ఆకర్షించాలి తప్ప, సొంత మిత్రులనే దూరం చేసుకునే రాజకీయాలు ఆత్మహత్యా సదృశం. ఇండియా కూటమి ఏర్పాటులో నితీశ్‌కుమార్ పాత్రను గుర్తించిన బీజేపీ ఆయన్ను తన జట్టులోకి ఆకర్షించింది. చెప్పొచ్చేదేమంటే కాంగ్రెస్ భస్మాసుర రాజకీయాలు నెరపుతూ, తనకు తానే పతన పథంలోకి పయనిస్తోంది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

అడిగి తన్నించుకోవడం అంటే ఏమిటో ఇటీవలే ముగిసిన పార్లమెంట్ శీతాకాలం సమావేశాలను చూసిన వారికీ, ఆ వార్తలు చదివినవారికీ ఇట్టే అర్థమైపోతుంది. తొలి వ్యూహం ప్రకారం ఆదానీ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌కు, అతడికీ, సోరోస్‌కూ ఉన్న ప్రత్యక్ష, పరోక్ష సంబంధాల గురించి అధికార పార్టీ ఎంపీలు ఉదాహరణలను చూపుతూ నిలదీశారు. ఎంపీ సంబిత్ పాత్రా విలేకరుల సమావేశం నిర్వహించి సోరోస్, కాంగ్రెస్ మధ్య సంబంధాల గురించి జాడించి వేయడంతో మరేం చేయలేక వ్యూహాన్ని మార్చుకోవలసి వచ్చింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 ఏళ్లు అయిన సందర్భంగా రాజ్యాంగం ప్రాముఖ్యతను, పరిణామ క్రమాన్ని చర్చించాలని, అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దానిని దాటవేస్తూ వస్తోందని అభాండాలు వేసిన ప్రతిపక్షం, ముఖ్యంగా జేబులో రాజ్యాంగ ప్రతిని పెట్టుకొని (అది తెల్లకాగితాల పుస్తకమని రుజువైనా) తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీకి తాము ఆ చర్చ కోసం అడిగి ఎంత పొరపాటు చేశామో అర్థమైంది. తమ ఎంపీలకు అంబేడ్కర్ చరిత్ర కంటే ఆదానీ గురించే ఎక్కువ తెలుసునన్న విషయం జాతికి అర్థమైందన్న వాస్తవం కూడా కాంగ్రెస్ గ్రహించింది. ఇది ఆ పార్టీకి తలవొంపు.



# రాజ్యాంగంపై చర్చలో తేలిన రాజ్యాంగానికి అంబేడ్కర్‌కు

బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చిపారేస్తుందని, రాజ్యాంగానికి చేటు తెస్తుందని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను కొద్దిమంది నమ్మారనే విషయం ఫలితాలు వెలువడిన అనంతరం తెలిసిందే. అంతేకాదు, బీజేపీ ప్రభుత్వం అధికారాన్ని కేంద్రీకృతం చేస్తోందని, స్వయంప్రతిపత్తి కలిగిన వ్యవస్థలను బలహీనపరుస్తోందని, న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకుంటోందని వరుసపెట్టి ఆరోపణలు చేసింది. అంతేకాదు, సీబీఐ, ఈడీ, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగం చేస్తున్నారని కూడా ప్రతిపక్షం ఆరోపణలు గుప్పించిన విషయం తెలిసిందే. తమకు అనుకూలంగా ఫలితాలు వస్తే ఎన్నికల కమిషన్‌కు స్వేచ్ఛ ఉన్నట్టు, తమకు అనుకూలంగా తీర్పు వస్తే న్యాయ వ్యవస్థకు గౌరవం ఉన్నట్టు వ్యవహరించే ప్రతిపక్షాల నైజం నానాటికీ స్పష్టమవుతోందని ప్రతిపక్షాలు గమనించుకోవడం అవసరం. సందు దొరికితే చాలు కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రతిపక్షం చేసే ప్రయత్నాలలోని దురుద్దేశం ఈ శీతాకాల సమావేశాలలో మళ్లీ తేటతెల్లమైపోయింది.

దేశాన్ని దాదాపు యాభయ్ ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంతో అడుకున్న ఆటలు, రాజ్యాంగకర్త డా॥ అంబేడ్కర్‌ను అవమానించిన విధానాన్ని చరిత్రపుటల్లోంచి తీసి, ఒక్కొక్క బీజేపీ ఎంపీ కడిగేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కిక్కురుమన లేకపోయింది. బీజేపీ ఎంపీలు తేజస్వీ సూర్య మొదలు సుధాన్షు త్రివేది వంటివారంతా ఎమర్జెన్సీని గుర్తు చేయడమే కాక వక్రీకరించిన పౌరాణిక కథనాలలోని వాస్తవాన్ని పార్లమెంటు సాక్షిగా చెప్పి, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఏ రకంగా కించపరిచిందో సోదాహరణంగా చెప్పి ఉతికి ఆరేసి, కాంగ్రెస్‌కు సత్యాన్ని కళ్లకు కట్టినట్టు చూపించడంతో ప్రజలకు, ముఖ్యంగా ఈ తరానికి కూడా అసలు విషయాలు తెలిసి వచ్చాయి.

**ఇంతకీ రాహుల్, ప్రియాంకలు ఏమన్నారు?**

ఈ రాజ్యాంగంలో ఏదీ భారతీయమైనది లేదని, వేదాల అనంతరం పూజార్హమైనది ప్రాచీనకాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆలోచన, ఆచరణకు ఆధారమైన మనుస్మృతేనంటూ పేర్కొన్న వీర సావర్కర్ మాటలను ప్రస్తావిస్తూ, 'మీ నాయకుడి మాటలకు మీరు కట్టుబడతారా? ఆయన మాటలను సమర్థిస్తారా? ఎందుకంటే, పార్లమెంటులో మీరు రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతూ, సావర్కర్‌ను వెక్కిరిస్తున్నారు, నిందిస్తున్నారు, అప్రతిష్ఠపాలు చేస్తున్నారు,' అంటూ రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన ఈ వ్యాఖ్యలతో పార్లమెంటు వేడెక్కిపోయింది. దీనికి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ తీవ్రంగా స్పందిస్తూ, కాంగ్రెస్ చారిత్రిక రికార్డును, ముఖ్యంగా ఎమర్జెన్సీ కాలాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించారు.

వాయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ తొలి ఉపన్యాసంచేస్తూ, ఆర్ఎస్ఎస్‌తో బీజేపీకి సంబంధాలు న్నాయంటూ ధ్వజమెత్తారు. బీజేపీ, 'సంఘ్ కా విధాన్' (సంఘ పద్ధతి),కి 'భారత్ కా సంవిధాన్' (భారత రాజ్యాంగానికీ) మధ్య గందరగోళ పడిపోతోందంటూ ఎద్దేవా చేసి, అధికార పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేశారు.

**వాస్తవాలను కళ్లకు కట్టిన మోడీ**

సొంత లాభం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించిందని, తాము దేశహితం కోసం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ విరుచుకు పడ్డారు. దాదాపు రెండుగంటల పాటు అనర్గళంగా మాట్లాడిన ప్రధాని మోదీ, కాంగ్రెస్ పార్టీ ముసుగులన్నింటినీ తొలగిస్తూ, కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ఏమిటో బయటపెట్టారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక కుటుంబమే రాజ్యాంగ ధ్వంసం

# కాంగ్రెస్ అసలు రంగు గాయాలు, అవమానాలు



చేసిందని, తప్పుడు ఆలోచనలనా విధానాలను, తప్పుడు విధానాలను అవిశ్రాంతంగా కొనసాగించిందని విమర్శనాస్త్రాలను ఎక్కు పెట్టారు. రాజ్యాంగపరంగా ఎప్పుడు ఆటంకం ఎదురైనా, ఎట్టి పరిస్థితుల్లో దానిని సవరించవలసిందేనంటూ తన మంత్రులకు నాటి ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆయన వాదన తప్పని నాటి స్పీకర్ సహా పలువురు నెహ్రూకి, చెప్పినప్పటికీ ఆయన వారి మాటలను పట్టించుకోలే దంటూ కాంగ్రెస్ ఎంపీలు చేస్తున్న నిరసనల మధ్య గుట్టు విప్పారు. అవకాశం దొరికిన ప్రతిసారీ రాజ్యాంగాన్ని సవాలు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, రక్తాన్ని మరిగిన పులిలా అధికారం కోసం రాజ్యాంగాన్ని పదే పదే వేటాడి, దాని ఆత్మను కాంగ్రెస్ గాయపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్మాణం, డా॥ అంబేద్కర్, ఇందిర నుంచి యూపీఏ పాలన వరకూ రాజ్యాంగ దుర్వినియోగం ఎలా జరిగిందో సోదాహరణంగా బట్టబయలు చేశారు. అందుకే, కాంగ్రెస్ పార్టీకి మరో వారసురాలు, తొలిసారి ఎంపీ అయిన ప్రియాంకా గాంధీకి అది లెక్కల లెక్చర్‌లా అనిపించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఎందుకంటే, దానిని అర్థం చేసుకునేందుకు బుర్రలో కాస్త విషయం ఉండాలి.

జాతీయ ప్రయోజనాలకన్నా తమ రాజకీయ ఆధిపత్యానికే కాంగ్రెస్ ప్రాధాన్యతను ఇచ్చిందంటూ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. తాము 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ రాజ్యాంగం పట్ల పూర్తి విశ్వాసం, గౌరవంతో పలు రాజ్యాంగ సవరణలను చేశామని చెప్పారు. ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ గుర్తింపును ఇవ్వడం వెనుక ఉన్న ప్రాధాన్యతను నొక్కి చెప్తూ, ఎంతో కాలంగా బీసీ సమాజం చేస్తున్న ఈ డిమాండ్‌ను నెరవేర్చి, వారికి న్యాయం, గౌరవం దక్కేలా చూశామంటూ ప్రధాని మోదీ చెప్పుకువచ్చారు.

**రిజర్వేషన్లకు నెహ్రూ వ్యతిరేకం**

నెహ్రూ రిజర్వేషన్లను వ్యతిరేకించిన వైనాన్నీ ప్రధాని గుర్తు చేశారు. డా॥ అంబేద్కర్ ఎంతో ముందు చూపు గలవాడని, దేశంలో అన్ని వర్గాలూ, ప్రాంతాలూ బలంగా ఉండవలసిన ప్రాధాన్యతను నొక్కి చెప్పారన్నారు. 'అంబేద్కర్ సమానత కోసం నిలబడటమే కాదు, బలమైన సమ్మిళిత దేశాన్ని కోరుకున్నార'ంటూ అంబేద్కర్ పట్ల గల కొన్ని అపోహలను మోదీ తొలిగించే ప్రయత్నం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ సమయం నుంచే కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తూ వస్తోందని, రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ నెహ్రూ అనేక ఉపన్యాసాలు ఇవ్వడమే కాదు, లేఖలు రాసిన విషయాన్ని కూడా చెప్పి, నెహ్రూ మునిమనుడు రాహుల్‌కు గట్టిగా ప్రైవేటు చెప్పేశారు. అంతటితో ఆగని మోదీ, ఓబీసీలకు రిజర్వేషన్ల అమలులో జాప్యానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ఆరోపిస్తూ, అది అధికారం కోల్పోయిన తర్వాతే దాని మీద ప్రేమ ఒలకబోయడం ప్రారంభించిందని మోదీ చేసిన విమర్శలలో అబద్ధం ఏమీ లేదు. ఓబీసీ రిజర్వేషన్లను ఎప్పుడో అమలు చేసి ఉంటే, నేడు ఆ సమాజానికి చెందిన ఎందరో ఉన్నత స్థానాల్లో ఉండి ఉండేవారని ప్రధాని అన్నారు.

ప్రియాంకాగాంధీ చేసిన విమర్శలను మోదీ తిప్పి కొడుతూ కాంగ్రెస్ పార్టీ తన స్వంత రాజ్యాంగాన్నే గౌరవించదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడుతుందే తప్ప ఆచరణకు ఏనాడూ సుముఖం కాదంటూ విమర్శించారు. తమ స్వంత పార్టీ రాజ్యాంగాన్నే గౌరవించని వారు, దేశ రాజ్యాంగాన్ని ఎలా గౌరవించగలరంటూ మోదీ వ్యంగ్యంగా ప్రశ్నించారు.

దేశవ్యాప్తంగా వ్యక్తిగత చట్టాలలో ఏకరూపత ఉండేలా హామీ ఇచ్చేందుకు ఉమ్మడి పౌర స్మృతి అమలు చేయాలని రాజ్యాంగ సభ ఊహించినప్పటికీ దానిని పడనివ్వని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే, యూసీసీని అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు పదే పదే రాష్ట్రాలను ఆదేశించిన విషయాన్ని లేవనెత్తుతూ, ఈ రాజ్యాంగ ఆదర్శాన్ని న్యాయవ్యవస్థ నిలకడగా సమర్థిస్తూ వస్తోందని పేర్కొన్నారు.

ఆర్టికల్ 370 దేశ ఐక్యతకు ఆటంకంగా మారింది కనుకనే తన ప్రభుత్వం దానిని రద్దు చేసిందంటూ ప్రధాని మోదీ తన చర్యను సమర్థించుకున్నారు. భారత్ భిన్నత్వంలో ఏకత్వాన్ని, దాని సుసంపన్నమైన సాంస్కృతిక, ప్రాంతీయ తేడాలను గౌరవించుకునే సంప్రదాయం కలిగిందని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. అంతేనా? జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 35ను అమలు చేసి ఉండకపోతే పరిస్థితి ఇంతగా జటిలమయ్యేది కాదని ఆరోపిస్తూ, ఆర్టికల్ 35ఎ ను తీసుకువచ్చేందుకు పార్లమెంటును బైపాస్ చేశారంటూ కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. భిన్నత్వాన్ని విషపూరితం చేయాలనుకునేవారి పట్ల అప్రమత్తంగా ఉంటూ సామరస్య జీవనాన్ని పౌరులు సాగించాలని ఆయన పార్లమెంటు సాక్షిగా విజ్ఞప్తి చేశారు.

**మాయని మచ్చ ఎమర్జెన్సీ**

దేశంలో అత్యంత పురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ ఆరు దశాబ్దాల కాలంలో 75సార్లు సవరించిందంటూ విమర్శించారు. తొలి సవరణను నాటి ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ చేసి సవరణలకు శ్రీకారం చుట్టగా, ఇందిరా గాంధీ దాన్ని అనుసరించిన వైనాన్ని ప్రధాని మోదీ బయటపెట్టారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజ్యాంగాన్ని చించి అవతలపారేశారు. ఎమర్జెన్సీని విధించి, అన్ని రాజ్యాంగ హక్కులను లాక్కొని, దేశం మొత్తాన్నీ జైలుగా మార్చివేశారని ఆయన విమర్శించారు.

పౌరుల హక్కులన్నీ లాక్కోవడమే కాకుండా, మీడియాపై ఉక్కుపాదం మోపిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమర్జెన్సీని దేశాన్ని కాపాడేందుకు ప్రకటించలేదని, తమ కుర్చీని కాపాడుకునేందుకు విధించారని విమర్శించారు. వేలాదిమంది జైళ్లల్లో పెట్టారని, న్యాయవ్యవస్థ బలహీనపరిచి, నిబద్ధత కలిగిన న్యాయస్థాన భావనను ప్రోత్సహించిన వైనాన్ని ఏకరువు పెట్టారు. భారత ప్రజాస్వామిక చరిత్రలోనే అది చీకటి అధ్యాయమని వ్యాఖ్యానించారు. ఈ మచ్చను కాంగ్రెస్ తుడుచుకోలేదని విమర్శించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ఎన్నికను పరిరక్షించేందుకు న్యాయపరిశీలన నుంచి దానిని తప్పించేందుకే 39వ సవరణను తీసుకువచ్చారని విమర్శించారు.

షాబానో కేసుతో రాజ్యాంగ స్ఫూర్తిని రాజీవ్ గాంధీ త్యాగం చేశారని ఆరోపించారు. ముస్లిం మహిళల హక్కులపై సుప్రీం కోర్టు తీర్పును తలకిందులు చేస్తూ అతివాద శక్తులను సమర్థిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారని నిందించారు. అంతేకాదు, పార్టీ నాయకత్వం అధికార కేంద్రంగా ఉంటుందని, ప్రభుత్వం పార్టీకి జవాబుదారీగా ఉంటుందంటూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన రచనలో పేర్కొన్నాడాన్ని ప్రస్తావించారు.

**రాజ్యాంగ నిర్మాతల దార్శనికతకు అవమానం**

రాజ్యాంగ నిర్మాతలు భారతదేశ భిన్నత్వంలో ఏకత్వ బలాన్ని సమర్థించగా, కొందరు వ్యక్తులు భిన్న మార్గాన్ని అనుసరించారంటూ ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని అనుసరించకుండా, కాంగ్రెస్ పార్టీ ప్రతికూలత, అసమ్మతికి విత్తనాలు వేసిందని ఆయన విమర్శించారు.

రాజ్యాంగ నిర్మాతలు భారతదేశం 1947లోనే పుట్టిందని, ప్రజాస్వామ్యం 1950 నుంచే ప్రారంభమైందని విశ్వసించలేదని, వారు ఇక్కడి గొప్ప సంప్రదాయాలలోనూ, సంస్కృతిలోనే కాదు, దేశ వేలాది సంవత్సరాల ప్రయాణంలో సంతరించుకున్న గొప్ప వారసత్వాన్ని వారు నమ్మారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



రాజ్యాంగ నిర్మాతలు భారతదేశం 1947లోనే పుట్టిందని, ప్రజాస్వామ్యం 1950 నుంచే ప్రారంభమైందని విశ్వసించలేదని, వారు ఇక్కడి గొప్ప సంప్రదాయాలలోనూ, సంస్కృతిలోనే కాదు, దేశ వేలాది సంవత్సరాల ప్రయాణంలో సంతరించుకున్న గొప్ప వారసత్వాన్ని వారు నమ్మారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీ 'జుమ్లా' అనే పదాన్ని దత్తత తీసుకుందని, కానీ అన్నింటికన్నా పెద్ద జుమ్లాను అనేక తరాలపాటు ఒక కుటుంబం నడిపిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అదే 'గరీబీ హటావో' ఉద్యమం అని ఆయన చెప్పారు. పేదల ఆత్మ గౌరవం కోసం తన ప్రభుత్వమే స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ల నిర్మాణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.


**రాజ్యసభలో కాంగ్రెస్‌ను ఉతికారేసిన షా**

ఇదే చర్చకు రాజ్యసభలో కేంద్ర మంత్రి అమిత్ షా సమాధానం చెప్తూ కాంగ్రెస్ పార్టీ కపటత్వంపై ధ్వజం ఎత్తారు. కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాలలో 77 సవరణలను తీసుకురాగా, 16 ఏళ్లలో తాము కేవలం 22 సవరణలే రాజ్యాంగానికి చేశామంటూ అమిత్ షా కాంగ్రెస్, బీజేపీల ప్రభుత్వాలను పోల్చారు. రాజ్యాంగాన్ని ఎవరు గౌరవిస్తారో, ఎవరు వంచిస్తారో ప్రజలను అడిగితే సమాధానం చెప్తారంటూ ఆయన కాంగ్రెస్ పార్టీపై దాడి చేశారు. పార్లమెంటులో రాజ్యాంగంపై జరిగిన ఈ రెండు రోజుల చర్చ, ఎవరు రాజ్యాంగ విలువలను గౌరవించారో, ఎవరు గౌరవించలేదో బాగా అర్థమయ్యేందుకు తోడ్పడుతుందంటూ ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఒక కుటుంబానికి చెందిన సొత్తులా భావించిందంటూ విమర్శించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటాయి, కానీ అందుకు అవసరమైన నిబంధన రాజ్యాంగంలోనే ఉందంటూ పట్టి చూపారు. దీనితో పాటుగా, జూన్ 18, 1951న ఆర్టికల్ 19 (1) (ఎ) కింద భావ వ్యక్తీకరణ హక్కును పరిమితం చేస్తూ నాటి ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ తొలి సవరణ చేశారంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన రాజ్యాంగ సవరణల చిట్టాను చదివేశారు.

పదే పదే అంబేద్కర్ నామజపం చేసే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆయనకు కనీసం స్మారక చిహ్నాన్ని కూడా నిర్మించలేదంటూ అమిత్ షా విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అంబేద్కర్‌కు సంబంధించిన అనేక ప్రదేశాలలో స్మారకాలను అభివృద్ధి చేసిందని, ఆయన వారసత్వాన్ని గౌరవించేందుకే మోదీ ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రకటించిందని షా చెప్పారు. రాజ్యాంగ విలువలను పలుచన చేసే సంస్కృతి కాంగ్రెస్‌కు ఉందని ఆరోపిస్తూ, తాము అధికారంలో ఉన్నప్పుడు ఎలా పరిరక్షిస్తున్నామో చెప్పుకువచ్చి, దీని ద్వారానే కాంగ్రెస్ ఎంత అంబేద్కర్ వ్యతిరేకి, ఎంత రిజర్వేషన్ వ్యతిరేకి, రాజ్యాంగ వ్యతిరేకో రుజువవు తోందని ధ్వజమెత్తారు. ఒకవైపు ఎమర్జెన్సీ విధించి, మరోవైపు వీరసావర్కర్ రాజ్యాంగాన్ని అవమానించారంటూ రంకెలు వేస్తున్నారని ఆయన కాంగ్రెస్ కపటత్వాన్ని బయటపెట్టారు.

మొత్తం మీద వేడివాడిగా దాదాపు నాలుగు వారాలు సాగిన పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్‌సభ దానికి షెడ్యూల్ చేసిన సమయంలో కేవలం 52శాతం పని చేయగా, రాజ్యసభ ఘోరంగా 39శాతం కాలమే పని చేసింది. తొలివారంలో అయితే కేటాయించిన సమయంలో 10శాతం మాత్రమే పని చేసింది. పార్లమెంటును నడిపేందుకు నిమిషానికి 2.5 లక్షల ఖర్చు అవుతుంది. దీనిని భరించవలసింది పన్నుకట్టే పౌరులే. అడుగడుగునా ప్రక్రియలకు అడ్డుపడుతూ తాము ప్రజాసేవేం చేయడంలేదని, ప్రతిపక్ష ఎంపీలు గుర్తిస్తే ఎంత బాగుండు?

– జాగృతి డెస్క్






ఈ శీతాకాల సమావేశాలలోనే ప్రియాంకా వాద్రా లోక్‌సభలో అరంగేట్రం చేశారు. కేరళలోని వాయినాడ్ నియోజకవర్గం నుంచి నాలుగు లక్షల మెజారిటీతో గెలిచి మరీ వచ్చారు. అయితే అందుకు తగ్గ సంబరం ఏదీ కాంగ్రెస్ ప్రదర్శించలేదు. అయితే తొలి అడుగులోనే టన్నుల కొద్దీ కీర్తి సంపాదించాలని, జాతి యావత్తు తన వైపే కన్నార్పకుండా చూడాలని ఆమె ప్రగాఢంగా వాంఛించినట్టే ఉంది. రాజ్యాంగం మీద చర్చలో పాల్గొని ప్రధాని మోదీని ఏకవచనంతో సంబోధించారు. కాంగ్రెస్ పార్టీకీ, మర్యాదామన్ననలకీ ఏనాడూ పొత్తు లేదు కాబట్టి ఆశ్చర్యపోనక్కరలేదు. పైగా రాహుల్‌గాంధీ సోదరీమణి నుంచి అంతకంటే ఆశించలేం కూడా.

# ప్రియాంక సంచుల సంచలనం



ఇవన్నీ ఒక ఎత్తయితే ఆమె చంకన వేసుకొచ్చిన రెండు సంచులు సంచలనం సృష్టించాయి. డిసెంబర్ 15న బాంగ్లాదేశ్ సంచీని తగిలించుకొచ్చారామె. మరునాడు పాలస్తీనా సంచీ తలిగించుకుని ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

'ఊచకోతకు గురి అవుతున్న బాంగ్లా మైనారిటీలు హిందువుల, క్రైస్తవులకు సంఘీభావం ప్రకటిద్దాం' అన్న వాక్యాలు మొదటి దానిమీద రాయించారు. అబ్బో, తమ కొత్త నేత రోటీనుకు భిన్నంగా ఆలోచించారు అనుకున్నారో, లేకపోతే రాహుల్‌ని పక్కకు పెట్టే నేత వచ్చిందని ఆనంద పడ్డారో మరి, ప్రియాంక బాంగ్లా సంచి నుంచి గట్టి ప్రేరణ పొందిన ఇంకొందరు కాంగ్రెస్ మహిళా ఎంపీలు కూడా బాంగ్లా బ్యాగులు వేసుకొచ్చారు. జీరో అవర్‌లో బాంగ్లా హిందువులపై అకృత్యాలు ఆగిపోవాలి అంటూ ప్రియాంక లెక్చర్ కూడా ఇచ్చారు. కానీ బాంగ్లా హిందువులపై అఘాయిత్యాల పట్ల కాంగ్రెస్ వైఖరి ఏమిటో ఇప్పటికీ స్పష్టంగా తెలియదు. తమకు వారి పట్ల సానుభూతి ఉందని కూడా ఇంతవరకు స్పష్టంగా చెప్పలేదు. అక్కడ చావు దెబ్బలు తింటున్న హిందువుల మీద కాంగ్రెస్‌కు సానుభూతి లేదని మాత్రం నిశ్చయంగా చెప్పవచ్చు. పాలస్తీనాను ప్రపంచంలో చాలా దేశాలు నిరసిస్తున్నా ప్రియాంక ఆ అక్షరాలు ఉన్న బ్యాగును ఎందుకు తలిగించుకు వచ్చినట్టు? పాలస్తీనియన్లకు సంఘీ భావమేనని అనుకోవచ్చు. కాస్త తరచి చూస్తే ఈ రెండూ కూడా రాజకీయ విన్యాసమే అనిపిస్తుంది. తాను నెగ్గిన వాయినాడ్ నియోజకవర్గ ముస్లింలను, అంటే తనకు ఓటేసి గెలిపించిన వర్గాన్ని తృప్తి పరచడానికి పాలస్తీనా సంచీ వేసుకున్నారు. ఇంకా కొందరు అమాయక హిందువులు కాంగ్రెస్‌ను నమ్ముతున్నారు కాబట్టి వాళ్లకి ఊరటగా బాంగ్లా బ్యాగ్ వేసుకున్నారు. అంతేనా! ప్రియాంక కంటే ముందు పార్లమెంటులో జై పాలస్తీనా అని నినదించిన వాడు అసదుద్దీన్ ఒవైసీ. ప్రియాంకకి అసదుద్దీన్ ఏమైనా ప్రేరణగా నిలిచారేమో తెలియదు. అసలు బాంగ్లా హిందువుల ఊచకోతనీ, పాలస్తీనాలో జరుగుతున్న దానినీ ఒకే విధంగా ఎందుకు చూడాలో అసలే అర్థంకాదు. మనకి కాకపోవచ్చు. అర్థం కావలసిన వారికి అర్థమవుతుంది.

పాలస్తీనా సంచీ వేసుకొచ్చిన తరువాత బీజేపీ మౌనంగా ఎందుకు ఉంటుంది? అందుకే కాంగ్రెస్ అనగా ఆధునిక ముస్లిం లీగ్ మాత్రమేనని ప్రకటించింది. దీనికి ప్రియాంక చెప్పిన భాష్యం భేషుగ్గా ఉంది. ఏది ధరించాలో ఏది ధరించరాదో చెప్పే ఈ పితృస్వామిక భావజాలం ఏమిటి అంటున్నారామె. ప్రియాంకకు పాలస్తీనా అంటే అవ్యాజ ప్రేమానురాగాలు ఉన్నాయి. వారికి మద్దతుగా కొద్దిరోజులు ఆ ప్రాంతంలో సంప్రదాయికంగా ధరించే కెఫియా (నలుపు తెలుపు రంగు తలగుడ్డ) ధరించి మరీ వచ్చి, చూపరులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. పాలస్తీనా పట్ల సానుభూతి అంటే ఇజ్రాయెల్ దేశ నాయకత్వాన్ని తూర్పార పట్టాలి కదా! అది కూడా చేశారు. ఆ దేశ ప్రధాని బెంజిమెన్ నెతన్యా హూను కూడా దుమ్మెత్తి పోశారు. గతం తెలియకుండా మాట్లాడడమే కాదు, అసలు తమతోనే స్వతంత్ర భారత చరిత్ర మొదలయిందన్న గుడ్డి నమ్మకం గాంధీ-నెహ్రూ కుటుంబంలో కనిపిస్తుంది. ప్రియాంక కూడా ఆ కుదురులోని వారే. అందుకే పాలస్తీనా ప్రజల హక్కుల నెరవేరాలని భారత్ ఆది నుంచి కోరుతున్న సంగతి, అదే విధానం బీజేపీ అనుసరిస్తున్న సంగతి ఆమె తెలియలేదు. చాలా విషయాలలో ఆమె అన్నను మించిన జ్ఞాని అనిపిస్తారు.

అయితే సంచుల ఉదంతానికి గొప్ప కొసమెరుపు ఇచ్చారు బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి. ఒక బ్యాగ్‌ను పార్లమెంట్ భవనం వద్ద ప్రియాంకకు సారంగి కానుకగా ఇచ్చారు. తన ప్రత్యర్థి పార్టీ ఎంపీ నుంచి అకాల కానుక యోగం పట్టడడంతో సంతోషంగా స్వీకరించారు ఆ కానుక, ప్రియాంక. మాజీ ఐఎస్ఎస్ అధికారి అపరాజిత ఇచ్చిన ఆ కానుక తెరిచి చూశారు ప్రియాంక. దానికి "1984" అని ఎర్రటి అక్షరాలు, అది కూడా రక్తమోడుతున్న రీతిలో రాసి ఉన్నాయి. ఎందుకో మరి, ఆ కానుకని కూడా సవినయంగా స్వీకరించారు ప్రియాంక. ఆ విధంగా సంచుల సంచలనానికి మంచి కొసమెరుపు కుదిరింది.

– జాగృతి డెస్క్



తెలంగాణలో సినిమా వర్సెస్ పాలిటిక్స్ నడుస్తున్నాయా? 'పుష్ప' సినిమాపై తెలంగాణ ప్రభుత్వం ఈ స్థాయిలో రియాక్ట్ కావడం వెనుక లోగుట్టు ఏంటి? జరిగిన సంఘటనపై నటుడు అల్లు అర్జున్ సరిగా స్పందించకపోవడమే ప్రభుత్వానికి కోపం తెప్పించిందా? రీల్ హీరోనే కాదు..రియల్‌గానూ హీరోనే అన్న రీతిలో అల్లు అర్జున్ పోకడ బూమరాంగ్ అయ్యిందా? లేదంటే తెలంగాణ ప్రభుత్వంపై అదృశ్య శక్తుల ఒత్తిళ్లు పనిచేస్తున్నాయా? ఇప్పుడీ అంశాలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రెండింగ్‌గా మారాయి.



సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ రోడ్డు షో

# వెండితెరపై

హైదరాబాద్ సంధ్యా థియేటర్‌లో డిసెంబర్ 4న 'పుష్ప 2' సినిమా బెనిఫిట్‌షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించింది. ఆమె కుమారుడు శ్రీతేజ తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యాడు. ఆరోజు జరిగిన సంఘటనపై పోలీసులు కేసు పెట్టారు. నిందితులను అరెస్ట్ చేశారు. ఆరోజు సినిమాకు వచ్చి తొక్కిసలాటకు కారకుడయ్యాడన్న అభియోగంపై పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ఆ తర్వాత ఆయన హైకోర్టుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు.

సాధారణంగా అయితే, పోలీసుల పని ఇక దర్యాప్తుపై ఉంటుంది. ప్రభుత్వం కూడా అంతటితో వదిలేయాల్సింది. కానీ, ఇప్పుడు పుష్ప సినిమా విషయంలోనూ, అల్లు అర్జున్ వ్యవహారంలోనూ తెలంగాణ ప్రభుత్వం అసాధారణంగా రెస్పాండ్ అవుతోంది. వ్యవస్థలు తమ బాధ్యతలో భాగంగా చేసుకుంటూ పోవాల్సినదాన్ని సర్కారు బహిరంగం చేస్తోంది. చర్చకు పెడుతోంది. ఏకంగా చట్ట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని ఆ స్థాయిలో ప్రాముఖ్యత కలిగిన అంశంగా ప్రస్తావించడం ఇప్పుడు ఈ వ్యవహారాన్ని మరో మలుపు తిప్పింది. అనేక సందేహాలకు కారణమవుతోంది.

జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో తెలంగాణలో నెలకొన్న వివాదం.. పుష్ప వర్సెస్ పాలిటిక్సా? లేదంటే అల్లు అర్జున్ వర్సెస్ కాంగ్రెసా? అన్న స్థాయిలో చర్చనీయాంశమవుతోంది. మరి.. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసును ప్రభుత్వం ఇంతగా ఎందుకు సీరియస్‌గా తీసుకుంటోంది? దీని వెనుక ప్రత్యేక కారణాలేమైనా ఉన్నాయా? ముఖ్యంగా రేవంత్‌రెడ్డి.. ఈ వ్యవహారానికి అంతలా ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు? అనేది ఎవరికీ అర్థం కావడం లేదు. ఇటు రాజకీయ వర్గాల్లోనూ, అటు సినిమా వర్గాల్లోనూ ఇది అంతు పట్టక తలలు పట్టుకుంటు న్నారు. ఈ వివాదానికి ఏ రోజు కారోజు ఫుల్‌స్టాప్ పడినట్లే అనుకుంటున్న నేపథ్యంలో రోజురోజుకూ మరింతగా హైప్ క్రియేట్ అవుతోంది.

సంధ్య థియేటర్ దగ్గర జరిగిన పరిణామాన్ని పరిశీలిస్తే.. తొక్కిసలాటలో ఓ కుటుంబం మొత్తం ఛిద్రమయ్యింది. బెనిఫిట్ షోలోనే తమ అభిమాన నటుడి సినిమాను చూడాలన్న తాపత్రయంతో కుటుంబం మొత్తం సినిమాకు వచ్చింది. అయితే, దురదృష్టవశాత్తూ జరిగిన తొక్కిసలాటలో మహిళ మరణించింది. ఆమె కుమారుడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఆ మహిళ కుమార్తె తల్లి లేనిదయ్యింది. అన్నకు ఏమయ్యిందో తెలియక, అన్న ఎప్పుడు తిరిగి వస్తాడో తెలియని వయసులో ఎవరు ఏం చెప్పినా అదే నిజమని నమ్ముతోంది. ఇక, ఆ కుటుంబ పెద్దగా రేవతి భర్త.. ఈ పరిణామాలన్నీ దిగమింగుకొని కుమిలిపోతున్నాడు. కానీ, అల్లు అర్జున్ సహా ఏ ఒక్కరూ ఆ కుటుంబాన్ని పరామర్శించ లేదు. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితిపై ఎవరూ ఆరా తీయలేదు. కానీ నాలుగు రోజుల తర్వాత అరెస్ట్ అయిన అల్లు అర్జున్ విషయంలో మాత్రం ఎక్కడాలేనంత రియాక్షన్ వచ్చింది. ఎక్స్‌లో ట్వీట్లు మారుమోగిపోయాయి. కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు మినహా అన్ని రాజకీయ పార్టీల నాయకులు రేవంత్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. జరగరానిదేదో జరిగిందన్నట్లుగా రియాక్ట్ అయ్యారు.



చికిత్స పొంతున్న శ్రీతేజ్

మరుసటిరోజు అల్లు అర్జున్ బెయిల్‌పై ఇంటికి తిరిగొచ్చాక ఆయనను పరామర్శించేందుకు ప్రముఖులంతా క్యూలు కట్టారు. అయితే, అప్పటికైనా అల్లు అర్జున్ గానీ, పుష్ప-2 సినిమా టీమ్‌గానీ రేవతి కుటుంబాన్ని పరామర్శించిందా! అంటే..అదీలేదు. పోనీ.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి ఆరోగ్య పరిస్థితి ఏంటన్నది కూడా ఎవరికీ పట్టలేదు. పైగా.. వ్యవహారం కోర్టులో ఉండటం వల్లే తాను బాలుడిని పరామర్శించలేక పోతున్నట్లు అల్లు అర్జున్ ఓ లాజికల్ పాయింట్ లేవనెత్తారు. కానీ, ఇవేవీ జనంలోకి వెళ్లలేదు. సినిమాలో మాదిరిగా అల్లు అర్జున్ మీడియా సమావేశంలోనూ స్క్రిప్ట్ చదివి వదిలేశారన్న కామెంట్లు సోషల్ మీడియాలో



అసెంబ్లీలో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

# రాజకీయ నీడలు?

హోరెత్తాయి.

మరోవైపు.. పుష్ప–2 సినిమా రిలీజ్ అవుతున్న సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు సినిమా టీమ్ దరఖాస్తులు చేసుకుంది. బెనిఫిట్‌షోలకు అనుమతి ఇవ్వాలని, టికెట్ల ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. అయితే, ఏపీ కంటే తెలంగాణ ప్రభుత్వమే ఈ అంశంలో ముందుగా స్పందించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే ఆలస్యంగా అనుమతులు ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం భారీగా రాయితీలు ఇచ్చింది. దాని ఫలితంగానే సినిమా విడుదలయ్యే ముందురోజు రాత్రే బెనిఫిట్ షోలు మొదలయ్యాయి. ఆ బెనిఫిట్ షో మొదటి ఆటకే ఈ విషాద సంఘటన చోటు చేసుకుంది. అయితే, ఆ స్థాయిలో రాయితీలు ఇచ్చి, ప్రేక్షకుల నుంచి పెద్దమొత్తంలో టికెట్ల ధరలు పెంచుకునేందుకు ఓకే చెప్పిన రేవంత్ సర్కారు 48 గంటలు తిరక్క ముందే తీవ్రమైన వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంది. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అల్లు అర్జున్ తీరుపై ఆగ్రహోద గ్రుడయ్యారు. అల్లు అర్జున్ గానీ, సినిమా టీమ్ గానీ మృతురాలి కుటుంబాన్ని, క్షతగాత్రుడిని పరామర్శించకపోవడం, ఆ కుటుంబానికి అండగా నిలవకపోవడం పట్ల సీరియస్‌గా స్పందించారు. సినిమాను అడ్డం పెట్టుకొని వందల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్న వాళ్లు.. కనీసం ఓ 25 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ఇవ్వలేరా? అని మంత్రి నిలదీశారు. అంతేకాదు.. ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. మరి.. సంధ్య థియేటర్ దగ్గర జరిగిన సంఘటనను ప్రమాదంగా తీసుకోకుండా..ఈ స్థాయిలో ప్రభుత్వమే.. ప్రభుత్వ పెద్దలే ప్రత్యేక అంశంగా పరిగణించడం అవసరమా? అన్న ప్రశ్నలు అన్నివర్గాల నుంచి వెంటాడుతున్నాయి.

మంత్రులు గానీ, ముఖ్యమంత్రిగానీ ఈ అంశంపై అంతగా స్పందించడాన్ని బట్టి పరిణామాలను అర్థం చేసుకోవచ్చు. అంశాన్ని పోలీసుల దర్యాప్తునకు వదిలేస్తే వివాదమేమీ లేదు. కానీ, ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రత్యేకంగా తీసుకోవడం వెనుక ఏం ఉంటుందన్న అనుమానాలు చుట్టుముడుతున్నాయి. అంతేకాదు.. ఇది అసెంబ్లీలో చర్చించాల్సిన అంశమా? అన్న వాదనలు వ్యక్తమవుతున్నాయి. కానీ, జరుగుతున్న పరిణామాలు, తెలంగాణ ప్రభుత్వం ఈ స్థాయిలో దీన్ని వదలకుండా పట్టుకుందంటేనే దీనివెనుక ఏదో జరిగి ఉంటుందన్న చర్చ నడుస్తోంది. మరి.. ఈ స్థాయిలో రేవంత్‌రెడ్డిని ప్రభావితం చేసిందెవరు? ప్రభావితం చేసిన పరిణామాలేంటి? సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతున్నట్లుగానే పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఒత్తిడి ఏమైనా ఉందా? అన్న అంశాన్ని కూడా కొట్టిపారేయలేమంటున్నారు విశ్లేషకులు.

ఇక, ఈ అంశంపై పోలీస్ శాఖ స్పందించిన తీరు కూడా ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ఈనెల 4వ తేదీన సంఘటన జరిగినప్పటి నుంచి పోలీసులు సైలెంట్‌గానే ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తిన తర్వాత పోలీస్ శాఖ నుంచి యాక్షన్ మొదలయ్యింది. తొక్కిసలాట సంఘటనలో అల్లు అర్జున్‌ను కూడా నిందితుడిగా చేర్చినట్లు ప్రకటించారు. ఇక, ఈ కేసులో 13వ తేదీన అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అప్పటిదాకా పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎవరూ ఈ అంశంపై మాట్లాడలేదు. అల్లు అర్జున్ సినిమాకు వస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని సంధ్యా థియేటర్‌కు తాము నోటీసులు ఇచ్చామని, అయినా ఆయన సినిమాకు వచ్చి ఈ దుర్ఘటనకు కారకుడయ్యాడని న్యాయస్థానానికి విన్నవించారు. పద్దెనిమిది రోజుల తర్వాత డీజీపీ జితేందర్‌రెడ్డి ఈ అంశంపై స్పందించారు.

అల్లు అర్జున్ సినిమాల్లో హీరో అయినా.. రియల్ లైఫ్‌లో ప్రజల క్షేమానికి, శాంతి భద్రతలకే తాము ప్రాధాన్యత ఇస్తామన్నారు. బెనిఫిట్‌షో సందర్భంగా తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయాన్ని లోపల సినిమా చూస్తున్న అల్లు అర్జున్‌కు చెప్పినా, మధ్యలో వెళ్లపోయేందుకు ఆయన ససేమిరా అన్నారని, తాము సీరియస్‌గా స్పందించాకనే అల్లు అర్జున్ బయటకు వెళ్లిపోయారని స్థానిక ఏసీపీ ఇంతకాలానికి ప్రకటించారు. అంతేకాదు.. తొక్కిసలాట సమయంలో తాము కూడా చనిపోతామన్నంతగా పరిస్థితి దిగజారిందని అక్కడ విధుల్లో ఉన్న ఓ సీఐ కూడా చెప్పారు. తొక్కిసలాటలో గాయపడ్డ మహిళ ప్రాణాలు తమ చేతుల్లోనే పోయాయని, ఆమెను బతికించేందుకు తీవ్రంగా శ్రమించామని గద్గద స్వరంతో వెల్లడించారు. ఇక, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కూడా ఈ పరిణామాలపై సీరియస్‌గా స్పందించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తిన చోట పోలీసులనే లెక్కచేయకుంటే ఇకపై బౌన్సర్ల తాట తీస్తామని గట్టిగానే హెచ్చరించారు.

మరి.. ఈ అంశాన్ని ఇప్పటికైనా ప్రభుత్వం వదిలేస్తుందా? పోలీసుల దర్యాప్తు, ఇతర శాఖాపరమైన చర్యలతోనే సరిపెడుతుందా? లేదంటే అసాధారణ అంశంగానే ఇంకా ఈ ఎపిసోడ్‌ను పొడిగిస్తుందా? అనేది చూడాలి.

**అల్లు అర్జున్ సినిమాకు వస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని సంధ్యా థియేటర్‌కు తాము నోటీసులు ఇచ్చామని, అయినా ఆయన సినిమాకు వచ్చి ఈ దుర్ఘటనకు కారకుడయ్యాడని పోలీసులు న్యాయస్థానానికి విన్నవించారు. పద్దెనిమిది రోజుల తర్వాత డీజీపీ జితేందర్‌రెడ్డి ఈ అంశంపై స్పందించారు.**

**సుజాత గోపగోని,**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**

# రైల్వే సేవలు విస్తృతం.

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ పభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేల అభివృద్ధి గణనీయంగా పెరిగింది. 2014-15లో రూ.1,105 కోట్లున్న వార్షిక కేటాయింపులు 2024-25 నాటికి రూ. 9,138 కోట్లకు పెరిగాయి. పదేళ్లలో కొత్తగా 398 కి.మీ రైల్వేలైన్లు, 1,152 కిలోమీటర్ల మేర డబ్లింగ్, 1,889 కిలోమీటర్ల లైన్ల విద్యుదీకరణ పనులు జరిగాయి. కొత్తగా 108 కొత్తరైళ్లు అందుబాటులోకి వచ్చాయి. మరో 52 రైళ్ల సేవలను మరికొన్ని కొత్త గమ్యస్థానాలకు పొడిగించారు. 16 స్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించగా, మరో 50 స్టేషన్ల భవనాలను ఆధునీకరించారు. అమృత్‌భారత్ పథకం కింద 60 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో రైల్వేల అభివృద్ధి పనులు వేగంగా జరిగినట్లు ఆ శాఖ వెల్లడించింది.



గత యూపీఏ ప్రభుత్వం చివరి ఐదేళ్లు, ఎన్డీయే ప్రభుత్వ పదేళ్ల కాలాన్నీ పోలుస్తూ రైల్వే పనుల విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన మార్పులపై ఆ శాఖ తాజాగా నివేదిక విడుదల చేసింది. రాష్ట్రంలో మౌలికవసతుల కల్పనకోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచినట్లు పేర్కొంది. యూపీఏ ప్రభుత్వంతో పోలిస్తే ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్‌కు వార్షిక బడ్జెట్ కేటాయింపులు 8 రెట్లు పెరిగినట్లు తెలిపింది. 2014-15లో రూ. 1,105 కోట్లున్న వార్షిక కేటాయింపులు 2024-25 నాటికి రూ. 9,138 కోట్లకు పెంచినట్లు వెల్లడించింది.

**విశాఖ రైల్వే జోన్ కార్యాలయాలకు టెండర్లు**

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయాల నిర్మాణానికి టెండర్ ప్రకటన జారీ అయింది. విశాఖ నగరంలోని ముడసర్లోవలో రూ. 149.16 కోట్ల వ్యయంతో రైల్వే జోనల్ కార్యాలయాలు నిర్మించనున్నారు. తొలుత దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయ భవన సముదాయాన్ని నిర్మిస్తారు. ఇది 11 అంతస్తులుగా ఉంటుంది. రెండు బేస్‌మెంట్లు ఉంటాయి. దీంతోపాటు ఇతర భవనాలు కూడా నిర్మిస్తారు. టెండర్లు సమర్పించడానికి డిసెంబరు 27తో గడువు ముగిసింది. రైల్వేజోన్ భవన నిర్మాణాలు పూర్తి చేయడానికి 24 నెలల గడువు విధించారు. అంటే రెండేళ్లు. అప్పటివరకు జోన్ కార్యకలాపాల నిర్వహణను తాత్కాలికంగా ఖాళీగా ఉన్న భవనాల్లో నిర్వహించనున్నారు. విశాఖ మహా నగర పాలక సంస్థ, రైల్వే నుంచి గతంలో తీసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా ముడసర్లోవలో 52 ఎకరాలు ఇవ్వడానికి అంగీకరించింది. ఆ భూమిలో ఆక్రమణదారులు ఉండడంతో కొంతకాలం వివాదం సాగింది. వైసీపీ ప్రభుత్వం భూముల అప్పగింతకు చొరవ చూపని కారణంగా కార్యాలయాల నిర్మాణం అసలు ప్రారంభం కాలేదు. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడంతోనే తిరిగి జోన్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. రైల్వేశాఖకు చెందిన భూములు ఆగస్టులోనే అప్పగించారు. దీంతో రైల్వే జోన్ భవన నిర్మాణాలకు టెండర్ వెలువడింది.

**అమరావతికి నూతన రైల్వే లైన్**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి నూతన రైలు మార్గం నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపింది. రూ. 2,245 కోట్లతో అమరావతి నూతన మార్గాన్ని నిర్మిస్తారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు 57 కి.మీ మేర కొత్త లైను నిర్మిస్తారు. ముందుగా సింగిల్‌లైన్‌గాను తర్వాత డబుల్ లైన్‌గా అభివృద్ధి చేస్తారు. రైళ్లు గంటకు 160 కి.మీ.వేగంతో వెళ్లేలా ట్రాక్‌ను రూపొందిస్తారు. ఇందుకోసం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరు, పెదకాకాని, తాడికొండ మండలంలోని కంతేరు, మోతడక, తాడికొండ..తుళ్లూరు మండలంలోని వడ్డమాను, పెదపరిమి గ్రామాల్లో భూసేకరణకు చర్యలు చేపట్టారు. మరికొన్ని గ్రామాలు కూడా ఎలైన్‌మెంట్‌లో ఉండగా అవి రాజధానిలో భాగం కావడం, ఆ భూమి సీఆర్‌డీఏ స్వాధీనంలో ఉన్నదృష్ట్యా ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆ భూమి తీసుకునే వెసులుబాటు ఉంది. పెద్దాపురం, చెన్నారావుపాలెం, గొట్టుముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావూరు స్టేషన్లు నిర్మిస్తారు. అమరావతి, పెద్దాపురం, కొప్పురావూరు స్టేషన్లు పెద్దగా ఉంటాయి. పరిటాల వద్ద ఎక్కువ సంఖ్యలో గూడ్స్ రైళ్లు నిలిపేందుకు వీలుగా నిర్మాణాలు చేస్తారు. కొత్తపేట-వడ్డమాను మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ.మేర వంతెన నిర్మిస్తారు.

**మచిలీపట్నం - రేపల్లె నూతన రైల్వేలైన్**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైలు మార్గానికి లైన్ క్లియర్ అయ్యింది. మచిలీపట్నం-రేపల్లె-బాపట్ల కొత్త




విశాఖపట్నం రైల్వే స్టేషన్



రైల్వేబోర్డు (ఢిల్లీ)కార్యాలయం.

# . దండిగా నిధులు



రైల్వేలైన్‌కు కీలక ముందడుగు పడింది. మొత్తం 45.81 కిలోమీటర్ల పొడవైన ఈ నూతన లైన్‌కు సంబంధించిన ఫైనల్ లొకేషన్ సర్వే(ఎఫ్ఎల్ఎస్) చేపట్టేందుకు రైల్వేబోర్డు ఆమోదం తెలపగా.. ఆదేశాలు జారీ అయ్యాయి. మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు 45.30 కిలోమీటర్ల రైలు మార్గాన్ని ఒక సెక్షన్‌గా.. రేపల్లె నుంచి బాపట్ల వరకూ 45.81 కిలోమీటర్ల లైన్ మరో సెక్షన్‌గా తీసుకున్నారు. ఈ మేరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే చేపట్టి.. డీపీఆర్ తయారీకి రైల్వేబోర్డు వేర్వేరుగా ఆదేశాలు జారీ చేసింది. సర్వేకు సంబంధించి.. మచిలీపట్నం–రేపల్లె రైల్వే లైన్ కోసం రూ.1.13 కోట్లు.. రేపల్లె–బాపట్ల లైన్ కోసం రూ.1.15 కోట్ల నిధులను రైల్వేబోర్డు మంజూరు చేసింది. వాస్తవానికి మచిలీపట్నం–రేపల్లె మధ్య చేపట్టబోయే 45.30 కిలోమీటర్ల కొత్త రైల్వేలైనుకు సంబంధించి ఆగస్టులో ఎఫ్ఎల్ఎస్ కోసం రైల్వేబోర్డు ఆదేశాలిచ్చింది.

**రాష్ట్రంలో రైల్వేల అభివృద్ధి ఇలా**

★ ఐదు దశల్లో చేపడుతున్న 308.70 కిలోమీటర్ల నడికుడి–శ్రీకాళహస్తి ప్రాజెక్టులో ఇప్పటి వరకు తొలి రెండు దశల్లోని పిడుగురాళ్ల–శావల్యాపురం, గుండ్లకమ్మ–దర్శి మధ్య 73 కిలోమీటర్ల లైన్ నిర్మాణం పూర్తి.

★ పదేళ్లలో రాష్ట్రంలో 398 కిలో మీటర్ల కొత్త రైల్వేలైన్లు పూర్తి 1,152 కిలోమీటర్ల మేర డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రపులింగ్ పనులు పూర్తి. కొత్తలైన్ల నిర్మాణంలో 1,900 శాతం పురోగతి.

★ 2014 నుంచి 1,889 కిలోమీటర్ల లైన్ల విద్యుదీకరణ. దీనికితోడు డబుల్, థర్డ్, ఫోర్త్, సైడింగ్లోన్ల పొడవునా మరో 1,700 కి. మీ. ట్రాక్ విద్యుదీకరణ.

★ 2018 నాటికల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 360 కాపలా పని లెవెల్ క్రాసింగ్‌ల తొలగింపు. 2014 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 309 మ్యాన్డ్ లెవెల్ క్రాసింగుల తొలగింపు.

★ 2014–24 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్‌కు 108 కొత్త రైళ్లు (54 జతలు) అందుబాటులోకి వచ్చాయి. మరో 52 రైళ్లసేవలను కొత్త గమ్యస్థానాలకు పొడిగించారు. 16 స్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించారు. మరో 50 స్టేషన్ల భవనాలు/ వాటి స్వరూపాన్ని అధునాతనంగా తీర్చిదిద్దారు.

★ ప్రస్తుతం తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ.300 కోట్లతో 2022 మేలో ప్రారంభించిన తిరుపతి స్టేషన్ పనులు 33 నెలల్లో రూ.450 కోట్లతో 2022 నవంబర్‌లో ప్రారంభించిన విశాఖపట్నం స్టేషన్ పనులు 36 నెలల్లో పూర్తి అవుతాయి. రూ.102 కోట్లతో చేపట్టిన నెల్లూరు స్టేషన్ పనులు 2022 ఆగస్టు నుంచి కొనసాగుతున్నాయి.

★ 60 స్టేషన్లు అమృత్ భారత్ కింద అభివృద్ధి పదేళ్లలో ప్రయాణికుల సౌకర్యాల కల్పనలో వృద్ధి కనిపించింది.

★ 92 కాలిబాట వంతెనల నిర్మాణం. 34 ఎస్కలేటర్లు, 65 లిఫ్ట్‌ల ఏర్పాటు. 123 ప్లాట్‌ఫాకాల విస్తరణ పూర్తి. ప్రస్తుతం 2 ఎస్కలటర్లు, 16 లిఫ్టుల ఏర్పాటు కొనసాగింపు.

★ ప్రయాణికుల భద్రత కోసం తిరుపతి, ప్రశాంతినిలయం, విశాఖపట్నం రైల్వేస్టేషన్లలో 42 కెమెరాలతో సమీకృత భద్రతా వ్యవస్థ ఏర్పాటు.

★ 58 రైల్వేస్టేషన్లు, అవుట్ పోస్టుల్లో 1,174 సీసీ కెమెరాల ఏర్పాటు. నిర్భయ నిధులతో మరో 17 స్టేషన్లలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ కొనసాగింపు.

★ సరుకు రవాణా చేపట్టడానికి కొత్తగా 14 స్టేషన్లలో అవకాశం. అనపర్తి, విశాఖపట్నం, నర్సింగపల్లిలో సరుకు రవాణాకు ప్రైవేటు టర్మినళ్ల ప్రారంభం.

★ రాష్ట్ర వ్యాప్తంగా 600 చోట్ల 5.6 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యమున్న సౌరఫలకల ఏర్పాటు. విజయవాడలో 130 కేడబ్ల్యు సామర్థ్యంతో సోలా రాంట్ ఏర్పాటు.



**తురగా నాగభూషణం**

**సీనియర్ జర్నలిస్ట్**

విజయవాడ రైల్వే స్టేషన్




తిరుపతి రైల్వే స్టేషన్






అంత అందంగా ఉండే మా పల్లె ఇప్పుడు బాగా మారిపోయింది. ఎక్కడా నాగళ్లు కానీ, ఎడ్ల బళ్లుగానీ కనిపించటం లేదు. మనుషులెవ్వరూ నడవటం లేదు. అందరూ బైక్స్ మీద, కార్ల మీద వెళుతునారు. ప్రశాంతంగా మౌనంగా ఉండే మా ఊరు ఇప్పుడు రణగొణ ధ్వనులతో కనిపిస్తోంది...

ఆ మర్నాడు నేను మా పొలానికి వెళ్లాను. ఎప్పుడూ పొలంలో పనిచేస్తూ కనిపించే నారాయణ ఆ రోజు కనపించలేదు. మొత్తం మాకు అక్కడ ఇరవై ఎకరాల పొలం ఉంది. నేను పొలం అంతా తిరిగి చెరువుకి వెళ్లేసరికి నారాయణ వస్తూ కనిపించాడు. దగ్గరికి వచ్చిన తరువాత అతన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను.

"ఏం నారాయణా? అలా అయిపోయావు.. ఏం ఆరోగ్యం బాగా లేదా?" అని అడిగాను..

"అవును బాబూ! కితం ఏడాది నుంచి ఒంట్లో బాగుండటం నేదు. ఆయసం పట్టుకుంది. ఫర్లాంగు దూరం నడిచేసరికి అలికొచ్చేత్తాంది.. డాట్టరు బాబుకి సూపిస్తే మందులు రాసాడు. అవి మింగుతున్నాను" అన్నాడు...

"మరి నీ పిల్లలు?"

"ఇంకెక్కడ పిల్లలు బాబూ...ఆల్లిద్దరూ బొచ్చిల్లో సదువుకుంతన్నారు. పెద్దోడు రమణ ఇంజినీరింగ్లో సేరాడు. బోలెడు ఫీజు కట్టినాను. రెండెకరాలు అమ్మేసినాను. అదేదో కంప్యూటర్ట. ఫోనంట..ఎన్నో కొన్నాడు. అన్నీ సదువుకవసరంట..." అనీ చెబుతుంటే నేను ఆశ్చర్యపోయాను.

"వాళ్లెవరూ పొలానికి రారా?"

"ఆల్లే కాదు బాబూ.. ఈ కాలం కుర్రాళ్లు ఎవ్వరూ పొలానికి రావటం నేదు. ఆళ్లకి వ్యవసాయం అంటే ఇట్టం నేదు. ఎంతసేపు ఆ మోటారు బళ్లే సుకొని పట్నం ఎల్లిపోతుంటారు... ఉద్దోగమొస్తే బోలెడు డబ్బొత్తుందిట" అన్నాడు నారాయణ.

అతని మాటలకు నాకాశ్చర్యం కలిగించాయి.

"నారాయణా! పొలానికి రావటం లేదా ?.. బాగా గాబు మొలిచేసింది" అనీ వాడినడిగాను.

"బాబూ! తమరేటి అనుకోకండి.. నాను మీ పొలాన్ని సెయ్యనేను. నాన్నగారికి సెప్పినాను. నా ఒంట్లో బాగానేదు. మా అయ్యకు వేము సాయపడేటోళ్లం. కానీ నా పిల్లలు సదువుకుంతన్నారు. నా పొలం సెయ్యిడానికే ఇబ్బందై పోతన్నాది.." అనీ చెప్పడంతో వాడికి ఏం చెప్పాలో నాకర్థం కాలేదు.

నాకెందుకో అక్కడ ఉండ బుద్ధి కాలేదు. నారాయణ ఇక పొలం చెయ్యడు. చెయ్యలేడు. ఇంకో రైతుని చూడాలి లేకపోతే మేమే చేసుకోవాలి...

ఊరు బాగా మారింది. పూర్వంలా వీధుల్లో కబుర్లు, కాకరకాయలు లేవు. ఏట్లో స్నానాలు, పెళ్లిళ్లకు సంతర్పణలు లేవు. అందరూ బోరులు తవ్వించు కున్నారు. ప్రతీ వాళ్లు ఇంట్లో టీవీలకు అతుక్కుపోతూ బయటకు రావటం లేదు. కుర్రకారు ఫోన్లకు అలవాటు పడిపోయారు. మొత్తానికి టీవీలు, సెల్ఫోన్లు, కంప్యూటర్లు పల్లెల్ని మనదేశాన్ని, ప్రజల్ని బాగా మార్చివేసాయి. అది మంచా చెడా అన్నది కాలమే చెప్పాలి. అయినా కాలచక్ర భ్రమణంలో మార్పులు సహజం అన్న మా సైన్స్ మాస్టారి మాటలు నాకు గుర్తు వచ్చాయి.

ఎందుకో నా చిన్నప్పుడు సంక్రాంతికున్న సరదా ఇప్పుడు లేదనిపించింది. మా పల్లెలో పల్లె వాతావరణం కనిపించటం లేదు. పట్నం వాసనలు బాగా కమ్మేసాయి... అలా ఆలోచిస్తూ ఇంటి కొచ్చేసాను.

ఆ మర్నాడు నేను పొలానికి వచ్చినపుడు సమీర దార్లో కనిపించింది. వాళ్ల పొలాలు మా పొలం పక్కనే.... వాళ్ల రైతుతో కలసి వచ్చింది... ఆకుపచ్చని చేలమధ్యలో ఆకుపచ్చని చేలమధ్యలో శ్వేతాంబర ధారిలా కనిపిస్తోంది; దివి నుంచి భువికి దిగిన అప్సరసలా అందంగా మెరిసిపోతోంది.

"ఏంటిలా వచ్చావు?" అనీ అడిగాను.

"ఇంట్లో బోర్ కొడుతున్నాది; ఏటివైపు వెళదామంటే అక్కడన్నీ పొదలు మొలిచేసాయి. ఇది వరకున్నట్లు అక్కడ ఇసుక దిబ్బలు లేవు. అందుకే ఇటు వచ్చాను... నువ్వేంటి ఇలా?"

"ఇక్కడుంటే రోజూ పొలానికి రావడం నా కలవాటే... అదీ గాక మా రైతు నారాయణ ఇంక పొలం చెయ్యననీ చెప్పేసాడు. ఇంక మేమే చూసుకోవాలి. నాన్నకి ఆరోగ్యం అంత బాగాలేదు. ఆయన రాలేరు... నేను కాలేజీకి వెళ్లిపోతే ఏం చెయ్యాలోననీ ఆలోచిస్తున్నాను. ఓ కుర్రాడిని రైతుగా పెట్టి నేను స్వయంగా వ్యవసాయం చేద్దామనీ ఆలోచిస్తున్నాను. ఈ సంవత్సరం చెరువు వర్షాలు లేక నిండలేదు. నీటి సమస్యను అధిగమించాలంటే బోర్వెల్స్ తవ్వించాలి. లేదా ఏటి నుంచి బట్టెను తవ్వి చెరువుకి కలపాలి. బట్టెను మనం తవ్వలేము. గవర్నమెంట్ చెయ్యాలి. అందుకే బోర్ వెల్స్ తవ్విస్తాను" అనీ చెప్పాను.


"మరి చదువు, ఉద్యోగం?"

"చదువుకేం పరవాలేదు. రైతు కుర్రాడు చూసుకుంటాడు. మధ్యలో నేనొస్తూ ఉంటాను. ముందు చదువైతే అప్పుడు ఉద్యోగం అది చెయ్యాలనీ రూలేం లేదు. ఇష్టం ఉంటే చేస్తాను లేకపోతే లేదు..." అన్నాను...


"నాన్నకి కూడా ఒంట్లో బాగుండటం లేదు వంశీ! లేవలేకపోతున్నారు... బాగా నీరసించిపోయారు" అనీ చెప్పింది...

"చెరువు దగ్గరికి వస్తావా?" అనీ అడగగానే "పద" అంటూ బయలుదేరింది.

చెరువు గట్టు చాలా ఎత్తుగా ఉంది. పొలాలకు అరకిలోమీటరు దూరంలో ఉంది. చెరువు పెద్దదే గానీ నీరు ఎక్కువగా లేదు. నీటి కొంగలు నీటిమీద గాల్లో ఎగురుతూ సందడి చేస్తూ కనిపించాయి. దూరంగా నీలాకాశంలో తెల్లటి కొంగల బారు... ఎత్తైన చెరువు గట్టు మీద నుంచి చూస్తూంటే కనుచూపు మేరంతా పచ్చటి పొలాలు... దూరంగా చెట్ల మధ్య ఊరు.. పక్కనే ఏరు కనిపిస్తున్నాయి. చెరువు గట్టు మీద చింత చెట్లెక్కువగా ఉన్నాయి. ఇద్దరం ఓ చెట్టు



గన్నవరపు నరసింహమూర్తి



కింద కూర్చున్నాము. చాలా మంది పొలాల్లో వరి తరువాత పెసర చేలు వేసారు.. మధ్య మధ్యలో చెరుకు మళ్ళు...

దూరంగా మామిడి చెట్టు మీద కోయిల కుహు కుహు అని కలకూజితాన్ని ఆలపిస్తోంది. సమీర ఆ కోకిల పాటను ఆసక్తిగా వినడాన్ని గమనించాను.

*"మావి కొమ్మపై కోయిల*
*మనసు ఊగె ఊయల*
*నీటి అలలు గలగల*
*నీటి మీద మిలమిల*
*మలయ సమీరాలు*
*కాలి అందెల సవ్వడులు*
*గుడిగంటల గణగణలు*
*అలల సంగీతాలు"*

అనీ నేను కవిత చదవగానే సమీర నవ్వుతూ "చాలా బాగుంది.. కానీ నీ కవితలన్నింటిలో నా పేరు ఎందుకు ఇరికిస్తావు? నువ్వు ఇంజనీరు కంటే ముందుగా కవివైపోతావేమోనని భయం వేస్తోంది" అంది.

"అందమైన ప్రకృతిని చూస్తే నాలోని కవి మేల్కొంటాడు... కవిత బయటకొస్తుంది. ఇవన్నీ సరే... ఆలస్యం అయితే మీ నాన్న గాబరా పడగలడు. పద గోధూళి వేళవుతోంది" అంటూ చెరువు గట్టు దిగాను...

నా వెనకనే మలయ సమీర...ఇంటికి చేరేసరికి చీకటి పడింది. నేను, సమీరా కలిసి వస్తుండడం మా ఇంటి గుమ్మంలో నిలబడ్డ మా అమ్మ కంటపడింది.


నేను ఇంట్లోకి వెళ్లగానే "సమీరతో కలిసి ఎందుకు వెళ్లావురా? మీ మావ చూస్తే కారాలు మిరియాలు నూరతాడు" అంది...

"కలిసి వెళ్లలేదమ్మా.. తను కూడా వాళ్ల పొలానికి వచ్చింది. వస్తున్నప్పుడు కలిసి వచ్చాము" అన్నాను.

"ఏమోరా! మీరిద్దరూ ఈడు మీదున్నారు. ఊళ్లో వాళ్లు నానా రకాలుగా మాట్లాడుకుంటారు. జాగ్రత్తగా ఉండు. ఇంతకన్నా నీకేం చెప్పలేను." అంది నర్మ గర్భంగా...

ఆమె మాటలు నాకాశ్చర్యం కలిగించాయి.

**(సశేషం)**




## 50 ఆదర్శాలకు కొదువ లేదు అయినా...

**ఉ**త్తమ ఆదర్శమే ఒక జాతిపట్టుకొమ్మ. అథః పాతాళంలోని జాతి అభివృద్ధి చెందడానికి ధర్మం ఆధారం. హిందువులకు ఆదర్శాలకు కొదువ లేదు. ఇన్ని ఉండీ హిందూజాతి పతనమైనది. ఒక రకముగా కేవలాదర్శవాదమే ఈ దుర్దశకు కారణమని ఊహింప వీలున్నది. శ్రీకృష్ణుని ఆదర్శము ప్రపంచమునందలి అన్ని ఆదర్శముల కంటే సర్వాంగ పూర్ణమై సంపూర్ణ మైనది. ఇందుచేతనే హిందువులు శ్రీకృష్ణుడిని షోడశ కళాపూర్ణుడనియు 'కృష్ణరతు భగవాన్ స్వయమ్'అని తలుస్తారు. భగవదవతారంగా గణింపనివారు సైతం ఆయనను ఆదర్శమైన యోగీశ్వరునిగా, కర్మయోగిగా సర్వశ్రేష్ఠుడగు మహాపురుషునిగా స్వీకరించేదుకు సందేహింపరు. మనుష్య జీవితమును సార్థకమొనర్చు కోవడానికి అపేక్షితములైన సర్వాదర్శములు స్పష్టమగు రూపమున, ప్రచురమగు పరిణామమున శ్రీకృష్ణుని చరిత్రలో నిండి ఉన్నాయి. కృష్ణుడు ధ్యాని, జ్ఞాని,యోగి, కర్మయోగి, నీతి దురంధరుడు. నాయకులలో అగ్రగణ్యుడు. యోధులలో మహారథి. ఇలా ఏ దృష్టితో పరికించినా శ్రీకృష్ణుడు అద్వితీయునిగా ఆదర్శ మూర్తిగా గోచరించగలడు. సంస్కృత సాహిత్యం అంతా శ్రీకృష్ణ చారిత్ర్యమహోత్త్యముతో నిండి ఉన్నది.

కర్మయోగియైన శ్రీకృష్ణుని ఆదర్శమును అనుస రిస్తే మనకు నేడీ దురవస్థ సంఘటిల్లెడిది గాదు. 'మహాభారత' శ్రీకృష్ణుని విస్మరించి 'గీతగోవింద' శ్రీకృష్ణుని కాల్పనిక చిత్రమును నిర్మించుకొని, ఒక మహాపురుషుడిని జార చోర శిఖామణిగా స్మరించు కోవడం అన్నది మన పతనానికి పరాకాష్ఠ. శ్రీకృష్ణుడు మహాభారతంలో విశుద్ధం, పరమ పవిత్రమైన వ్యక్తిత్వంతో మనకు దర్శనం ఇస్తున్నాడు. ఇలా సర్వ గుణసంపన్నం, సర్వ పాపరాహిత్యమైన ఆదర్శము మనకు ఏ దేశ చరిత్రలో గాని, ఏ కావ్యంలో లభింపదు. కృష్ణ చరిత్రంలోని రహస్యాలను చక్కగా పరిశీలన చేసి, వాటి ఆధారంగా జాతి జీవన నిర్మాణ మునకు మన నాయకులు పూనుకొన్నచో సమస్త సంకటములు దూరము కాగలవు. కాని నేడు మనకెచ్చట చూచినను నాయకులే కానుపించు చున్నారు కాని అనుచరులు కానరారు. ఎవరిని చూతమన్నను జాతీయ నాయకులు,అఖిలభారతీయ నాయకులే. కాని వీరిలో నాయకులకు ఉండవలసిన లక్షణాలు ఏవైనా ఉన్నవా? అని అడితే మనకు నిరాశే మిగులుతుంది. ఈ నాయకులలో ఎందరు శ్రీకృష్ణుని జీవితము నుంచి ఆదర్శమును గ్రహించారు? శ్రీకృష్ణుడు ఒక ఆదర్శనీయ నాయకుడన్న నమ్మకమైన వీరికి ఉన్నదా? నాయకుడైన వానికి అత్యంత నిర్భయత్వం, పరమ నిష్పక్షపాతం, విశుద్ధాలోచనం మొదలైన ఉదాత్త గుణాలు ఉండాలి. ప్రపంచంలోని ఎట్టి విపత్తియు, ఎట్టి ప్రలోభమును అతనిని తన విద్యుక్త ధర్మంనుండి చ్యుతినందింప రాదు. ఉత్తమ నాయకు లైన వానికి ముఖ్యంగా మిత్రామిత్ర వివేకజ్ఞానం ఉండడ అత్యంతావశ్యకం.

ప్రస్తుతాంశమైన ఈ లక్షణ పరిశీలన కోసం కృష్ణరాయబారపు ఘట్టంను కొంత విమర్శనా దృష్టితో పరికింతము. యుద్ధ సన్నాహములన్నీ పూర్తయ్యాయి. ఇరువైపుల పదునెనిమిది యక్షౌహినుల సైన్యం కయ్యానికి కాలుదువ్వుచు నిల్చి ఉన్నది. సంధి కోసం చేసిన సర్వయత్నాలు విఫలములైనవి. అయినప్పటికీ, ధర్మమూర్తి యుధిష్ఠిరుని కోమల హృదయం యుద్ధం కారణంగా సంభవించే దుష్పరిణామములను తలంచికొని తల్లడిల్లిపోవుచున్నది. అందువల్ల అవశ్యంగా "పెనకువకాని యుపాయము"న పగ యడగించి పగఉగడతేర్చ వలయునను సంకల్పంతో ఆతడు సంధిప్రయత్నములే చేయుచుండెను. ఇట్టి సంకట పరిస్థితిలో ఆతనికి జనార్దనుడగు శ్రీకృష్ణుడు బాసటయయ్యెను. అప్పుడు కృష్ణుడే స్వయంగా సంధి రాయబారానికి బయలుదేరడం ఉచితమని భావించాడు. కుటిలమతులు, అవినీతులు, క్రూరకర్ములగు కౌరవుల కొలువు కూటమికి దూతయైపోవడం అంటే ప్రాణములపై ఆశ వదులుకోవడమే. ఈ కారణంగా యుధిష్ఠిరుడు ఇందుకు అంగీకారము సూపలేదు. దీనిపై వాదోప వాదములు జరిగినవి. తుదకు శ్రీకృష్ణుడు ధర్మజునితో "మనమున శంకదక్కుము వినన్ వలతే విను మేను నిక్కమల్గిన నడటంగలండె రణకేళికి మార్కొన నొక్కడేనియున్" అని అన్నాడు. అట్టి దృఢమగు ఆత్మ విశ్వాసం శ్రీకృష్ణునకున్నది.

**– డి.చంద్రమౌళి, జాగృతి, 14.12.1964**

ఓం ఆధ్యాత్మికం




## నారాయణ అనుగ్రహ పాత్రుడు ఐతరేయ మహర్షి

**మం**డూకి మహర్షి ఇతరాదేవి దంపతులు కుమారుడు ఐతరేయుడు. చాలా మంది మహర్షుల పేర్లు తండ్రిని బట్టే ఉంటాయి. కాని ఐతరేయుడు తల్లి పేరుతోనే వ్యవహారంలోకి వచ్చాడు. ఆతడు అనన్య విష్ణుభక్తితో అనితరసాధ్యంగా వేదవిద్యను దర్శించిన మహిమాన్వితుడు. విష్ణు సాక్షాత్కారం పొందినవాడు. సాంప్రదాయ అభ్యాసం లేకుండానే భగవంతుడు అనుగ్రహం పొందిన మహాజ్ఞాని.

మాటలు నేర్చే పిల్లలు 'అమ్మా' అంటటే... ఐతరేయుడు మొదటగా 'వాసుదేవ' అన్నాడు. అలా అంటున్నప్పుడు ఆయన ముఖం సంతోషంగా వెలిగేది. మృదు మధురంగా, స్పష్టంగా పలికే తీరు అందరిని ఆకర్షించేది. చిన్నతనంలో పలికిన 'వాసుదేవ' నామమే 'జీవితమంత్ర'మైంది. కృష్ణ మందిరంలో ఎక్కువ కాలం గడిపేవాడు. అందరూ ఆతనిని అద్భుత బిడ్డగా భావిస్తే, కుమారుడు వేదవేదాంగవేత్త కావాలని అభిలషించిన తండ్రికి మాత్రం ఆతని తీరు రుచించలేదు. ఉపనయనం తరువాత వేదవిద్యలు బోధించాలనుకున్నా, కుమారుడు ఆసక్తి చూపలేదు. సంతానాన్ని వేదవేత్తలను చేయాలన్న లక్ష్యంతో మండూకి మరో వివాహం చేసుకున్నాడు. అలా కలిగిన సంతానం

# 50 హిందూధర్మ పరిరక్షణకు 'శంకరుల' కృషి




దేశంలో హిందూత్వాన్ని పరిరక్షణ కోసం శ్రీ గౌడపాదాచార్యులు, శ్రీ గోవింద భగవత్పాదులు, శ్రీ కుమారిభట్టులు, శ్రీ మండన మిత్రులు మొదలగువారు తమ ప్రయత్నాలు సాగిస్తూ ఉంటే, శైవులు, శాక్తులు, జైనులు తదితర విభిన్న మతాలవారు వారి వారి పద్ధతిలో బౌద్ధులనెదుర్కొనే ప్రయత్నాలు సాగిస్తూ వచ్చినారు. అయినప్పటికీ వారు విడివిడిగా ఎంత సమర్థులైనా, ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా మతోన్మాదులు, ఛాందసవాదులుగా, తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అనే రీతిలోసమర్థించుకోసాగారు. వీరందరినీ కలిపి ఒక దివ్యశక్తిని నిర్మాణం చేయగల మేధావి కొరత నెలకొంది. ఆ సమయంలో కేరళ ప్రాంతంలోని "కాలడి" గ్రామంలో నివసిస్తున్న శివగురు – ఆర్యాంబ దంపతులు చేసిన తపఃఫలముగా శంకరచార్యులు జన్మించినారు. వారు బాల్యావస్థలోనే వేద వేదాంగాలన్నింటినీ అభ్యసించి గొప్ప జ్ఞానాన్ని సంపాదిం చారు. తరువాత లోక కల్యాణం కోసం గోవింద భగవత్పాదుల దగ్గర సన్యాస దీక్ష స్వీకరించి గౌడపాదుల ఆశీర్వాదాన్ని గ్రహించి భానత పర్యటన చేసి, హిందూజాతిలోని మతమౌఢ్యాన్ని, పిరికితనాన్ని, వితండవాదాన్ని తొలగించడం ప్రారంభించారు. సమాజంలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించేందుకు వారు ఆధ్యాత్మ సిద్ధాంతాన్ని బోధించినారు. సమాజాన్ని సమైక్యపరచడానికి అద్వైత సిద్ధాంతాన్ని పండితుల ముందర ఉంచారు. అహం బ్రహ్మాస్మి, తత్వమసి అనే నినాదాలతో – ప్రజను తట్టిలేపి వారిలో ధైర్య సాహసాలను నింపారు. రాజులకు కర్తవ్య బోధచేసి వారిని దైవీశక్తి సంపన్నులుగా తయారుచేశారు. 'అద్వైతమంటే ఈ ప్రపంచంలో ఉండేది ఒక్కటే ప్రతి వస్తువులో వ్యాపించి ఉన్నది. అదే పరబ్రహ్మం. మనలో ఉన్న ఆత్మపరబ్రహ్మ అంశం. అందువలన మనం దీనులం, హీనులం, చేతకానివాళ్లం కానే కాదు. సాధన చేసి పరమేశ్వరుని దివ్యశక్తిని కూడ సంపాదించవచ్చు' అంటూ ప్రజలను ఉత్సాహపరిచారు. వారు తమ జీవిత కాలంలోని ఒక్క క్షణాన్ని కూడా వృథా చేయలేదు. చివరికి జైనీ,బౌద్ధ వితండవాదులను కూడా జయించి ఆక్రమణకారుల కుతంత్రాల రహస్యాలను బయటపెట్టి అజ్ఞానాన్ని తొలగించి స్వదేశభక్తి, స్వసమాజ ప్రీతి బోధించి సంపూర్ణ సమాజాన్ని సుసంఘటితం చేయగలిగారు. వారు చక్కటి సిద్ధాంత ప్రతిపాదకులే కాదు, చక్కటి సమాజ సంఘటితులు కూడా. తమ బుద్ధి కుశలతో, అహర్నిశ కృషితో స్వల్పకాలంలోనే ఈ సమాజాన్ని ఒక విరాట్ పురుషునివలె నిలబెట్ట గలిగినారు. "కరిష్యే వందనం తవ" అంటూ సమాజ పురుషుడు వారిని అనుసరించాడు. సమాజానికి భగవద్భక్తితోబాటు దైవీశక్తి కూడా అవసరమని భావించిన శంకరాచార్యులు ఈ దేశంలో అనేక భక్తి కేంద్రాలతోబాటు శక్తి పీఠాలను కూడా ఏర్పాటు చేశారు. వాటిలో ముఖ్యమైనవి నాలుగు ఆచార్య పీఠాలు –ఉత్తరాన జ్యోతిర్మఠం, దక్షిణాన శృంగేరి, పూర్వాన గోవర్ధన పీఠం (పురీ), పశ్చిమాన ద్వారకా. దేశాన్ని కాపలా కాసే జాగృత ప్రహరీలుగా పహరాహుషార్ అంటూ ప్రజలను రక్షించే బాధ్యత ఈ పీఠాలతో పాటు, శక్తి పీఠాలలో ఉత్తరాన – వింధ్యాచలదేవి, దక్షిణాన– మహిషాసుర మర్దినీ, పూర్వాన– కాళికాదేవి, పశ్చిమాన– దుర్గా ఒకే విధమైన విగ్రహాలు, ఒకే విధమైన పూజా విధానం వ్యవస్థ ద్వారా మనమంతా ఒకటేననే భావన కల్గిస్తూ సమాజాన్ని శక్తిమంతం చేసే కార్యం ఈ కేంద్రాలు కొనసాగించినవి.

శంకరాచార్యులు ఆనాడు సాధించిన ఈ కార్యం ద్వారా సమాజం తర్వాత జరిగిన అనేక దాడుల నెదుర్కొని 1000 సంవత్సరాల వరకు సుదీర్ఘ సంఘర్షణలను సాగించి ఈనాటికీ తన అస్థిత్వాన్ని కాపాడుకొని నిలబడి ఉద్నది. ఇది వారి తపః ఫలితమే. వారిని ఈ జాతి ఏనాడూ విస్మరించదు.

– కె.కృష్ణాజి, జాగృతి, 27 ఏప్రిల్ 87

ద్వారా ఆయన కోరిక నెరవేరింది. అయితే మొదటి భార్య, కుమారుడిని కుటుంబ సభ్యుల నిరాదరించ సాగారు. ఒకనాడు ఆలయానికి వెళ్లిన ఇతర, అక్కడ కుమారుడి వద్ద తమ పరిస్థితికి విలపించింది. 'అమ్మా! చింతించకు, ఈ సంసారం నిస్సారం. సారమైనది వాసుదేవ నామమే. ఈ ప్రపంచ వాస్తవం కాదు. పొగడ్తలు, అవమానాలకు పట్టింపు లేదు' అంటూ ఆలయంలోని విగ్రహాన్ని చూపగా, చతుర్భుజాలతో గోచరించిన శ్రీమన్నారాయణుడి దర్శించి తన్మయురాలైంది. హరియేసారమని, తక్కినదంతా వ్యర్థమని అనుభవపూర్వకంగా గుర్తించింది. ఐతరేయుడి అనన్య భక్తికి ప్రసన్నుడైన నారాయణుడు, 'నిష్కామభావంతో కర్మను ఆచరిస్తూ, గృహస్థాశ్రమం చేపట్టి కన్నవారికి ఆనందం కలిగించి, భగవత్ ప్రీతి కోసం యజ్ఞాలు చెయ్యి' అని హితువు పలికాడు. కోటి తీర్థం (రామేశ్వరం)లో జరుగుతున్న యజ్ఞానికి వెళ్లు' అని ఆదేశించాడు. భగవ దేశానుసారం యజ్ఞస్థలికి చేరిన ఐతరేయుడి ముఖవర్చస్సు చూచిన రుషులు గౌరవించారు. నారాయణాను గ్రహంతో ఐతరేయుడికి వేదభాగాలు దర్శనం కాగా,వాటిని అక్కడి వారికి వివరించాడు. అందరికి తెలిసిన భాగాలతో పాటు ఇంతకు మునుపు ఎవరూ వినని భాగాలనూ పఠించాడు. నలభయ్ అధ్యాయాలు ఎనిమిది పంచికలుగా, అవి 285 ఖండికలుగా విభజితమయ్యాయ. ఆ రుషి రాసిన 'ఐతరేయ బ్రాహ్మణం రుత్వుజుని కార్య కలాపాలను విశేషంగా చెబుతుంది. రాజసూయ, సోమయాగాలు, చక్రవర్తి మహభిషేకాలు తదితరాలు ఇందులో వర్ణితాలు. కుమారుడి విద్వత్తును గ్రహించిన తండ్రి పశ్చాత్తాపంతో ఆయనలోని విష్ణుభక్తిలోని మహిమకు తలొగ్గి నమస్కరించాడు.

– రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

Do not seek help from anyone. if you cannot help yourself, there is none to help you. Just think of that huge mass of misery, and all caused by this false idea of going to seek for help

సాటివారినెల్ల సాయమడుగునేల
నీకు నీవె దన్ను నిజమెరుంగు
దేహియనుట ఎపుడు దీనత్వమే గదా
వినుడి స్వామి సద్వివేకవాణి॥





బండిరాజుల శంకర్



# సిరియా మరో అఫ్ఘానిస్తాన్‌గా

**పశ్చిమాసియాపై పట్టుకోసం తహతహలాడుతున్న అమెరికా, ఇజ్రాయిల్ ముసుగులో అక్కడ వాలిపోయింది. సిరియా అధ్యక్షుడు బషార్ అల్ అస్సాద్ ప్రభుత్వాన్ని కూలదోసి, ఒకనాడు తామే తీవ్రవాది అంటూ ముద్రవేసి, అతడి తలపై 10 మిలియన్ల బహుమానం ఉంచిన, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ మొలక సంస్థ హయత్ తహ్రీర్ అల్-షామ్ (హెచ్‌టిఎస్) నాయకుడు అబూ మహమ్మద్ అల్- జలోనీ ఆ దేశానికి తనను తాను అధ్యక్షుడిగా ప్రకటించుకున్నా, కిమ్మనకపోవడానికి వెనుక ఉన్న కారణం ఆ దేశాన్ని అంతఃసంక్షోభంలోకి నెట్టడమే అన్నది నిర్వివాదం. కాగా, తమ దృష్టి జిహాద్ మీదకన్నా జాతీయవాదం మీద ఉంటుం దంటూ జలోనీ ప్రకటించడం ద్వారా అమెరికా అజెండాను తాను అనుసరించబోమని చెప్పకనే చెప్పాడు. కాగా, సిరియాకు సంబంధించిన ఈ చదరంగంలో రకరకాల శక్తులు జోక్యాన్ని కలిగి ఉన్నా, గెలుపు ఎవరిదో స్పష్టత రావడానికి సమయం పడుతుంది. కేవలం పదిహేను రోజులలో మొత్తం ఈ పాలనా మార్పిడి జరిగిపోయినప్పటికీ, దానికి విత్తులు మాత్రం అక్టోబర్ ఏడవ తేదీన ఇజ్రాయెల్ దాడితో పడ్డాయని రాజకీయ విశ్లేషకుల భావన.**



ఇజ్రాయెల్‌లో జరుగుతున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై అక్టోబర్ 7, 2023న హమాస్ నాయకుడు సిన్వర్ ప్రారంభించిన దాడితోనే అస్సాద్ కూలదోసేం దుకు శ్రీకారం చుట్టడం జరిగిందని పశ్చిమాసియా వ్యవహారాల నిపుణులు అంటున్నారు. ఈ ఘటనతో ప్రపంచం స్తంభించిపోయింది. ఈ పరిణామాలు ఒక ఏడాది అనంతరం అస్సాద్ ప్రభుత్వ కూల్చివేతకు దారి తీస్తాయని ఆ సమయంలో ఎవరూ ఊహించ లేదు కానీ భౌగోళిక రాజకీయ ఎత్తుగడలు ఇలాగే ఉంటాయన్నది వాస్తవం. అయితే, లెబనాన్ నుంచి ఇజ్రాయెల్‌కు ఉత్తర సరిహద్దుల్లో యుద్ధం ప్రారంభించాలని అస్సాద్‌కు సన్నిహితుడైన హెజ్బొల్లా నేత నస్రల్లా నిర్ణయించి, తప్పులో కాలువేశాడు. ఎందుకంటే, ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్ ప్రతిఘటన కేంద్రం (రెసిస్టెన్స్‌ఆక్సిస్) కీలక నాయకుడైన నస్రల్లాను హతం చేయాలని నిర్ణయిం చడంతో కథ అడ్డం తిరిగింది. దీనితో అస్సాద్ కుడి భుజం విరిగినట్లైంది.

సిరియాలో యుద్ధం ప్రారంభమైన తర్వాత, తన సైన్యం తనకోసం యుద్ధంచేసే స్థితిలో లేదని అస్సాద్‌కు అర్థమైంది. 2011లో అంతర్యుద్ధ నేపథ్యంలో యూరోపియన్ యూనియన్ సహా ఇతర పాశ్చాత్య దేశాలు విధించిన అంతర్జాతీయ ఆర్థిక ఆంక్షలు ప్రతాపం చూపడం ప్రారంభం కావడంతో, అతడు సైనికులకు వేతనాలు చెల్లించే పరిస్థితి కూడా లేకపోయింది. సైన్యంలో ఉన్నవారితో సహా ప్రజల జీవనప్రమాణాలు క్షీణించడం ప్రారంభమైంది. దీనితో నాటి వరకూ సైన్యంలోనూ, నిఘాలోనూ కీలక పాత్ర పోషించిన షియాల్లో ఒక తెగ అయిన అలావీలను కాదని, అస్సాద్ ఇతర షియా గ్రూపులు, ఇరాన్‌పై ఎక్కువ ఆధారపడడంతో దేశంలోని 75శాతమున్న సున్నీ జనాభా అతడికి దూరం కావడం ప్రారంభించిందని, షియా గ్రూపులు, ఇరాన్ తమ ప్రభావాన్ని విస్తరింపచేయడం వారికి నచ్చలేదన్నది నిపుణుల మాట.

ఈలోగా ఇజ్రాయెల్ హిజ్బుల్లాను అణచివేసి, ఆ ప్రాంతంలో ఇరాన్ ప్రభావాన్ని ధ్వంసం చేయాలని నిర్ణయించడంతో, టర్కీ తెరపైకి వచ్చింది. ఒక వ్యూహం ప్రకారం, అస్సాద్ తిరస్కరిస్తాడని తెలిసే కుర్దులకు వ్యతిరేకంగా పోరాడుదామంటూ టర్కీ నాయకత్వం బహిరంగంగానే అస్సాద్‌కు సమాచారం పంపింది. తాము రాజీ ధోరణిలో ఉన్నామే తప్ప డమాస్కస్‌కు వ్యతిరేకంగా పోరాడేం దుకు సిద్ధంగా లేమని అస్సాద్‌ను నమ్మించేందుకు చేసిన ప్రయత్నమది. దీనితో ప్రతిపక్షాలు ఇద్లిబ్లిడ్‌లో దాడులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయంటూ నిఘా వర్గాల సమాచారాన్ని అస్సాద్ విస్మరించారు.

మాస్కోలో తన కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుకలకు అస్సాద్ హాజరైన సమయంలో డిసెంబర్ 2న అలెప్పోపై దాడి ప్రారంభమైంది. హెచ్‌టిఎస్ నేతృత్వంలోని సిరియా సాయుధ దళాలు అలెప్పోపై దాడి చేసేందుకు టర్కీ వారిని సిద్ధం చేసిందన్నది భౌగోళిక రాజకీయ విశ్లేషకుల భావన. సిరియాలోని రెండవ అతిపెద్ద నగరంపై సాయుధ దళాలు తేలికగా పట్టు సాధించడం ఆశ్చర్యం.

**అది అంత తేలిక ఎలా అయింది?**

సిరియా సైన్యంలో అధికార వర్గం జీతం నెలకు 30 అమెరికన్ డాలర్లట. నిర్బంధన సైనిక సేవలో ఉన్నవారి పరిస్థితి మరీ అధమం, వారి వేతనం 10 డాలర్లు. తమ వేతనాలను వసూలు చేసుకుని, కుటుంబాన్ని నడిపేందుకు వీలుగా తమ దిగువ సిబ్బంది ఇంట్లో ఉండి పని చేసేందుకు సీనియర్ అధికారులు అనుమతించారు. దీనితో, సైన్యం అంతర్గతంగా బలహీనపడి, కొద్దిమంది మాత్రమే పోరాడేందుకు మిగిలారు. ఇక అలెప్పోలో స్థావరం కలిగి ఉన్న హెజ్బొల్లా సైనికులు లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల నుంచి కాపాడుకునేందుకు అక్కడ తమవారికి సహాయం చేయడంలో మునిగి ఉన్నారు. ఇరాన్, ఇరాక్ తిరుగుబాటు గ్రూపులు 2017 నుంచే తిరుగుముఖం పట్టాయి. అందుకే, డిసెంబర్ 2వ తేదీన దాడి జరిగినప్పుడు అలెప్పో నగరాన్ని కాపాడేందుకు సైనికులే లేకుండా పోయారు. టర్కీ తనతో చర్చలు నిర్వహిస్తుందనే నమ్మకంతో అస్సాద్ కొంత అలసత్వం వహించాడు. కాగా, ఇదంతా ఒక ప్రణాళికలో భాగమని ఊహించకుండా, టర్కీ ఉద్దేశ్యాలను సరిగా అంచనా వేయకపోవడం అస్సాద్ చేసిన పొరపాటని నిపుణుల భావన. ఈ క్రమంలో పుటిన్‌ను సాయం చేయవలసిందిగా అస్సాద్ కోరాడని, అయితే సిరియా సైన్యమే నిబద్ధతతో



# ...మారుతుందా?

లేని సమయంలో ఉక్రెయిన్ యుద్ధం నుంచి కొంత సేనలను మినహాయించి అక్కడకు పంపడానికి పుతిన్ ఇష్టపడలేదనే వార్తలు వచ్చాయి. దమాస్కస్‌లో ఉన్న ఇరాన్ విదేశాంగ మంత్రి నుంచి కూడా అదే సమాధానం వచ్చింది. తర్వాత తిరుగుబాటు సేనలు రాత్రి వేళలోనే కీలక నగరాలైన హమా, హోమ్‌పై దాడి చేసి తమ పట్టు సాధించాయి. దీనితో అస్సాద్‌కు దేశం విడిచి రష్యా పారిపోవడం తప్ప మరొక మార్గం లేకపోయింది.

**సిరియా సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు**

అటు అస్సాద్ దేశాన్ని విడిచిపారిపోవడం ఏమిటి, ఇటు సిరియాలో వ్యూహాత్మక సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెలీ వైమానిక దళం దాడులు ప్రారంభించింది. అరాచక శక్తుల చేతుల్లో ఆయుధాలు పడకుండా ఉండేందుకే ఈ దాడులు చేస్తున్నట్టు ఇజ్రాయెల్ తన పనిని సమర్ధించుకుంటోంది. దీనితో పాటుగా, యోమ్ కిప్పర యుద్ధానంతరం ఇరు దేశాలకూ మధ్య బఫర్ జోన్‌గా గోలన్ హైట్స్‌ను చేస్తూ 1974లో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి, అక్కడ తన సేనలను ప్రవేశపెట్టింది. ఇది కేవలం భద్రతా కారణాలతో తీసుకున్న తాత్కాలిక చర్య అంటూ సిరియా విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ సమర్ధించుకున్నారు. మరొకవైపు నుంచి మధ్య సిరియాలో గల ఇస్లామిక్ స్టేట్ లక్ష్యాలపై అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా దాడులు ప్రారంభించి, ఐఎస్ఐఎస్ కమాండర్లు, కార్యకర్తలు, శిబిరాలు సహా దాదాపు 75 స్థావరాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించుకుంది. అస్సాద్ పదవీచ్యుతుడు అయిన తర్వాత ఇక్కడ ఇస్లామిక్ శక్తులు విజృంభించకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నట్టు అమెరికా సమర్ధించుకుంది. సిరియాపై వైమానిక దాడులలో టర్కీ కూడా జోక్యం చేసుకుని, తమకు ఏ దేశ భూభాగాన్నీ అక్రమించుకునే ఉద్దేశ్యం లేదని, కేవలం ఉగ్రవాద దాడుల నుంచి తమ దేశాన్ని కాపాడుకునేందుకు మాత్రమే ఈ దాడులు చేశామని ప్రకటించుకుంది.

**సిరియాలో ప్రభుత్వ మార్పుతో భారత్‌పై ప్రభావం?**

భారత్, సిరియాల మధ్య సన్నిహిత సంబంధాలు చాలాకాలంగా కొనసాగుతున్నాయి. అస్సాద్‌ను పాలస్తీనా స్టేట్ విషయం, గోలన్ హైట్స్ వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ వేదికలపై భారత్ సమర్ధించగా, మరోవైపు అస్సాద్ కశ్మీర్ అంశంలో భారత్‌ను సమర్ధిస్తూ వచ్చాడు. సిరియా తిరిగి అరబ్ లీగ్‌లో చేరిన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలను భారత్ పునరుద్ధరించడమే కాదు, కొవిడ్ మహమ్మారి కాలంలో మానవతాకారణాలతో సిరియాపై ఆంక్షలను సడలించాలని కోరింది. కాగా, సిరియాలో ప్రభుత్వ మార్పుతో భారత్–గల్ఫ్–సూయెజ్ కెనాల్–మెడిటరేనియన్/ లెవాంత్– యూరోప్ కారిడార్ అభివృద్ధిలో భారత్ పెట్టుబడులు నిలిచిపోవచ్చని కొందరు విశ్లేషకుల భావన. ఇందులో సిరియా కీలక వాటాదారుగా ఉండవలసింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూలంగా ఉంటే పశ్చిమాసియా రాజ్యాల్లోకి భారత్ తన ఆర్థిక సంబంధాలను విస్తరించేందుకు అవకాశం కలిగి ఉండేదని వారి భావన.

భారత్ పెట్టుబడులు సిరియాలో భారీగా అనిపించకపోవచ్చు కానీ, కీలక రంగాల్లో ఉన్నాయి. పలు థర్మల్ విద్యుత్ కేంద్రాల విస్తరణకు 240 మిలియన్ డాలర్ల లైన్ ఆఫ్ క్రెడిట్, స్టీల్‌ప్లాంట్ల ఆధునీకరణ, జౌళి ఎగుమతులు నిలిచిపోయిన నేపథ్యంలో కొంతకాలం ఈ భావనకు రావడం సహజమే అని వారంటున్నారు. అలాగే, సిరియా విద్యార్థులు భారత్‌లో చదువుకునేందుకు స్కాలర్‌షిప్ లను, 2023లో సంభవించిన తీవ్ర భూకంపం సందర్భంగా ఆపరేషన్ దోస్త్‌లో భాగంగా మానవతా సాయం వంటి తోడ్పాటును భారత్ అందించింది. 2020–2023 మధ్య కాలంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 100 మిలియన్ డాలర్ల మేరకు ఉండగా, అది 2024లో 80 మిలియన్లకు క్షీణించింది.

సిరియాలో 2011లో చోటు చేసుకున్న అంతర్యుద్ధ సమయంలో అరబ్ లీగ్ సిరియా సభ్యత్వాన్ని సస్పెండ్ చేసిన కాలంలో తమ రాయబార కార్యాలయాన్ని ఉపసంహరించడం కానీ మూయడం కానీ చేయమన్న భారత్ ఇచ్చిన హామీ వారికి మరింత అపురూపంగా కనిపించింది. వాస్తవానికి సంక్షోభ నివారణకు సిరియా నేతృత్వంలో సమ్మిళిత రాజకీయ ప్రక్రియలను, సైనికేతర పరిష్కారాన్ని భారత్ ప్రతిపాదించింది. ఇప్పుడు బషార్ అల్ అస్సాద్ పదవీచ్యుతుడు కావడం అన్నది ఆ ప్రాంతంలో భారత్ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలకు గంభీరమైన సవాళ్లను విసురుతోంది. ముఖ్యంగా, హెచ్‌టిఎస్ దమాస్కస్‌పై పట్టు సాధించడం వల్ల ఐఎస్ఐఎస్ (దాయిష్), అల్‌ఖైదాతో గల చిన్న ఫ్యాక్షన్లు పునరుజ్జీవనం అయ్యే అవకాశం ఉందంటూ భారత్ విదేశాంగ కార్యదర్శి వ్యక్తం చేసిన ఆందోళనలో నిజం లేకపోలేదు.

కాగా, అక్కడ చోటు చేసుకుంటున్న పరిణామాల ఆధారంగా స్థానిక, ప్రాంతీయ భాగస్వాములతో కలిసి భారత్ తన ప్రయోజనాలను కాపాడుకునే ప్రయత్నం చేయవచ్చున్నది విశ్లేషకుల అంచనా. ప్రధానంగా, సిరియా నేతృత్వంలో శాంతి ప్రక్రియ ఉత్తమ ప్రత్యామ్నాయంగా కనిపించినప్పటికీ, అక్కడ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో ఏదైనా నిర్దిష్టంగా చెప్పడం కష్టమని పశ్చిమాసియా అధ్యయన వేత్తలు అంటున్నారు. ముఖ్యంగా, సిరియాకు 60 శాతం ఆదాయాన్ని, 15శాతం ఎగుమతులను కలిగిన ముడి చమురు గనులు అభివృద్ధి లేకుండా పడి ఉన్న నేపథ్యంలో ఇరాక్‌లో కార్యకలాపాలు సాగిస్తున్న అమెరికన్ కార్పొరేట్ సంస్థలు ఇక్కడ దిగిపోయే అవకాశం కనిపిస్తోంది.

ఇదిలా ఉండగా, హెచ్‌టిఎస్ రష్యా, ఇజ్రాయెల్, జోర్డాన్, లెబెనాన్‌లతో వెనుక దారి నుంచి చర్చలు ప్రారంభించి, ప్రాంతీయ చర్చలకు తాము సిద్ధమనే సంకేతాను ఇస్తున్నట్టుగా వార్తలు వస్తున్నాయి. అయితే, భారత్‌తో దాని వైఖరి ఎలా ఉండనుందనే విషయం స్పష్టం కాలేదు. సిరియా ప్రస్తుతం తీవ్రమైన, నాటకీయ పరివర్తనకు లోనవుతోంది. ఇక్కడ అధికార గతిశీలత నిర్దిష్టంగా లేని నేపథ్యంలో, వారితో అధికారిక దౌత్యపరమైన చర్చలను ఆచితూచి చేయాల్సి ఉంటుందని వారు అంటున్నారు. ఈ ప్రాంతంలో ఇరాన్, టర్కీ, రష్యా కీలక భాగస్వాములు అయిన నేపథ్యంలో అందరితో సానుకూల సంబంధాలను కలిగి ఉండడం ద్వారానే న్యూఢిల్లీ పురోగతిని సాధించవచ్చు.

ఒకవేళ సిరియా ఆఫ్ఘన్ల బాటలో నడిచినా, భారత్‌కు తాలిబన్లతో ఎలా వ్యవహరించాలో అనుభవం ఉంది. అయితే, జలోనీ తానేమీ అతివాద ఇస్లామిజాన్ని దేశంపై రుద్దబోనంటూ ప్రకటనలు చేస్తున్న క్రమంలో అతడు దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటాడని ఆశించవచ్చు. అయితే, హెచ్‌టిఎస్ రాజకీయ జిహాదీలు. వారు కార్యసాధక, ఆచరణాత్మకమైన వారే తప్ప సలాఫీ జిహాదీల సిద్ధాంతాన్ని పట్టుకు వేళ్లాడరు. ఏమైనా, జాగ్రత్తగా ఉండక తప్పదని నిపుణులు చేస్తున్న సూచన పరిగణనలోకి తీసుకోవలసిందే.

– జాగృతి డెస్క్

కల్కి జన్మిస్తాడని విశ్వసించే హరిహర మందిరంపై జామా మసీదును నిర్మించారన్న వాదనతో పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది విష్ణుశంకర్ జైన్ వాదనల మేరకు అక్కడ సర్వే చేసి నిజాలు తెలుసుకునేందుకు కోర్టు అనుమతి ఇవ్వడంతో ఈ ఏడాది నవంబర్ 19, 21, 24న అక్కడ కోర్టు పర్యవేక్షణలో పురావస్తు శాఖ సర్వే జరిగింది. ఇక, నవంబర్ 23న మసీదులో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా చేసిన రెచ్చగొట్టే ఉపన్యాసాలతో ఉద్రిక్తతలు నెలకొని, పరిస్థితి దిగజారింది. దీనితో అక్కడ జరిగిన హింసలో నలుగురు మరణించారు. ఈ క్రమంలోనే, అక్కడి ఆలయాన్ని కూలగొట్టి మసీదు నిర్మించినట్టు బాబర్‌నామా వంటి చారిత్రిక దస్తావేజులు కూడా ప్రస్తావించిన విషయం ముఖ్యమంత్రి యోగి గుర్తు చేయడం గమనార్హం. అలాగే, కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు అది ఎలా జరిగిందో వివరిస్తూ, 1947 నుంచి 209మంది మత ఘర్షణల ఘటనల్లో మరణించారంటూ పేర్కొనడం గమనార్హం.

**1947 నుంచే మతకల్లోలాల సంస్కృతి**

విభజన సమయం నుంచే సంభాల్ అట్టుడకడం ప్రారంభమైందని, 1947లో ఒక హిందువును మత విద్వేషంతో హతం చేయగా, 1948లో ఆరుగురిని చంపి వేశారని వాస్తవాన్ని యోగి లెక్కలు చెప్పారు. ఇక 1958 నుంచి 1962 మధ్యలో అనేక మత కల్లోలాలు చోటు చేసుకున్నాయని, 1976లో జరిగిన ఘర్షణలలో ఐదుగురు వ్యక్తులు మరణించగా, 1978లో జరిగిన అల్లర్లలో 184మంది హిందువులను సజీవ దహనం చేయడంతో కొన్ని నెలల పాటు ఆ ప్రాంతంలో కర్ఫ్యూ కొనసాగిన విషయాన్ని యోగి గుర్తు చేశారు. అయితే, ఈ మత విద్వేషాలు ఆగలేదని, ఖగ్గుసరాయ్‌ను శాశ్వతంగా వదిలి, ప్రాణాలను దక్కించుకునేందుకు పారిపోయాయి.

**రాజకీయ ప్రాబల్యం కోసమే అల్లర్లు?**

ఈ అల్లర్లకు మూల కారణం ముస్లింలీగ్ నాయకుడు మంజర్ షఫీ రాజకీయ ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికేనని తెలుస్తోంది. 1977లో జరిగిన ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన షఫీ, తన రాజకీయ పరపతిని, పట్టును తిరిగి సాధించుకునేందుకే ఈ అల్లర్లను ప్రారంభించాడనే వాదన ఉంది. 1978, మార్చి 29న స్థానిక ఎస్‌డిఎం కార్యాలయాన్ని షఫీ సందర్శించిన తర్వాతే ఈ అల్లర్లు ప్రారంభమయ్యాయి. అతడి డిమాండ్లను నెరవేర్చకపోవడంతో, షఫీ స్థానిక మార్కెట్‌ను మూసివేయించేందుకు ప్రయత్నించాడు. అయితే, అటు పోలీసులు, ఇటు హిందూ దుకాణదారులు

"పాకిస్తాన్, బాంగ్లాదేశ్ వారి ఫిక్సడ్ డిపాజిట్లు. అవి ఇస్లామిక్ రాజ్యాలు కనుక ఎవరూ అవి మావంటూ డిమాండ్ చేయలేరు. భారతదేశం జాయింట్ అకౌంట్, కనుక ఎంతగా దోచుకోవాలను కుంటే అంతగా దోచుకోవచ్చు," అంటూ బెంగాలీ రచయిత శివ ప్రసాద్ రాయ్ రాసిన మాటలను దేశంలోని ఇస్లామిక్ అతివాదులు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ రుజువు చేస్తూనే ఉన్నారు. దేశంలో వక్ఫ్ పేరుతో, మసీదుల పేరుతో, ఆఖరుకు విద్యుత్ చోరీతో ఇస్లామి స్టులు దేశాన్ని ఆక్రమిస్తున్న తీరుకు బ్రేక్ వేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో హింస పెచ్చరిల్లుతున్నది. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో గల ఆలయాలు, మందిరాలు తమవంటూ నిన్న కాక మొన్న పుట్టిన మతస్థులు తమ హక్కును ప్రకటించడమే కాదు, వారి నిజాన్ని బయట పెట్టేందుకు ఎవరు యత్నించినా, వారిని బెదిరించడం, ఆ ప్రదేశంలో హింసను రెచ్చగొట్టడం చేస్తున్నారు. ఇటీవలి కాలం వరకూ మతకల్లోలాకు ప్రసిద్ధి చెందిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో కల్కి మందిరాన్ని తిరిగి దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం సందర్భంలో కూడా అదే జరిగింది.



# కశ్మీర్ తరహా

శ్రీ మహావిష్ణువు పదవ అవతారమైన కల్కి అవతరించేది సంభాల్‌లోనేని పేర్కొన్నాయి. అయినప్పటికీ అక్కడ పట్టు ముస్లింలదే కావడం గమనార్హం.

**క్షీణించిన హిందూ జనాభా శాతం**

ఈ ప్రాంతంలో మెజార్టీ జనాభాగా ఉన్న ముస్లింలే హింసకు పాల్పడుతున్నా, వారు మాత్రం మైనార్టీల ముసుగులో దాక్కోవడం, మేధావులు ఆ కథనాన్నే ప్రచారం చేయడమే విషాదకరం. అయితే, భారత్ స్వాతంత్ర్యం సాధించి, విభజన జరిగిన సమయంలో సంభాల్ జనాభాలో 45శాతం మంది హిందువులు ఉండగా, ముస్లింల శాతం 55గా ఉంది. కాలక్రమంలో ఈ ప్రాంతంలో హిందూ జనాభా 15-20 శాతానికి పడిపోగా, ప్రస్తుత ముస్లిం జనాభా 80-85 శాతంగా ఉందంటే, అక్కడ ఏం జరిగిందో, జరుగుతోందో మనం ఊహించవచ్చు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక ప్రైవేటు 1980ల్లో కూడా రాజుకుని మరిన్ని జీవితాలను బలి తీసుకుందని ఆయన అన్నారు. 1980లో ఒకరిని హత్య చేయగా, 1982లో మరొకరిని, 1986లో నలుగురిని మతోన్మాదంతో ఇస్లామిస్టు అతివాదులు హతం చేశారు. అయినప్పటికీ, హింస అక్కడితో ఆగలేదు, 1990-1992 మధ్య హింస కొనసాగి ఐదుగురి ప్రాణాలను బలి తీసుకోగా, 1996లో ఇద్దరిని బలికొంది. వీటన్నింటిలోనూ 1978లో జరిగిన అల్లర్లు అత్యంత దారుణమైనవి, కశ్మీర్ తరహాలో అక్కడి నుంచి హిందువులు పలాయనమయ్యేందుకు కారణమయ్యాయి. కాగా, తాజా పరిణామాల మధ్య సంభాల్ పొరుగున ఉన్న ఖగ్గుసరాయ్‌లో హఠాత్తుగా అదృశ్యమైన ఆలయం, ఇటీవలే బయటపడడం ఒక విచిత్రం. సంభాల్ చరిత్రలోనే అత్యంత దారుణమైన మతకల్లోలాల అనంతరం దాదాపు 100 హిందూ కుటుంబాలు ప్రతిఘటించడంతో ఘర్షణ ప్రారంభమైంది. ఈ గొడవ తీవ్రతరం కావడంతో అతడి మద్దతుదారులు పోలీసులతో ఘర్షణ పడి, షఫీ మరణించాడనే వదంతిని వ్యాప్తి చేశారుట. దీనితో భారీ హింస ప్రారంభమైంది, ముఖ్యంగా దీపసరాయ్‌లోని హిందువులను లక్ష్యంగా చేసుకుని హింస జరిగింది.

**ఇంతకీ 1978లో ఏం జరిగింది?**

నాటి మీడియా కథనాల ప్రకారం 29 మార్చి 1978న హోలీ వేడుకల అనంతరం ఈ అల్లర్లు ప్రారంభమయ్యాయి. ఒక ముస్లిం రాజకీయ నాయకుడి అసహనం కారణంగా జరిగి, దాదాపు 184 జీవితాలను బలిగొన్నాయి. దీనితో ఈ ప్రాంతంలో నెలకు పైగా కర్ఫ్యూను విధించారు. మత ఘర్షణల సమయంలో సంభాల్‌లో ప్రముఖ వ్యాపారవేత్త అయిన బన్వరీలాల్ గోయల్ హత్య చేశారు. అదే ఘర్షణలలో ఒక హిందూ ఉపాధ్యాయుడి కుమార్తెను,



# లోనే సంభాల్ అల్లర్లు?

భార్యను ఎత్తుకువెళ్లి, హిందువులకు వ్యతిరేకంగా ఈ అల్లర్లను, హింసను రెచ్చగొట్టడంలో కీలకపాత్ర పోషించిన మంజర్ షఫీ అనే ధూర్తుడే అత్యంత దారుణంగా అత్యాచారం చేశాడు. హిందువులు ఉపాధ్యాయుడి భార్యను అనంతరం కాపాడారు. ఈ ఘటనల అనంతరమే ఆ హిందూ అధ్యాపకుడి కుటుంబం, తదనంతర కాలంలో బన్వరీలాల్ గోయల్ కుటుంబం సంభాల్‌ను శాశ్వతంగా వీడిపోయారు.

**హిందువుల సజీవ దహనం**

మత ఘర్షణలు ప్రారంభం కాగానే, అనేకమంది హిందూ దుకాణదారులను తన బావమరిది మురారీ లాల్ ఇంట్లో దాక్కోవలసిందిగా బన్వరీలాల్ కోరాడు. అయితే, ఈ విషయాన్ని ముస్లిం దుకాణదారులు అల్లరిమూకల చెవిన వేశారు. దానితో మతోన్మాదంతో ఊగిపోతున్న ఇస్లామిక్ అల్లరి మూకలు ట్రాక్టర్‌ను ఉపయోగించి మురారీలాల్ ఇంటి గేట్లను విరగొట్టి లోపలికి ప్రవేశించి 24మంది హిందువులను దారుణంగా హత్య చేశారు. చెరుకు గడల పిప్పిని, టైర్లను వారి చుట్టూ ఉంచి, నిప్పు అంటించారు. పరిస్థితి ఎంత ఉద్రిక్తంగా మారిందంటే, అనేకమంది హిందువులు బ్రిజ్‌ఘాట్‌లో తమ కుటుంబ సభ్యులకు దిష్టిబొమ్మలను తయారు చేసి సంకేతాత్మకంగా వాటికి అంత్యక్రియలు చేయవలసి వచ్చింది.

ఈ అల్లర్ల చరిత్ర గురించి తెలిసిన అక్కడి చరిత్రకారుడు సంజయ్ శంకధర్ చెప్పిన మాటలను దైనిక్ భాస్కర్ వంటి పత్రికలు తమ వార్తల్లో ప్రస్తావించాయి. ఈ అల్లర్ల కారణంగా అభద్రతకు గురైన అనేక హిందూ కుటుంబాలు ఆ ప్రాంతాన్ని వదిలివెళ్లిపోయాయని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ 1978 మధ్య హిందూ జనాభా పదిశాతం పడిపోయి 35 శాతంగా ఉండగా, ఈ అల్లర్ల అనంతరం వారి జనాభా శాతం 20 శాతానికి పడిపోయింది. 1978 అల్లర్లు సంభాల్ చరిత్రలో ఒక కీలక మలుపుగా మారి, గతంలో ఎన్నడూ లేనంతగా హిందువులు ఆ ప్రాంతాన్ని వదిలిపోయేలా చేశాయి.

**సాక్ష్యం చెప్పకుండా బెదిరింపులు**

ఈ హత్యాకాండకు పాల్పడిన ఏడుగురు దోషులను వారి బారి నుంచి తప్పించుకున్న ఇద్దరు హిందువులు గుర్తించారు. కానీ, వీరితో పాటుగా ఇతర సాక్షులను కూడా ఎంతగా ఒత్తిడి చేశారంటే, ఈ నిందితుల్లో ఒకడు బన్వరిలాల్ కుమారిడి వ్యాపార భాగస్వామి తమ్ముడిని కాల్చి చంపి, తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు ఎవరు ప్రయత్నించినా, అతడికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించాడు. దానితో అతడిపై అసలు ఏ కేసూ నమోదు కాలేదు. అక్కడ ఉన్న బన్వర్‌లాల్ కుటుంబం వంటి హిందువులపై 90వ దశకం మొదట్లో మాజీ సమాజ్‌వాది ఎంపీ ఒత్తిడి తేవడంతో వారు సంభాల్‌ను శాశ్వతంగా వదిలిపోయారట. ఏమైనా, కాంగ్రెస్, తదనంతరం వచ్చిన ప్రభుత్వాల సాయంతో అతివాద ముస్లింలు ఈ ప్రాంతంపై పట్టు సాధించి, హిందువుల గొంతులు నొక్కాయన్నది వాస్తవం.

**1978 అల్లర్ల కేసును తిరిగి తెరిచేందుకు యోగి నిర్ణయం**

ఈ అల్లర్లకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన మూడిటితో సహా 169 ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయి. అయినప్పటికీ నేటి వరకూ ఎవరికీ శిక్ష పడలేదు. దీనితో,1978 మతకల్లోలాల కేసును తిరిగి తెరవాలని యుపి ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో ప్రకటించడంతో అక్కడి ఇస్లామిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ మేరకు సంభాల్ జిల్లా యంత్రాంగాన్ని ఆ హింసకు సంబంధించి నమోదు అయిన కేసుల ఫైళ్లు అన్నింటినీ అప్పచెప్పవల సిందిగా ఆదేశాలు కూడా జారీ చేసి, ఈ కేసులను దర్యాప్తు చేయడంలో, నింది తులకు వ్యతిరేకంగా ఆధారాలను సేకరించడంలో ఏమైనా అవకతవకలు జరిగాయేమోనని పరిశీలిస్తున్నారు. కోర్టు కేసులు ఏ దశలో ఉన్నాయి, సాక్షులు చెప్పిన సాక్ష్యాలు, వారెంట్ల జారీ సహా పలు అంశాలను ఉన్నతాధికారులు పరిశీలి స్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఒకవేళ, కేసులు తిరిగి ప్రారంభమైతే, బాధితులకు న్యాయం జరగడం తథ్యం.

**బయటపడిన శివ హనుమాన్ మందిరం**

1978లో అల్లర్ల అనంతరం ముస్లింలు అక్రమించుకున్న వాటిలో హిం దువుల ఆస్తులే కాదు, ఆలయాలు కూడా ఉన్నాయి. అక్రమ కబ్జాలను తొలిగించా లంటూ యోగి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సంభాల్‌లో ఆ పని ప్రారంభించిన నేపథ్యంలో ప్రాచీన శివ-హనుమాన్ ఆలయం బయట పడింది. దీనిని శుభ్రం చేసి డిసెంబర్ 20న తిరిగి తెరిచి, పూజలు ప్రారంభించారు. కాగా, ముస్లిం అతివాదుల భయానికి అక్కడ పూజలు చేసే బ్రాహ్మణులందరూ పారిపోవడంతో ప్రస్తుతం వేరే ప్రాంతం నుంచి పూజారిని పిలిపించవలసి వచ్చిం దంటే, పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ ఆలయం బయటపడినంత అనంతరం వారణాసి సహా పలు ప్రదేశాలలో ముస్లింలు నివసించే ప్రాంతాల్లో హిందూ ఆలయాలు బయటపడినట్టు వార్తలు వస్తున్నాయి.

**రాష్ట్రాన్ని దోచుకుతింటున్న సంభాల్ ముస్లింలు**

ఇదే సమయంలో షాహీ జామా మసీదు ప్రాంతంలో కబ్జాలకు వ్యతిరేక ఆపరేషన్‌ను నిర్వహించడం గమనార్హం. ఈ సందర్భంగా, మసీదు విస్తృతంగా విద్యుత్తును చోరీకి పాల్పడుతుండటాన్ని అధికారులు గమనించారు. దాదాపుగా 15 నుంచి 20 ఇళ్లలో ముఖ్యంగా స్థానిక సమాజ్‌వాదీ ఎంపీ బర్క్ నివాసం సహా, మసీదులలో ఇదే తంతును గుర్తించారు. ఒక మసీదులోనే 59 ఫ్యాన్లు, ఒక ఫ్రిడ్జి, వాషింగ్ మెషిను, దాదాపు 30 లైట్ పాయింట్లను గమనించామని, ఇవన్నీ విద్యుత్ మీటర్‌ను బంద్ చేసి నడుపుతుండడంతో, సునిశితంగా తనిఖీ చేస్తున్నా మని జిల్లా కలెక్టరు చెప్పడంతో అక్కడి ముస్లింలు రాష్ట్రాన్ని ఎలా దోచుకు తింటున్నారో బయటపడింది. స్థానిక ఎంపీ జియా వుర్ రెహ్మాన్ బర్క్ ఇంట్లో కూడా అధికారులు అక్రమ కనెక్షనని నిర్ధారించి విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో పాటు రూ.1.19 కోట్ల జరిమాన విధించారు ఈ అంశాన్ని సమాజ్ వాది పార్టీ రాజకీయం చేయడం విషాదకరం.

– జాగృతి డెస్క్



# పుస్తకం 'మస్తక'

కొత్త సంవత్సరం..2025. మనలో వినూత్నంగా ఇంకెన్నో ఆశలు. ఆలోచన ఆచరణగా మారితే, జీవితం వర్ధిల్లుతుంది. శాంతి, సంతోషం దరిచేరి సహజసిద్ధంగానే నూతన విజయాలను అందిస్తాయి. అనుభవాలే మనకు అనేకానేక పాఠాలు నేర్పి, బహుజాగ్రత్తగా ముందుకు నడిపిస్తుంటాయి. వీటన్నింటినీ సొంతం చేయించే వ్యవస్థ ఒకటుంది. గ్రంథాలయం, పుస్తకశాల. పుస్తకం అనగానే ఆ ప్రదర్శన మనముందుకొస్తుంది. తెలుగునాట హైదరాబాద్, విజయవాడల్లో ప్రధానంగా పుస్తక ప్రదర్శనలు వర్ధిల్లుతున్నాయి. వారోత్సవాలు, మాసోత్సవాలు, వార్షిక ఉత్సవాలు. పేర్లు ఏవైనా, ఆ అన్నీ అక్షర దీపాలు. వాటిని సదా వెలిగించి ఉంచే బాధ్యతను కొంతమందే వహిస్తూ వస్తున్నారు. గ్రంథాలయ నిర్వహణ విధులు నిర్వర్తిస్తూ, తమవంతు సేవలను అందిస్తూనే ఉన్నారు. వందలు, వేలు, ఆ మాటకొస్తే లక్ష సంఖ్యను ఏనాడో దాటిన చిన్నా పెద్దా గ్రంథాలన్నింటినీ పదిలంగా చూసుకోవడం అంటే మాటలా? మాటలతో కాదు – చేతలతో తమ ఆసక్తిని పరివ్యాప్తం చేస్తున్న ప్రతిష్ఠాత్మక పుస్తకాలయ బాధ్యురాలు...అందునా ఒక సాధారణ మహిళ సాగిస్తున్న కర్తవ్యం అసాధారణం. పూర్వాపరాల్లోకి వెళ్దాం పదండి.



నలజాల సుభాషిణి

అన్నమయ్య గ్రంథాలయం. తిరుమల – తిరుపతి దేవస్థానం అనుబంధ సంస్థ గుంటూరులోని ఈ గ్రంథాలయం. సంస్థాపకులు లంకా సూర్యనారాయణ. నలజాల సుభాషిణి ఆ పుస్తకాలయ సహాయ నిర్వాహకురాలు. స్థాపకుల, పర్యవేక్షక ప్రతినిధుల నిత్యనిరంతర సూచనలు అనుసరించి, రోజువారీ విధులను నిబద్ధతతో నిర్వహిస్తుండటం వల్లనే... అక్కడా రమారమి లక్షా నలభై ఆరువేల పుస్తకాలు కొలువు తీరాయి. ఆ నగరంలోని బృందావన్ గార్డెన్స్ ప్రాంతాన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చొరవతో రూపుదిద్దుకున్న గ్రంథాలయానికి రజతోత్సవ శుభ సందర్భం. విశేషించి ఈ ధార్మిక విజ్ఞాన ప్రాంగణం ఎంతెంతో ఆదర్శప్రాయంగా భాసిస్తోంది.

గ్రంథాలయ మహోద్యమ సారథిగా పేరు ప్రఖ్యాతలున్న వెలగా వెంకటప్పయ్య ప్రప్రథమంగా ఈ అన్నమయ్య ఆధ్యాత్మిక పుస్తకాలయానికి వనరులు అందించారు. విస్తృత సంఖ్యలో ఉన్న తన పుస్తకాలెన్నింటినో నిండు మనసుతో సమర్పించారు. ఆయన వెలయించిన ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ/శాస్త్రీయ వాఙ్మయ/గ్రంథ సూచికలు ఇప్పటికీ కరదీపికలు. గుంటూరులోని ఒక వీధికి 'వెలగా' పేరు పెట్టడం, ఆయన లైబ్రరీ సైన్స్‌పై రచించినవి వాషింగ్టన్‌లోని ప్రపంచ గ్రంథాలయంలో చోటు చేసుకోవడం సూర్యనారాయణ, సుభాషిణిలను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఆ స్ఫూర్తితోనే తన దగ్గరున్న వేలకొద్దీ పుస్తకాలన్నింటినీ 'అన్నమయ్య'కు అర్పించారు సూర్యనారాయణ. ఇన్ని విలక్షణతలున్న సంస్థలో సంరక్షక విధులు వహించడమన్నది తనకు మహాభాగ్య మంటున్నారు సుభాషిణి.

తెలుగుతోపాటు ఆంగ్ల, సంస్కృత, తమిళ, కన్నడ, హిందీ భాషల పుస్తకాలెన్నో ఉన్నాయక్కడ. రామాయణ, భారత, భాగవత, భగవద్గీత సంబంధిత గ్రంథాలు వందలాదిగా ఉండటంతో వాటన్నింటినీ వర్గీకరించి అందరికీ అందుబాటులో ఉంచుతున్నారు. భారతీయ పత్రికకు ప్రోత్సాహం అందిస్తున్న వితరణశీలి కొండబోలు బసవపున్నయ్య ఈ గ్రంథాలయానికి సేవా సహాయాలతో ముందుకు రావడం సుభాషిణికి దీప్తిని ప్రసాదించింది. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, పురాణాలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, వ్యాకరణ గ్రంథాలు, శ్లోకాలు, పద్యాలు, శతకాలు, కథలు, కవితలు, గేయాలు, రూపకాలు, నాటికలు, నాటకాలు, వ్యాసాలు, నవలలు, కళలు, సంప్రదాయాలు, సంకలనాలు, ప్రత్యేక సంచికలు, ఇంకా ఎన్నెన్నో....

అంశాలవారీ వర్గీకరణ, చక్కని నిర్వహణ కారణంగా కీర్తి, సేవా పురస్కృతులు అన్నమయ్య గ్రంథాలయాన్ని వరించి వచ్చాయి. 'నడిచే గ్రంథాలయం'గా పేరున్న సూర్యనారాయణ ప్రభుత్వ అధికారిగా ఉద్యోగ విరమణ కాగానే గ్రంథాలయ నిర్వహణకు పూర్తి సమయం కేటాయించడం...ఆమెకు అనంత ఉత్సాహ ప్రోత్సాహాలనిచ్చింది. పుస్తకపఠనం, వాటి సంరక్షణం, ప్రాచుర్య కల్పనం ఒక అలవాటుగా మారినపుడే దేశమంతటా అక్షర కిరణాలు ప్రసరిస్తాయన్నది తన నిశ్చితాభిప్రాయం.

పత్రికలు చదవడం, వాటిలోని కీలక అంశాలను భద్రపరచుకోవడం బాల్యం నుంచే అలవాటు కావాలంటారు సుభాషిణి. సూర్యనారాయణ అలా పదిలపరచుకున్న పేపర్ కటింగ్స్ అసంఖ్యాకమని చెప్తున్నపుడు ఆమె కళ్లు మిలమిల మెరిశాయి. తనది కూడా ఎంతో పుస్తక ప్రియత్వం. గుంటూరు జిల్లా నాగులపాడుకు చెందిన ఆమె పెదనందిపాడు కళాశాలలో పట్టభద్రులై, మణిపాల్ విశ్వవిద్యాలయం నుంచి ఉపాధ్యాయ శిక్షణ పొందారు. ఆచార్య



# భూషణం

నాగార్జునా విశ్వవిద్యాలయంలలో లైబ్రరీ సైన్స్ కోర్సులను అభ్యసించి, అనేక ఏళ్లుగా అన్నమయ్య గ్రంథాలయ సహాయకురాలిగా ఉంటున్నారు. 'ఇది సహాయం / సేవ అనేకంటే బాధ్యత అనుకోవడమే నాకు సంతోషాన్ని ఇస్తుంది' అంటున్నారు.

ఇప్పుడు పుస్తకాలు చదవడం తగ్గిపోయింది. కొనేవాళ్లు లేరు. ఊరికే ఇచ్చినా చదివేవారు కనిపించరు. ఎవరు రాసినవి వారి దగ్గరే ఉంటున్నాయి. కావాలని అడిగేవారేరీ?– ఇవన్నీ మనం తరచుగా అంటున్నవీ, వింటున్నవీ. 'మరి ఇవే నిజమైతే, మరో మూడు ప్రశ్నలు నేనూ అడుగుతాను' అన్నారామె.

అవి: పుస్తక ప్రదర్శనలు ఏటా జరుగుతూనే ఉన్నాయి. అవునా?

వాటిల్లో అనేక స్టాల్స్ దగ్గర అమ్మకాలు అవుతున్నాయి. అవునా, కాదా?

అమ్మేవారు అమ్ముతున్నారు. కొనేవారు కొంటున్నారు. అవునంటారా? కాదంటారా? అంటూనే, ఇదిగో ఇలా అభిప్రాయాలు వ్యక్తపరిచారు.

ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు చూడటం ఎక్కువైంది. అవన్నీ చూడటం వరకే! చదవాలనే ఆసక్తి ఎంతోమందిలో ఉంది. ఎవరికి కావాల్సినవి వారు అవసరమైన బుక్స్ కోసం ఎంతైనా ఖర్చు చేసేవారున్నారు. అందుకే కదా– పుస్తక ప్రదర్శనశాలల్లో విక్రయకేంద్రాల సంఖ్య స్థిరంగా ఉంటోంది.

ఒకప్పుడు నవలలు. అంతకుముందు పద్య కావ్యాలు. కొన్నాళ్లు కథలు, వాటి సంకలనాలు. మరికొంతకాలం కవితల పుస్తకాలు.

ఆధ్యాత్మికం, వ్యక్తిత్వ వికాసం, జీవిత చరిత్రలు – వీటికి డిమాండ్ ఎప్పుడూ ఉంటోంది, అందుకే వీటితోపాటు ఇతర ప్రక్రియల పుస్తకాలనీ సమీకరించి, భద్రపరచి ఉంచి, అవసరమైనవారికి అందచేస్తున్నాం. అలనాటి మేటి పుస్తకాలెన్నింటినో పుస్తకప్రియులు ఇప్పటికీ వచ్చి మరీ చదివి వెళ్తున్నారు. కోరినవారికి మెయిల్‌లో పంపే విధానమూ విస్తృతంగా కొనసాగుతోంది. ఇదంతా ఆసక్తితోనే కదా?అంటూ గణాంక వివరాలనీ పంచుకున్నారు. అన్నమయ్య గ్రంథాలయంలోని భగవద్గీత పుస్తకాల సంఖ్య ఐదువందలకు పైమాటే! రామాయణ గ్రంథాలు ఆరొందలకు మించి ఉన్నాయి. నిఘంటువులైతే వెయ్యికి పైచిలుకు. నవలలు ఏనాడో ఐదువేలకు దాటిపోయాయి. శతకాలైతే 1500పైగా. ఈ ప్రక్రియలను చదువుతున్నవారి సంఖ్యా పెరుగుతోందనడం ఎంతైనా ఆనందదాయకం.

భారతీయ భాషా సాహిత్యం, విదేశీ భాషల గ్రంథాలూ వేలల్లో ఉన్నందున వాటి పరిరక్షణ, విస్తరణలపైన సుభాషిణి శ్రద్ధ వహిస్తున్నారు.

ఇంకా ఇంకా సంచలనం ఒకటుంది. ఈ జ్ఞాన నిధిలోని పుస్తకాలు తాను ఎవరి నుంచీ ఉచితంగా పొందినవి కావన్న నిర్వాహకుల మాట! ఎంత సంపదో కదా ఇదంతా! ఇక్కడికి వచ్చి, ఇక్కడి నుంచి తెప్పించుకున్న వాటిని చదివి ఎందరెందరో డాక్టరేట్లు సాధించారు. వారి నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా అందే ప్రతీ అభినందనా తనను ఆనందపరిచిందని/ ఆనందపరుస్తూనే ఉందని వివరించారు.

ఇళ్లలో ఖరీదైన వస్తువులుంటాయి. పుస్తకాలు ఎక్కడుంటాయో, పత్రికలు ఏ మూలన చేరతాయో ఎవ్వరం కనీసం ఊహించలేం. అలాంటిది... అన్ని లక్షన్నరకు చేరువగా ఉన్న పుస్తకాలన్నింటినీ తీర్చిదిద్దడానికి, ఓపికగా ఏర్చికూర్చి పేర్చి అడిగిన ప్రతీవారికీ అందించడానికి ఎంత ఓపిక, కోరిక, తీరిక ఉండాలి? ఆ అన్నింటినీ పుణికి పుచ్చుకున్నందుకే, ప్రతీ పుస్తకాన్నీ కంటిపాపలా చూసుకుంటున్నందుకే ఆమె అభినందనీయ.

ఇదే ధార్మిక వికాస కేంద్రంలో 70కి పైగా విభాగాలున్నాయి. పుస్తకాలకు తోడు వార్తాపత్రికలు వందలాదిగా కనిపిస్తుంటాయి. సాహిత్యం, సాంస్కృతికం, కళల రంగాలవారీగా పొందికగా అమర్చినవే అన్నీ. సారస్వతం మొత్తాన్నీ కంప్యూటర్లలో నిక్షిప్తం చేయడమన్నది మహత్తర కర్తవ్యం. పని నిత్యమూ సాగుతుండటంతో, ఇప్పటిదాకా వేలల్లోని గ్రంథాలు కంప్యూటరీకరణ అయ్యాయి. ఇంకెన్నో అవుతున్నాయి. ఇంతటి నిర్విరామకృషి కారణంగానే, భారత ఉపరాష్ట్రపతిగా సందర్శించిన ఎం.వెంకయ్యానాయుడు ముగ్ధులయ్యారు. ఇటువంటి పరిపోషణ ఇంకెక్కడా చూడలేదని ప్రశంసించారని సుభాషిణి గుర్తు చేసుకున్నారు.

వీక్షణం, సమర్పణం, పన్నీటిజల్లు, లక్ష్యం, దృష్టి, ఆరోహణ, సాక్షాత్కారం, అదృష్టం, అత్యుత్తమ కానుక – ఇవి గ్రంథాలయంలోని కొన్ని పుస్తకాల పేర్లు.



అన్నమయ్య సేవాసమితి ఆధ్వర్యంలోని దీనికి తిరుమలేశుని కృపాకటాక్ష వీక్షణాలు ప్రసరించి, మరెంతో ఉన్నతి కలగాల్సి ఉంది. ఎంతోమంది సందర్శించి, పఠించి, పరిశీలించి, ఆనందించి వెళ్తున్న ఈ జ్ఞాననిధి నిర్వహణకు సంబంధించి ఉన్నత స్థాయిన సహాయ సహకారాలు పుష్కలంగా అందాల్సి ఉంటుంది. ఆసక్తి, అభిరుచి, అంకితభావం అనంతంగా ఉన్న ఇక్కడి క్షేత్రస్థాయి అంశాలు తితిదే పరిగణలోకి వచ్చినపుడు భవితవ్యం సమున్నతం. ఈ మనోభావనే నిర్వాహకుల మాటల్లో ప్రతిఫలిస్తోంది.

పుస్తకాల హుండీ సంప్రదాయం ఒకటుంది. ఎవరైనా వారికి అవసరం ఉండవనుకున్న గ్రంథాలను తీసుకొచ్చి ఇక్కడి హుండీలో ఉంచవచ్చు. అందువల్ల అవసరం ఉన్నవారి వాటిని ఉచితంగా తీసుకెళ్లి చదుకోవచ్చు. దీంతో బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయి.

ఫలానా పుస్తకం కావాలని వచ్చినవారికి అది ఇవ్వడంలోనే వృత్తి సంబంధ ఆనందం ఉంటుం దంటున్నారు సుభాషిణి సగర్వంగా. పుస్తక దినోత్సవ సందర్భాల్లో పాఠకుల సందడి తమకు ఎంత మధురానుభూతి కలిగిస్తుందో మాటల్లో చెప్పలేమని, 'పుస్తకమే నేస్తం, సమస్తం' అనేది ఈ గ్రంథాలయంలో సాక్షాత్కరిస్తుంద'అంటారు సూర్యనారాయణ, సుభాషిణి. పుస్తకాన్ని మనం పరిరక్షిస్తే, అది మనల్ని పరిపోషిస్తుంది. జీవితాన్ని భాగ్యవంతం చేస్తుంది. ఎవరి అనుభవమైనా ఇదే చెప్తుంది. ఇప్పుడిక పూర్తి బాధ్యత అంతా పుస్తక ప్రియులమీదనే ఉంది. పరిపోషణను భారంగా కాక ధర్మంగా భావించాల్సి ఉంటుంది తిరుమలేశుని దేవస్థానం!

ఎందుకంటే – ఇదీ పుస్తక ఆలయమే కాబట్టి!



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

మహాకవి గురజాడ అప్పారావు 'మతము-విమతము' అని కథ రాశారు. ఈ కథ ఆరంభంలోనే ఇతివృత్తానికి సంబంధించిన కొన్ని వాక్యాలు కూడా అందించారు. 'దీని పేరు శ్రీకాకుళము. ఒకప్పుడిందు శ్రీకాకుళేశ్వరుని క్షేత్రముండెను. దానిని పడగొట్టి షేరు మహ్మదు పెద్ద మసీదు కట్టెను. నిజమిది' అన్న మాటలూ అందులో ఉంటాయి. కథలో నారాయణభట్టు, పుల్లంభట్టు అనే ఇద్దరు ఆ ఊరు వెళతారు. శ్రీకాకుళేశ్వరుని గుడి ఉన్నచోటికి వెళ్లి హతాశుడైపోతాడు నారాయణ భట్టు. కనిపించింది గుడి కాదు, మసీదు. అక్కడ ఒక ముస్లిం చిలుం గొట్ట పీలుస్తూ కనిపిస్తాడు. ఇక్కడ శివాలయం ఉండేది కదా అని అడుగుతాడు నారాయణభట్టు. ముస్లిం సైతాన్‌కా ఘర్ అని ఈసడిస్తాడు. ఆ గుడి దగ్గరగానే మా పెదమావ రామావధానులు, చిన్నమామ లక్ష్మణభట్టు ఉండేవారు వెళ్లిపోయారా; మరణించారా? అని కూడా అడుగుతాడు నారాయణభట్టు. ఆ ముస్లిం చేతిలో చిలుం గొట్ట కిందపడి ముక్కలై నిప్పులు చెల్లాచెదురుగా పడ్డాయి. ఆ ముస్లిం గొంతులో నుంచి ఆనందంగా 'నారాయణ' అన్న పిలుపు. కథ ముగిసింది.

నారాయణ అన్న పిలుపులో పూర్వికుల రక్తబంధానికి సంబంధించిన గట్టితనం అనుభవానికి వస్తుంది. అది మనలోని పూర్వికుల నెత్తుటి పలవరింతే మరి! ఇప్పుడు అసలు విషయానికి వద్దాం!

# పూర్వికుల నెత్తురు నోరు విప్పుతోంది!



డెహ్రీ ఆ గ్రామం పేరు. ఉత్తరప్రదేశ్‌లోని, జౌన్‌పూర్ జిల్లాలో ఉంది. జిల్లా కేంద్రానికి దాదాపు 40 కిలోమీటర్లు. ఇక్కడ కొందరి పేర్లు, వాటి కూర్పు చూస్తే ఒక్క క్షణం బిత్తరపోతాం. అదే సమయంలో కాస్త ఆలోచిస్తే ఇది కదా భారతీయ ముస్లింల అసలు కుదురు అన్న వాస్తవం దగ్గరకి అతి వేగంగా వెళ్లిపోగలం.

డెహ్రీ ముస్లింలు అత్యధికంగా ఉన్న గ్రామం. దాదాపు 12,000 ఆ ఊరి జనాభా అయితే, అందులో 7,000 మంది ముస్లింలే. ఐదువేల వరకు హిందువులు ఉన్నారు. ఇక్కడ శతాబ్దాలుగా ఎలాంటి మత ఘర్షణలు లేవని మీడియా చెబుతోంది. అయితే హఠాత్తుగా ఇక్కడ మనుషుల పేర్లు మహా గడబిడ సృష్టించాయి. అది ఇటీవలి పరిణామమేనట. దాదాపు 70 మంది ముస్లింలు తమ పేర్లకు కొత్త సొగసులు తెచ్చుకున్నారు. ఇంతకాలం నౌషాద్ అహ్మద్‌గానే సమాజానికి తెలిసిన ఒకాయన ఉన్నారు. హఠాత్తుగా తన పేరు వెనుక రెండు అక్షరాలు తగిలించారు. అది– దూబే.ఔను దూబే. అంటే నౌషాద్ అహ్మద్ నౌషాద్ అహ్మద్ దూబే అయ్యాడన్న మాట. దూబే అంటే బ్రాహ్మణుల ఇంటి పేరు. లేదా కులం తెలియచేసే పేరు. ఈ కొత్త పేరైనా ఎలా జాతి యావత్తుకు తెలియచేశాడో తెలుసా! తన కూతురి పెళ్లి శుభలేఖలో తన పేరు అలా అచ్చు వేయించాడు.

మరొక ఉదంతం కూడా ఉంది. ఆయన అంత వరకు ఇర్షాద్ అహ్మద్‌గానే లోకానికి తెలుసు. ఇక నుంచి నా పేరు ఇర్షాద్ అహ్మద్ పాండే అని ప్రకటించాడు. పాండే అన్నా కూడా బ్రాహ్మణుల ఇంటి పేరే. ఒకరిద్దరు కాబోలు తివారీ అన్న అక్షరాలు పేరు చివర పెట్టారు.

మేం ఇలా మా పేర్ల వెనుక బ్రాహ్మణుల ఇంటి పేర్లుగా లోకప్రసిద్ధమైన పేర్లు పెట్టుకోవడం రెండేళ్ల నుంచే ప్రారంభించాంలెండి! ఎందుకంటే మా పూర్వికులు ఎవరో, మా వారసత్వం ఏమిటో మాకు అప్పుడే తెలిసింది అని చెబుతున్నారు వారంతా. రాజీవ్ శ్రీవాస్తవ అనే చరిత్రకారుడు ఉన్నాడు. ఆయన విశాల భారత్ సంస్థాన్ అనే సంస్థను కూడా నిర్వహిస్తున్నాడు. ఎందుకు తెలుసుకోవాలని అనిపించిందో మరి! ఆ గ్రామంలో కొందరు పనిగట్టుకుని రెండేళ్ల క్రితం ఆయన వద్దకు వెళ్లి తమ గతం గురించి అడిగితే ఇదంతా చెప్పారట. నౌషాద్ కుటుంబానిదైతే శ్రీవత్స గోత్రమని కూడా తెలియచేశారాయన. ఆయనకి ఆ ప్రాంతంలో గురూజీ అన్న పేరు ఉంది. అదే కాదు, వారి కులదేవత కాళీమాత అన్న సంగతి కూడా వెల్లడించారాయన. ప్రజల మధ్య ఐక్యతకు గతం గురించిన స్పృహ ఉపకరిస్తుందని ఇప్పుడు చాలా మంది బలంగా నమ్ముతున్నారని అంటున్నారు శ్రీవాస్తవ.

నిజానికి ఈ పరిణామం ఒక్క డెహ్రీకే పరిమితమనుకుంటే పొరపాటు. ఔను, మాది హిందూ వారసత్వమే, మా పూర్వికులు హిందూ ధర్మంలోనే ఫలానా కులానికి చెందినవారు అని చెప్పిన ముస్లిం ప్రముఖులు చాలామంది ఉన్నారు. ఇంకొందరి విషయంలో అదే సత్యాన్ని చరిత్ర కూడా చెప్పింది. ఉదాహరణకి అల్లావుద్దీన్ ఖిల్జీ దగ్గర పనిచేసి, పరమ కర్కోటకుడిగా పేర్గాంచిన సేనాని మాలిక్ కాఫర్ మొదట హిందువు అని ఆధారాలు చెబుతున్నాయి. ఇతడి పూర్తి పేరు తాజ్ అల్ దీన్ అల్ దావ్లా. అంటే వేయి దీనార్ల బానిస అని అర్థం. ఇతడిని బానిసగా ఒక గుజరాతీయుడు కొనుగోలు చేశాడు. ఇతడి నేపథ్యం గురించి ఇబన్ బతూతా, బరౌనీ అనే విదేశీ చరిత్రకారులు కూడా రాశారు.

కారణాలు ఏమైనా కొన్ని కులాలలోని సమూహాలే ఇస్లాంలోకి మారిన దాఖలాలు మధ్య యుగాలలో కనిపిస్తాయి. యుద్ధాలలో ఓడిన వాళ్లే ఇందులో ఎక్కువ. ఖరగ్‌పూర్ రాజ్ అనే వర్గంవారు ప్రస్తుతం బిహార్ పరిసరాలలో ఉన్నారు. వీరు ముస్లిం కిన్ద్వార్‌లుగా పేర్గాంచారు. కిన్ద్వార్‌లు అంటే ఇస్లాం తీసుకున్న క్షత్రియులు, భూమిహార్ బ్రాహ్మణులే. మతం మారిన తరువాత ఈ పేరుతో ప్రసిద్ధిగాంచారు. రాణా సంగ్రామ్ మొఘలులకు వ్యతిరేకంగా పోరాడి, ఓడిపోయాడు. ఆ సమయంలో చాలామందిని మొగలులు మతం మార్చారు. రాజస్తాన్‌లోని ఖాంజాదా వంశీకులు కూడా మొదట రాజపుత్రులే. లాల్‌ఖనీస్, ఖయాంఖానీస్, మయో వంశాల వారు కూడా మొదట హిందువులే. తరువాత ముస్లింలుగా



మారిపోయారు.

ఆధునిక కాలంలోను ఇలాంటి ఉదంతాలకి కొదవ లేదు. ఆగస్ట్, 2023లో మజ్లిస్ నాయకుడు, దేశంలోని ముస్లింలందరికీ ప్రతినిధిని అని తనకు తాను మాత్రమే ప్రకటించుకునే అసదుద్దీన్ ఒవైసీ ఒక మాట అన్నాడు. తన మీద ఏదైనా కుట్ర చేయాలని సంఘ పరివార్ భావిస్తే వారికి నా గతం కనిపిస్తుంటుందని అన్నారు. ఒవైసి ముత్తాత తులసీ రామ్‌దాస్ అని ఒక వీడియో చక్కర్లు కొట్టింది. ఒవైసీ పూర్వీకులు హిందువులు. ఈ వాస్తవాన్ని ఆయన చేతే తాను ఏదో ఒకరోజు చెప్పిస్తానని డాక్టర్ సుబ్రహ్మణ్యం కూడా ఒక సందర్భంలో చెప్పారు. అసలు ఒవైసీ పూర్వీకుల తుట్టె ఎందుకు కదిలింది అంటే– కాంగ్రెస్ నుంచి బయటకు వెళ్లిన కశ్మీరీ ప్రముఖుడు గులాం నబీ ఆజాద్ అప్పుడే ఒక ప్రకటన చేశారు. ఈ దేశంలో పుట్టినవారంతా హిందువులే అన్నది దాని సారాంశం. అదే వీడియోలో కశ్మీరీ నాయకుడు, నేషనల్ కాన్ఫరెన్స్ ప్రముఖుడు ఫరూక్ అబ్దుల్లా ముత్తాత బాలముకుంద్ కౌల్ అని కూడా ఒక వీడియో వైరల్ అయింది. మహమ్మదలీ జిల్లా తాత ఇస్లాంలోకి మారాడు, ఇలా వివరాలు దేశం మీదకు వచ్చాయి. దీని మీద పెద్ద చర్చే జరిగింది.

కశ్మీర్‌లోయది ఒక విచిత్రమైన పరిస్థితి. వినగానే ముస్లింల పేరు అనిపించేటట్టు కొన్ని ఉంటాయి. వినగానే హిందువుల పేరు అన్నట్టు ఉంటాయి ఇంకొన్ని. అయితే ఈ రెండూ కూడా అటు హిందువుల పేర్లలోను, ఇటు ముస్లింల పేర్లలోను కూడా జోడించి ఉంటాయి. పీర్, వలి, ఖాన్… ఇవి విన్నంతనే ఎవరైనా ముస్లిం పేరనే నిర్ధారణకు వస్తారు. కాని ఇవి కశ్మీర్ లోయలోని హిందువు పేర్లలో జోడించి కనిపించడం సర్వ సాధారణం. రిషి, పండిట్ అన్నవి ముమ్మాటికి హిందూ వారసత్వాన్ని ప్రకటిస్తూ ఉంటాయి. కానీ ఈ తోకలు ముస్లింల పేర్లకు కూడా కనిపిస్తూ ఉంటాయి. నమ్మేటట్టు లేదనుకున్నా ఇది నిజం. పైగా కొన్ని దశాబ్దాలుగా వస్తున్న సంప్రదాయం. వలి అనేది అరబిక్ పదమే. వలీ అల్లా అన్నదాని హ్రస్వరూపం. అంటే దేవుని మిత్రుడు అని అర్థం. లేదా రక్షకుడు అని కూడా అర్థం ఉంది.

అయితే వలీ అనే పేరు కశ్మీర్ పండిట్ కుటుంబాలలో సర్వసాధారణంగా వినిపిస్తూ ఉంటుంది. నిజానికి ముస్లింలలో కంటే హిందువులే ఈ పేరు ఎక్కువ పెట్టుకుంటారని కూడా లెక్కలు చెబుతున్నాయి. ఒకరి ఇంటిపేరు ఖాన్. కానీ ఆయన తండ్రి కొడుకు పేరులో కౌల్ అని చేర్చారు. ఇది పండిట్‌ల ఇంటిపేరు. ఒక కుటుంబం ఇంటి పేరు కౌల్. కానీ అఫ్ఘన్ల దగ్గర పనిచేయడం వల్ల ప్రయోజనాల కోసం ఖాన్ అని ఇంటి పేరు మార్చుకున్నారు. ఇటీవలి కాలంలోనే జేకేలో అధికారులుగా పనిచేసిన ఇద్దరి పేర్లు చూద్దాం. జేకే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా పని చేశారు, ఎం. షఫీ పండిట్. పండిట్ అని పేరుతో ఉన్నా ఈయన హిందువు కాదు. ముస్లిం. అలాగే జేకే పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన గులాం జిలానీ పండిట్. ఇంకొక రెండు ఉదాహరణలు: డాక్టర్ మహరాజ్ కిషన్ పీర్, మరొక ప్రముఖ న్యాయవాది బన్సీలాల్ వలీ. ఈ ఇద్దరూ కూడా హిందువులేనంటే ఆశ్చర్యపోక తప్పదు. అలాగే హకీం అంటే సాధారణంగా ముస్లిం అని అనుకుంటాం. కానీ ఇదొక వృత్తి. వైద్యవృత్తిలో ఉన్న పూర్వీకుల కారణంగా అటు హిందువులు, ఇటు ముస్లింలలోను ఈ ఇంటి పేరు కనిపిస్తుంది. క్రల్ (కుంభాకారుడు), బాజాజ్ (బట్టలవ్యాపారి), వాజా (వంటచేసే వ్యక్తి), గూరు (పాలు వ్యాపారి) ఈ పేర్లు రెండు వర్గాలలోను కనిపిస్తాయి. మరొక ఆసక్తికరమైన విషయమూ ఉంది. కొందరి పూర్వీకుల రూపురేఖల వల్ల, పూర్వీకులు వాటితో పోలి ఉండడం వల్ల వాటితోనే వారి ఇంటిపేర్లు స్థిరపడిపోయాయి. అందుకే ఆ పేర్లు ఇరు మతాలలోను కనిపిస్తాయి. ఉదాహరణకి హంగ్లూ (మగ జింక).

మళ్లీ డెహ్రీ గ్రామానికి వద్దాం! మేమంతా హిందువులమే. అయితే ఇప్పుడు మాత్రం మేం తిరిగి హిందూధర్మంలోకి వచ్చే ఆలోచనలో మాత్రం లేము సుమా! అని కూడా అక్కడి ముస్లింలు స్పష్టం చేశారు. మొదటే చెప్పుకున్న నౌషాద్ అహ్మద్ దూబే ఒక దేవ రహస్యం బయటపెట్టాడు. తనకు ఎనిమిది తరాల ముందు లాల్ బహదూర్ దూబే అనే ఆయన ఇస్లాం స్వీకరించాడని తెలిసిందని అంటున్నాడు.

ఇంతకీ నౌషాద్ పూర్వీకులు మతం మారిపోయినా, ముస్లింలు పేర్లు పెట్టుకున్నా, స్థానికులు మాత్రం వాళ్లని 'పండిట్‌జీ!' అంటూనే పిలిచేవారట. ఈ వింతని చిన్నతనంలోనే గమనించిన నౌషాద్ దూబే ఏమిటీ వింత అని అడిగాడట. అప్పుడు వాళ్ల తాత చెప్పాడట. మనమంతా అసలు డెహ్రీ వాళ్లం కాదు. రాణికి సరాయ్ అనే ఊరి నుంచి ఇక్కడికి వచ్చాం. మా ముత్తాత తాత లాల్ బహదూర్ దూబే ఇస్లాం తీసుకున్నాడు అని చెప్పాడట. డెహ్రీ వచ్చిన లాల్ బహదూర్ దూబే హజారీ సింగ్ అనే ఆయన దగ్గర ఒక ఎస్టేట్‌ను కొనుగోలు చేశాడట. అయితే డెహ్రీ తరలి వచ్చిన నాటికే ఆ కుటుంబం ఇస్లాం స్వీకరించింది. అయితే నౌషాద్ ఒక మంచి పని మాత్రం చేయాలని సంకల్పించాడు. అదేమిటి అంటే– తన ముత్తాతకు ముత్తాత ఇస్లాం స్వీకరించడానికి ఆనాడు ఉన్న పరిస్థితులు ఏమిటి? వీళ్లు మతాంతరీకరణ వెనుక ఉన్నదేమిటి? ఈ అంశాల గురించి కూపీ లాగే ప్రయత్నంలో ఉన్నాడట. మంచి వాస్తవాలు తెలిసే అవకాశమే ఉంది కదా! తాను ముస్లిం కావచ్చు. ఇంతకాలం హిందూధర్మానికి సుదూరంగా ఉండి పోయి ఉండవచ్చు. అయినా, అసలు తమ పూర్వీకులు ఎవరో తెలిసిన తరువాత వారి పేరును తన పేరు వెనుక తగిలించుకోకుండా ఆపుకోలేకపోయానని నౌషాద్ అంతరంగం విప్పాడు. డెహ్రీకే చెందిన ఎతేషాం అహ్మద్ కూడా తన పూర్వీకులు హిందువులేనని వెల్లడించాడు. కానీ ఈయన తన పేరు వెనుక పూర్వీకుల వంశ నామం చేర్చుకోలేదు. వాళ్లు బ్రాహ్మణులేనని తేలింది. ఇంకా ఆ వంశనామం తగిలించుకోవాలా వద్దా అన్నది ఇంకా తేల్చుకోలేదన్నారాయన. తాను హిందువుల వంశ నామం తగిలించుకోకపోయినా, ఇక్కడి చాలామంది ముస్లింలు ఆ పని చేశారని ఎతేషాం అంగీకరించాడు.

డెహ్రీ మునసబు పేరు ఫర్హాన్. ఇతడు కూడా తన పూర్వీకులు హిందువులేనని తెలిసిందని అంగీకరించాడు. నాలుగు తరాల క్రితమే మతం

డెఫ్రీ మునసబు పేరు ఫర్హాన్. ఇతడు కూడా తన పూర్వికులు హిందువులేనని తెలిసిందని అంగీకరిం చాడు. నాలుగు తరాల క్రితమే మతం మారిన సంగతి తెలిసిందని కూడా చెప్పాడు. మరొక రెండు పేర్లు కూడా ఇలాంటివి ఈ గ్రామంలో వినిపిస్తాయి. అవే అబ్దుల్లా షేక్ తన పేరును అబ్దుల్లా షేక్ దూబే అని మార్చుకున్నాడు. మరొకరు మహ్మద్ గుఫ్రాన్. ఇవాళ మహ్మద్ గుఫ్రాన్ ఠాకూర్ అయ్యారు.



మారిన సంగతి తెలిసిందని కూడా చెప్పాడు. మరొక రెండు పేర్లు కూడా ఇలాంటివి ఈ గ్రామంలో వినిపిస్తాయి. అవే అబ్దుల్లా షేక్ తన పేరును అబ్దుల్లా షేక్ దూబే అని మార్చుకున్నాడు. మరొకరు మహ్మద్ గుఫ్రాన్. ఇవాళ మహ్మద్ గుఫ్రాన్ ఠాకూర్ అయ్యారు. సయ్యద్ అనే ఒకాయన తన పేరు పక్కన శాండిల్య అని చేర్చుకున్నాడు.

ఒకటి మాత్రం వింతగానే అనిపిస్తుంది. మనం దేశంలో చాలామంది ముస్లింల పేర్ల వెనుక హిందూ వంశనామాలు, కులనామాలు గమనిస్తాం. సోలంకి, చౌధురి, త్యాగి, పటేల్, రాణా, సికర్వార్ అలాంటివే. వీటిని విన్నా ఏనాడూ ఎవరూ భృకుటి ముడివేసిన దాఖలాలు లేవు. కానీ దూబేలు, పాండేలు, తివారీలు ముస్లిం పేర్ల వెనుక కనిపించడం పెద్ద వింతగా మారిపోయింది.

నౌషాద్ దూబే చాలా విషయాలు చెప్పారు. తన పేరులో షేక్ ఉన్నా దానిని ఏనాడూ వెల్లడించలేదని, కారణం అది అరబిక్ కావడమేనని అన్నారు. అరబిక్ ప్రపంచంలో అదొక బిరుదు లేదా హోదా కూడా. మరొక చక్కని విషయం కూడా ఆయన వెల్లడించాడు. అది ముస్లిం మతోన్మాదులు దబాయిస్తున్న సంగతి కావడం విశేషం. ఇస్లాం ఆవు పాలను మంచి ఔషధ విలువలు కలిగిన ఆహారంగా భావిస్తుందట. అసలు ఆవు మాంసం తినడాన్ని కూడా ఇస్లాం నిషేధిస్తున్నదని చెబుతున్నారు. ఆయన ఏడు ఆవులను పోషిస్తున్నారు. ఆవులను పెంచుకోవడం, సేద్యం చేయడం భారతీయతకు రెండు కొండగుర్తులని కూడా ఆయన చెప్పారు. రోజు ఐదు పర్యాయాలు నమాజ్ చేసే నౌషాద్, ముస్లిం జీవన విధానాన్నే అనుసరించే నౌషాద్ తాను తిలక ధారణకు వ్యతిరేకం కాదని ప్రకటించారు.

అయితే నౌషాద్ పరిస్థితి అంతా సజావుగా ఉందని అనుకోనక్కరలేదు. కొంతమంది బంధువులు ఆయనను ముర్తాద్ అని ముద్ర వేశారట. అంటే ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరించే వ్యక్తి అని. వారు రకరకాలుగా బెదిరిస్తుంటే పోలీసు రక్షణ కూడా కోరాడట.

ఏమైనా భారతగడ్డ మీద పుట్టిన ప్రతివాడు హిందువే అని కొందరు చేస్తున్న విశ్లేషణలో తప్పు పట్టవలసిన అవసరమే లేదు. అందులో మెజారిటేరియనిజాన్ని వెతకనక్కరలేదు కూడా. ఒకటి వాస్తవం. తరాలు వస్తాయి, పోతాయి. కానీ మనలోని పూర్వికుల నెత్తురు అవకాశం వస్తే నోరు ఎల్లప్పుడూ మౌనంగానే ఉంటుందని అనుకోనక్కరలేదు.

– జాగృతి డెస్క్

# యోగిని హతమారుస్తానన్న బాంగ్లాదేశీ అరెస్టు

ఒక యూట్యూబు ఛానెల్‌తో మాట్లాడుతూ యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తల నరికేస్తానని హెచ్చరించిన బాంగ్లాదేశీ వలసదారు షేక్ అతావుల్‌ను పోలీసులు అరెస్టు చేయడమే కాక, అతడి వద్ద నుంచి. 351 పిస్టల్, లైవ్ కార్ట్‌రిడ్జిలు, కత్తి, అభ్యంతరకర ఫోటోలు, మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. యూట్యూబ్ వార్తా ఛానెల్ అయిన ఖబర్ ఇండియా రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన అనేక ఇంటర్వ్యూలలో భాగంగా పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చి ఎన్నో ఏళ్లుగా ఢిల్లీలో పనిచేస్తున్న ముస్లిం వలస కార్మికులను ఇంటర్వ్యూ చేసింది. వారిలో ఒకరు యూపీ ముఖ్యమంత్రి






యోగి ఆదిత్యనాథ్ తలనరికి చంపుతానంటూ బహిరంగంగా బెదిరించాడు. బీజేపీ, ఆప్ కన్నా తాము కాంగ్రెస్ పార్టీకే ప్రాధాన్యతను ఇస్తామని, రాహుల్ మంచి నాయకుడని? వారు కితాబిచ్చారు. అంతటితో ఆగకుండా, 2029లో నరేంద్ర మోదీ స్థానంలో మమతా బెనర్జీ ప్రధానమంత్రి కావాలని కూడా వారు కోరుకున్నారు. అయితే భవ్య రామమందిరాన్ని అయోధ్యలో నిర్మించినందుకు, అక్రమ మసీదులు, మజార్లను కూల్చి వేసి, లౌడ్ స్పీకర్లకు, అక్రమ గోవధశాలలపై చర్యలు తీసుకుంటున్నందుకు వారు యోగిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడమే కాదు, "బిస్మిల్లా బోలూంగా ఔర్ కుర్బానీ దే దూంగా యోగీ కో" (బిస్మిల్లా అని ఉచ్చరిస్తూ యోగిని బలి ఇస్తాను) అంటూ, సంకేతాత్మకంగా చేతులతో సైగలు చేసి చూపాడు. కాగా, నోయిడా సెక్టర్ 39 పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసులు అతడిపై బిఎన్ఎస్, ఐటి చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. షేక్ అతావుల్ ఏవైనా నేరపూరిత కార్యకలాపాల్లో జోక్యాన్ని కలిగి ఉన్నాడేమోనని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, తన ఆత్మ రక్షణ కోసం, ప్రజలను భయపెట్టడం కోసమే ఆయుధాలను కలిగి ఉన్నానని పోలీసులకు చెప్పాడు.

– జాగృతి డెస్క్


# హైందవ శంఖారావాన్ని విజయవంతం చేద్దాం!

భారతదేశమంతటా హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కోరుతూ విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నది. దేవాలయాలకు సంబంధించి ఎన్నో ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే ఈ ఉద్యమం ఉద్దేశం. ఆ క్రమంలో తెలుగు రాష్ట్రాలలో మొదటిగా ఏర్పాటు చేసినదే విజయవాడ (జనవరి 5,2025) సభ. అయోధ్య ఉద్యమం, విజయం, తిరుమల దేవాలయంలో ఇటీవలి పరిణామాలు ఇలాంటి ఒక ఉద్యమ తక్షణ అవసరం గురించి చెబుతున్నాయి. ఇది హఠాత్పరిణామం కాదు. పీఠాధిపతులు, ఆధ్యాత్మికవేత్తలు, మఠాధిపతులతో దాదాపు 15 ఏళ్లు చర్చించిన తరువాత కార్యరూపం దాల్చిన ఉద్యమం. మాజీ న్యాయమూర్తులు, మాజీ ఐఏఎస్‌లు కూడా ఇందుకు తోడ్పడ్డారు.

మన ఆలయాలను మనం నిర్వహించుకోవాలి. నేడు అయోధ్యలో స్వతంత్రంగా మనం నిర్వహించుకుంటూ సమాజానికి భరోసా కల్పిస్తున్నాం. అదే విధంగా ఇప్పుడు అన్ని దేవాలయాలు స్వతంత్రం పొందాలి. అందుకు ఉద్దేశించినదే హైందవ శంఖారావం కార్యక్రమం. పూజనీయులైన పలువురు సాధువులు, మఠాధిపతులు, పీఠాధిపతులు తమ సందేశాలు ఇస్తారు. వీహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్, అఖిల భారత సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే, అఖిల భారత సంయుక్త కార్యదర్శి కోటేశ్వరశర్మ, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర కోశాధికారి గోవిందదేవ్ గిరి మహరాజ్ పాల్గొంటున్నారు.

హిందూధర్మంలో దేవాలయం సమాజ సంక్షేమ కేంద్రం. 24 రకాల ఔషధాలు కలసిన తీర్థం అకాల మృత్యుహరణం సర్వవ్యాధి నివారణ అంటూ ఇస్తారు. ఆ విధంగా ఆలయం ఆరోగ్య వ్యవస్థ. ఎవరు ఒక్కపూట కూడా భోజనానికి నోచుకొనలేరో వారిని దరిద్ర నారాయణుడు అనేవారు. అన్న ప్రసాదం పేరుతో నిత్యం దేవాలయంలో జరిగే అన్నదానం కోసం వారు రావచ్చు. అంటే వైద్యశాల, భోజనశాల, ధర్మశాల, వ్యాయామశాల, యోగశాల, పాఠశాల, యాగశాల, గోశాల ప్రతి ఆలయంలోను ఉంటాయి. దేవాలయ యజమాని దేవుడే. మనం ప్రాణ ప్రతిష్ఠ చేస్తాం. మిగతా అందరూ ధర్మకర్తలు. వారంతా పై కార్యక్రమాలు శ్రద్ధతో నిర్వహించాలి. ప్రతి హిందువు తన ఆదాయంలో 11% దేవాలయానికి సమర్పించే సంప్రదాయం ఉండేది. సాయంత్రం సత్సంగం జరిగేది. ధర్మాచార్యులు, పండితులు మన వేదాలు పురాణాలు నుండి విషయాలను తెలియజేసేవారు.

ఇంతటి వ్యవస్థ కలిగిన మన దేవాలయాలను మొగలులు పెద్ద కుట్రతో 33 వేల దేవాలయాలను పడగొట్టి, మూడువేల దేవాలయాల పైన మసీదులు కట్టారు. ఆ విధంగా హిందువుల ఐక్యతను దెబ్బ తీశారు. సీతారాం గోయెల్ దేశమంతా తిరిగి ఏ దేవాలయాన్ని మసీదుగా మార్చారో 'ది డిస్ట్రక్షన్ ఆఫ్ టెంపుల్స్ ఇన్ ఇండియా' పుస్తకంలో నమోదు చేశారు. ఆ తర్వాత వచ్చిన ఆంగ్లేయులు అదే కొనసాగించారు. వాళ్లు ఏర్పాటు చేసిన జస్టిస్ పార్టీయే క్రమంగా ఈవీ రామస్వామి నాయకర్ అధ్వర్యంలో ద్రవిడ ఉద్యమంగా మారి దేవాలయాలను, ఆశ్రమాలను అవమానించడం మొదలుపెట్టింది. దేశానికి 77 ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం వచ్చినా హిందూ దేవాలయాలకు రాలేదు. వాటిని ఆధ్యాత్మిక నిలయాలుగా కాకుండా, వ్యాపార కేంద్రాలుగా ప్రభుత్వాలు నడుపుతున్నాయి. ఈ పరిస్థితులను మార్చి మన దేవాలయాలను మనమే



దేశభక్తి, దైవభక్తి, సేవాభావం ఉన్న ప్రముఖుల ద్వారా నిర్వహించే విధంగా చూసుకొని మన సమాజ వ్యవస్థ మంగళ కరంగా మార్చుకోవలసిన సమయం ఆసన్నమైంది.

వీహెచ్‌పీని స్థాపించి ఆరవై ఏళ్లు పూర్తయిన సంగతి తెలిసినదే. హిందూధర్మం మీద ఒక పథకం ప్రకారం దాడులు పెంచుతున్న వారు ఇటీవలి కాలంలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఫలితంగానే హిందువులు ఐక్యత గురించి ఆర్ఎస్ఎస్ నాయకులు, వీహెచ్‌పీ నాయకులు, ఇతర హిందూ సంఘాల నాయకులు మరింత దృష్టిని పెట్టవలసిన ఆవశ్యకత కనిపించింది. హిందూ దేవాలయాల ఆస్తులు కూడా మరింతగా అన్యాక్రాంతమవుతున్నాయి. వక్ఫ్ చట్టం పేరుతో పురాతన హిందూ దేవాలయాల ఆస్తుల మీద విధర్మీయులు కన్ను వేశారు. అందుకే ఆలయాల పరిరక్షణ కోసం హిందువులు అత్యవసరంగా, న్యాయబద్ధంగా ఉద్యమించవలసిన అవసరం పెరిగింది. దీనికి ప్రభుత్వాల సాయం కూడా కావాలి. అందుకే ఇంత పెద్ద ఎత్తున హిందువులను కలుపుతూ ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఆ విధంగా గుడులకు విముక్తి అన్న పెద్ద లక్ష్యం కోసం ప్రతి హిందువును మానసికంగా సమాయత్తం చేయడం ఇక్కడ ఉద్దేశం. అలాగే హిందువులు వారి ఆలయాల గురించి ఏమనుకుంటున్నారో ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడం కూడా ఈ మహా కార్యక్రమం ఉద్దేశం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లోనే పాతిక లక్షల కుటుంబాలను సంప్రతించారు. అన్ని గ్రామాల నుంచి అన్ని వర్గాల నుంచి కనీసం ఒకరు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయడమే పరిషత్ ఉద్దేశం.

నిజానికి ప్రభుత్వాల ద్వారా హిందూదేవాలయాల నిర్వహణ రాజ్యాంగ విరుద్ధం. హిందూ విశ్వాసాలపై తీవ్రమైన దాడి. న్యాయస్థానాలు అనేక సార్లు దేవాలయ నిర్వహణలోను, దేవాలయ ఆస్తుల విషయంలోనూ ప్రభుత్వాలు దూరంగా ఉండాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాయి. దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ అంటే రాజ్యాంగంలోని 12, 25, 26 అధికరణల ఉల్లంఘన అవుతుంది. చాలా ఆలయాలకు విశేషమైన ఆదాయం ఉంది. ఆస్తులు ఉన్నాయి. నాడు గాని నేడు గాని వాటి దాతల ఉద్దేశం ఒక్కటే. హిందూ ఆలయ సంపదలను హిందూ శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించాలి. హిందూ ధర్మ ప్రచారం కోసమే వినియోగించాలి. కానీ ఆ దృష్టి కొరవడింది. దీనిని ప్రతి హిందువు గుర్తించాలి. ఇప్పుడు హిందువులు అంతా తప్పక వేసుకోవలసిన ప్రశ్న–దేశం స్వాతంత్ర్యం పొంది 77 సంవత్సరాలు గడిచి పోయినా తమ దేవాలయాలు నిర్వహించుకునే స్వతంత్ర అధికారం హిందువులకు ఎందుకు లేదు? ఎందుకు ఇవ్వడం లేదు? హిందూ సమాజానికి రాజ్యాంగబద్ధమైన ఈ హక్కు నేటికీ ప్రాప్తించలేదు. నేడు హిందువులే నిర్వహించుకుంటున్న అనేక దేవాలయాలు చక్కని పరిపాలనతో జాతీయవిపత్తుల సమయంలో చాలా యోగ్యవంతమైన భూమిక నిర్వహించిన ఉదంతాలు కనపడుతున్నాయి. దేవాలయాలను ఇంకా ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంచడం సరికాదు, హిందూ సమాజపరం చేయడం నేటి అవసరం అని వీహెచ్‌పీ భావిస్తున్నది. అందుకే ఈ ఉద్యమం. ఇంతటి కీలక ఉద్యమంలో మనమంతా భాగస్వాములు కావాలి. అందుకే విజయవాడ సభను విజయవంతం చేయాలి.



**ఎక్కలి రాఘవులు**
విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ కార్యకారిణి సదస్సులు, భాగ్యనగర్

**భారతదేశ ప్రజాస్వామిక చరిత్రలో వినూత్న మార్పులకు నాంది పలికే ప్రతిపాదన 'ఒక దేశం–ఒకే ఎన్నిక' (One Nation - One Election). ఈ సంస్కరణ ఆవశ్యకత, ప్రయోజనాలు, దీని విజయానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న చర్యల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ పథకాన్ని అత్యధిక జనం హర్షించడమే కాకుండా, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కొత్త దిశగా నడిపించగల విప్లవాత్మక అడుగుగా ప్రశంసిస్తున్నారు. మొదట్లో కొద్దికాలం ఈ విధానం అమలులో ఉన్నా, తరువాత దేశంలో చొరబడిన రాజకీయ అస్థిరత కారణంగా దానికి అడ్డుకట్ట పడింది. మళ్లీ ఇప్పుడు అమలులోకి తేవడానికి మోదీ ప్రభుత్వం పెద్ద కసరత్తే చేసింది. భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో సెప్టెంబర్ 2023లో ఒక అత్యున్నత సంఘాన్ని నియమించింది. ఇప్పుడు ఆ సంఘం ఇచ్చిన సిఫారసుల మేరకు ముందడుగు వేసింది.**



# విప్లవాత్మక సంస్క
# ఒక దేశం –

స్వతంత్ర భారతదేశంలో 1951–52 సంవత్సరంలో తొలిసారి ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి 1957, 1962, 1967 వరకు కూడా దేశంలో జమిలి ఎన్నికల విధానమే అమలయింది. తరువాత ఆ క్రమం దెబ్బ తిన్నది. లోక్‌సభ మాత్రమే కాకుండా, వివిధ రాష్ట్రాల శాసనసభలు మధ్యలోనే మధ్యంతర ఎన్నికలకు వెళ్లవలసిన పరిస్థితిని చూశాయి. దీనితో వచ్చిన ఇబ్బందులను త్వరలోనే ఎన్నికల సంఘం గుర్తించింది. భారత లా కమిషన్ 170వ ఎన్నికల సంస్కరణల సిఫారసులను పరిగణనలోనికి తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. జమిలి ఎన్నికల అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవాలని 1982లో భారత ఎన్నికల సంఘం, 1999లో భారత లా కమిషన్ సూచించాయి. దీని ప్రకారం లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి. ప్రస్తుతం భారత్‌లో పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలు ఇతర సంస్థల ఎన్నికలు వేర్వేరుగా జరుగుతున్నాయి. ఇది నియమిత కాల వ్యవధిలోనే కాకుండా అనేక మార్గాల్లో సమయం, శక్తి, నిధుల వృధా వ్యయానికి దారితీస్తుంది. 'ఒక దేశం–ఒకే ఎన్నిక' అంటే, ఒకేసారి దేశవ్యాప్తంగా పార్లమెంట్‌కు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించడం. నిజానికి ఇది కొద్దికాలం క్రితం వరకు అమలులోనే ఉన్నది. ఇప్పుడు కూడా పార్లమెంటుకూ, కొన్ని రాష్ట్రాలకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతున్నాయి కూడా.

**ఈ పథకం వెనుక ఉన్న ఆవశ్యకత**

ఎన్నికల వ్యయం తగ్గింపు ఈ విధానంలో ఎక్కువ ప్రాధాన్యం సంతరించుకుంటున్నది. ప్రతి ఎన్నికకు వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయి. ఎన్నికల వ్యయం తగ్గించి ఈ నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు వాడవచ్చు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ ఇతోధికంగా దోహదం చేస్తుంది. లోక్‌సభకు ఎన్నికలకు అయ్యే వ్యయం రూ. 4,000/– కోట్లు. ఇక పరిమాణాన్ని బట్టి శాసనసభల ఎన్నికలకు వ్యయం అవుతూ ఉంటుంది.

దేశంలో ఎప్పుడూ ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరగడం అభివృద్ధి వేగాన్ని తగ్గిస్తున్నది. సాధారణంగా ఇటీవలి కాలాన్ని పరిశీలిస్తే ప్రతి ఏటా 5 నుంచి 6 పర్యాయాలు రాష్ట్రాలలో ఏవో ఒక ఎన్నికలు నిర్వహించవలసి వస్తున్నది. అంటే దేశంలో ఏదో ఒక మూల నిరంతరం ఎన్నికల ప్రచారం హోరు తప్పడం లేదు. ఇక పోలింగ్ విధులకు తరుచు సిబ్బంది వెళ్లడం వల్ల జరిగే జాప్యాలు ఉన్నాయి. ఆ పరిస్థితిని దూరం చేసి నిరంతర అభివృద్ధికి సహకారం అందించేందుకు జమిలి ఎన్నికలు ఉపకరిస్తాయి. తరచూ జరిగే ఎన్నికల వల్ల ప్రభుత్వం దృష్టి అభివృద్ధి కార్యక్రమాల నుంచి ఎన్నికల ప్రచారాలపైకి మళ్లుతుంది. ఒకే పర్యాయం ఎన్నికలు జరిగితే, ఆ తతంగం ముగిసిన తరువాత ప్రభుత్వం పూర్తి సమయాన్ని అభివృద్ధి పై కేంద్రీకరించగలదు.

జమిలితో శక్తి, మనోబలం దృఢతరమవుతుందని చెబుతున్నారు. ఎన్నికల నిర్వహణలో లక్షలాది మంది సిబ్బంది, భద్రతా దళాలు పాల్గొంటాయి. తరచూ జరిగే ఎన్నికలు ఈ వ్యవస్థలపై ఒత్తిడిని పెంచుతాయి. ఒకే ఎన్నిక వల్ల ఇది తగ్గుతుంది.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకున్నా జమిలి ప్రయోజనం బాగానే అర్థమవుతుంది. తరచు ఎన్నికలు, పోలింగ్‌ల వల్ల ప్రజలు తరచూ ఓటింగ్ కేంద్రాలకు వెళ్లవలసి ఉంటుంది. ఒకే ఎన్నిక నిర్వహణ ప్రజలకు సౌలభ్యం కలిగిస్తుంది. రాజకీయ బేరసారాలు బాగా తగ్గవచ్చు.

తరచూ ఎన్నికలు జరగడం వల్ల పథకాల



**జీ.వెంకన్న నాయక్**
గిరిజన నాయకులు

అమలు నిలిచిపోవడం సాధారణమే. ఒకే ఎన్నిక వల్ల పాలనా వ్యవస్థ నిరంతరాయంగా పనిచేయ గలదు. ఎన్నికల నిర్వహణ కోసం పెట్టే ఖర్చు భారీగా తగ్గుతుంది. ఈ నిధులను పేదల సంక్షేమం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో వినియోగించవచ్చు. ప్రజాస్వామ్య విలువల బలోపేతానికి కూడా ఇది దోహదపడుతుంది. 1951–52 తొలి లోక్‌సభ ఎన్నికలలో 1874 మంది పోటీ చేశారు. ఖర్చు రూ. 11 కోట్లు. దేశ జనాభా పెరిగిన మాట నిజమే. కానీ ఎన్నికలను ఆ కోణం నుంచి చూస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో పాల్గొన్న పార్టీలు 610. అభ్యర్థుల సంఖ్య దాదాపు 9000. ఎన్నికల వ్యయం రూ 60,000 కోట్లు. తరచూ ఎన్నికల వల్ల రాజకీయ నాయకుల

# రణ
# ఒకే ఎన్నిక

మధ్య అధిక పోటీ నెలకొనడం వల్ల ప్రజాస్వామ్యం మీద చెడు ప్రభావం పడుతోంది. ఒకే ఎన్నిక వల్ల ఈ పరిస్థితిని నివారించవచ్చు.

బీజేపీ ప్రభుత్వం ఏం చేసినా విమర్శించడమే లక్ష్యంగా కాంగ్రెస్ తదితర పార్టీలు పనిచేస్తున్నాయి. ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలోను అదే జరిగింది. నిజానికి ఇది భారతదేశానికి మాత్రమే, మోదీ తెచ్చిపెట్టినది మాత్రమే కాదు. దక్షిణాఫ్రికాలో ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. అక్కడ జాతీయ చట్టసభకు, ప్రాంతీయంగా ఉండే చట్టసభలకు ఏకకాలంలో ఎన్నికలు జరుపుకుంటున్నారు. స్వీడన్‌లో జాతీయ చట్టసభను రిక్స్‌దాగ్ అంటారు. ప్రాంతీయ సభలను లాండ్‌స్టింగ్‌లు అంటారు. స్థానిక సంస్థలను కొమ్మున్‌ఫుల్‌మాక్టీగ్ అంటారు. ఇక్కడ ఐదేళ్లకు ఒకేసారి వీటన్నిటికీ ఎన్నికలు జరగడమే కాదు. ఒకే తేదీన జరుగుతాయి. అది ప్రతి ఐదేళ్ల తరువాత వచ్చే సెప్టెంబర్‌లో రెండో ఆదివారం పోలింగ్ జరుగుతుంది. ఇంగ్లండ్‌లో కూడా ఇంచుమించు ఇదే విధానం ఉంది. ఇలా ఎన్నికలు జరపడం రాజకీయ, పాలనాపరమైన సుస్థిరత కోసమేనని ఆ దేశాలు చెబుతున్నాయి.

**ప్రధాన మంత్రి మోదీ నాయకత్వం**

"ఒక దేశం–ఒకే ఎన్నిక" అనే ప్రతిపాదన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టికి నిదర్శనం. ఆయన ఈ ప్రతిపాదనను అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. మోదీ ఈ సంస్కరణపై దేశవ్యాప్తంగా చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. ఇది కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత ప్రభావవంతంగా మార్చేందుకు వీలుకల్పిస్తుంది.

నిజానికి విపక్షాలు తమ ప్రచారం సౌకర్యంగా దాచి పెడుతున్న అంశం ఒకటి ఉంది. అది రాజకీయ అవినీతి. తరచు ఎన్నికలు రాజకీయ అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. నిధుల సేకరణ పేరుతో చాలా అవాంఛనీయ ధోరణులు ప్రబలినాయి.

**సవాళ్లు, పరిష్కారాలు**

ఇలాంటి భారీ సంస్కరణను అమలు చేయడంలో అనేక సవాళ్లు ఉంటాయన్న మాటను కాదనలేం. రాజ్యాంగ సంబంధమైన సవరణలు నిజంగా సవాలే. ప్రస్తుత రాజ్యాంగంలోని నిబంధనలను మార్పు చేయాలి. దీనికి పార్లమెంట్‌లో రాష్ట్ర అసెంబ్లీలలో మద్దతు అవసరం. అన్ని రాష్ట్రాలు ఈ ప్రతిపాదనను ఆమోదించాలి. ప్రాంతీయ పార్టీలు, రాజకీయ నాయకులు తమ అభిప్రాయాలను విభిన్నంగా వ్యక్తం చేస్తారు. పోలింగ్ విషయంలో రవాణా, సరఫరాలకు సంబంధించి కూడా పెద్ద సవాలునే ఎదుర్కొనాలి. దేశవ్యాప్తంగా ఒకే సమయంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సాంకేతిక, మానవ వనరులు సిద్ధం చేయడం పెద్ద పని. కొన్ని పెనుమార్పులు తెచ్చే క్రమంలో కొన్ని సవాళ్లను ఎదుర్కొనడం అవసరమే.

మోదీ ప్రభుత్వం ఒకే ఎన్నిక ఒకే దేశంకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణకు డిసెంబర్ 17న లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది. యథా ప్రకారం దీనిని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. 90 నిమిషాల తరువాత ఓటింగ్ జరిగింది. అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. ప్రతిపక్షాల అభ్యంతరాలను నివృత్తి చేయడానికి




బిల్లును సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపడానికి ప్రభుత్వం అంగీకరించింది. నిజానికి ఈ బిల్లు మరొక తొమ్మిదేళ్ల తరువాత మాత్రమే అమలులోకి వచ్చే అవకాశం ఉంది.

**దేశవ్యాప్తంగా ప్రశంసలు**

భారతదేశం మొత్తం ఈ ప్రతిపాదనపై ఉత్సాహంగా స్పందిస్తోంది. ఆర్థిక నిపుణులు, రాజ్యాంగ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు దీనిని దేశ అభివృద్ధికి కీలకమైన మార్గంగా అభిప్రాయ పడుతున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో ఒక ఆదర్శ ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తోంది. ఈ ప్రతిపాదనను అమలు చేయడం ద్వారా భారతదేశ ప్రజాస్వామ్యానికి ఒక కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది. 'ఒక దేశం–ఒకే ఎన్నిక' ప్రతిపాదన భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పం, నాయకత్వం, దూరదృష్టి ఈ ప్రతిపాదన విజయానికి మార్గ దర్శకంగా నిలుస్తాయి. ఇది భారత దేశ అభివృద్ధిని వేగవంతం చేయడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుస్తుంది. ఈ ప్రతిపాదనకు దేశమంతా అండగా ఉంటే, ఇది భవిష్యత్ తరాలకు గొప్ప వారసత్వంగా మారుతుంది. ★





# ఒకే గుడి..

గుండ్రంగా ఉన్న ఈ పురాతన కట్టడాన్ని చూస్తే నిన్నటి వరకు పార్లమెంట్ భవనంగా ఉపయోగించిన కట్టడం గుర్తుకు వస్తుంది. నిజానికి పాత పార్లమెంట్ భవంతిని ఈ ఆకృతి ఆధారంగానే నిర్మించారని కూడా చెబుతారు. ఇంతకీ ఈ పురాతన కట్టడం చౌసాత్ యోగిని ఆలయం. మధ్యప్రదేశ్‌లోని మిటౌలీలో ఉంది. మన పురాతన కట్టడాలలో అద్భుతమైనదిగా పరిగణిస్తారు. దీనిని వేయేళ్ల క్రితం నిర్మించారు. ఏకత్తరాసో మహాదేవ ఆలయం అని కూడా పిలుచుకుంటారు. ఇది శక్తి అమ్మవార్ల ఆలయం. శిల్ప సంపదకే కాదు, ఆధ్యాత్మిక కేంద్రంగా, తాంత్రిక పూజల నిలయంగా కూడా ఈ ఆలయానికి చరిత్ర ఉంది. కచ్‌చాపఘ్వాత్ వంశీయులు క్రీస్తుశకం 9వ శతాబ్దంలో నిర్మించారు. 64 మంది యోగినులు లేదా శక్తి అమ్మవార్లు ఇక్కడ కొలువై ఉన్నారు. చౌసాత్ అంటేనే 64 అని అర్థం.

# కేంద్రమంత్రి ఇంట క్రిస్మస్ వేడుకలో మోదీ

కేంద్రమంత్రి జార్జి కురియన్ ఇంటికి డిసెంబర్ 19న ప్రధాని నరేంద్ర మోదీ వెళ్లారు. వారింట్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా క్రైస్తవ సమాజానికి చెందిన చాలామందిని కలుసుకున్నారు. కేంద్రమంత్రి కురియన్ ఇంట క్రిస్మస్ వేడుకకు తాను హాజరైనట్టు ఆయన తన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. పుష్పగుచ్ఛం ఇచ్చి మంత్రిగారి కుటుంబ సభ్యులు ప్రధానిని సాదరంగా ఆహ్వానించారు. ఏసుక్రీస్తు ప్రతిమ దగ్గర కొవ్వొత్తి వెలిగించి ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలను ఆయన వీక్షించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇంటికి గణేశ్ పూజ సందర్భంగా వెళ్లినందుకు దుమ్మెత్తి పోసిన వీర సెక్యులరిస్టులు, ఊసరవెల్లి ఉదారవాదులు ఇప్పుడు ఏమంటారో అని దేశం యావత్తు ఎదురు చూడడం సహజమే మరి!





పాకిస్తాన్‌లోని చక్వాల్‌లో కటాస్‌రాజ్ ఆలయ సముదాయం ఉంది. పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలో లాహోర్ పట్టణానికి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రం ఉంది. ఇక్కడ జరిగిన ఉత్సవంలో 71 మంది భారతీయ హిందువులు డిసెంబర్ 19న పాల్గొన్నారు. ఈ సముదాయాన్నే కిలా కటాస్ ఆలయ సముదాయమని కూడా పిలుస్తారు. కటాస్ అనే జలాశయం మధ్యలో ఈ సముదాయం ఉంది. భారతీయులంతా వాఘా సరిహద్దు గుండా అక్కడికి వెళ్లారు.

# కటాస్ రాజ్ గుడిలో భారతీయులు

ఈ బృందానికి విజయ్‌కుమార్ శర్మ నాయకత్వం వహించారు. వీరికి పాకిస్తాన్ ప్రార్థనా స్థలాల అదనపు కార్యదర్శి సైపుల్లా ఖోకార్, పాకిస్తాన్ హిందూ ఆలయాల నిర్వహణ సంఘం అధ్యక్షుడు కృష్ణశర్మ స్వాగతం పలికారు. డిసెంబర్ 21న జరిగిన భానుసప్తమి పూజా కార్యక్రమాలలో వీరంతా పాల్గొన్నారు. ప్రతి సాయంత్రం ఇక్కడ ఉత్సవాల కోసం ప్రత్యేక దీపాలంకరణ చేస్తారు. దానిని కూడా భారతీయ హిందువులు, పాకిస్తాన్ హిందువులతో కలసి వీక్షిస్తారు. ఏడురోజులు అంటే డిసెంబర్ 25తో ఈ ఉత్సవాలు ముగిశాయి. తమను ఈ పుణ్యక్షేత్రానికి అనుమతించినందుకు విజయకుమార్ శర్మ పాకిస్తాన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

# 64 మంది అమ్మవార్లు





ఆ అమ్మవార్ల విగ్రహాలలో కొన్ని శిథిలం కాగా, మరికొన్ని అపహరణకు గురి అయినాయి. వంద మెట్లు ఎక్కితే చిన్న కొండమీద ఉన్న ఈ ఆలయానికి చేరుకుంటారు.

అందులో ప్రతి అమ్మవారికి ఒక ఆలయం ఉంది. అన్ని సమానమైన కొలతలతో ఉంటాయి. పూర్తిగా ఇసుక రాయితోనే ఈ కట్టడం నిర్మించారు. ఈ నిర్మాణ శైలి పాత పార్లమెంట్ భవంతి నిర్మాణానికి ప్రేరణ ఇచ్చి ఉంటుందని వాస్తు నిపుణులు వాదిస్తారు. 1921–1927 మధ్య ఎడ్విన్ ల్యూటెన్స్, హెర్బర్ట్ బేకర్ పాత పార్లమెంట్ భవనం నిర్మించారు. కానీ వేయేళ్ల నాటి చౌసాత్ ఆలయానికి, 9 దశాబ్దాల క్రితమే కట్టిన పార్లమెంట్ భవంతికి ఇన్ని పోలికలు ఉండడం నిజంగా విశేషం. ల్యూటెన్స్ భారతీయ వాస్తు ఆకృతులను తీసుకుని పాశ్చాత్య పోకడలతో కొన్ని నిర్మించాడని వాస్తు శిల్ప చరిత్రకారులు చెబుతారు. సెంట్రల్ హాలు ఉన్నట్టే ఆలయంలో కేంద్రక ఆలయం కూడా ఒకటి ఉంది.

కేవలం తాంత్రిక పూజా సంప్రదాయం కోసం ఇంత ఆలయ సముదాయాన్ని నిర్మించడం భారతదేశంలోనే అరుదు. ఆలయాన్ని గుండ్రంగా నిర్మించడం దైవశక్తికి ప్రతీకగా చెబుతారు. ఇక్కడి అమ్మవార్లను ఆరాధించడం వల్ల దీవిస్తారని, రక్షణ కల్పిస్తారని, విద్యాబుద్ధులు ప్రసాదిస్తారని నేటికీ ప్రజలు విశ్వసిస్తారు.

# బయటపడిన శివాలయం

**వా**రణాసిలో ప్రతి శిల శివరూపమేనంటారు. అది పరిసరాలకు కూడా వర్తిస్తుందని రుజువైంది. వారణాసి జిల్లాలోని మదన్‌పురా పట్టణ ప్రాంతంలో ఇటీవల ఒక పురాతన శివాలయం బయటపడింది. డిసెంబర్ 16వ తేదీన హిందూ సంఘాల సభ్యులు వెళ్లి ఆలయాన్ని చూసి వచ్చారు. ఆలయం ముస్లింలు అత్యధిక సంఖ్యలో నివసించే ప్రదేశంలో ఉంది. దీనిని స్థానికులు సిద్ధేశ్వర మహాదేవుడి ఆలయమని పిలుస్తున్నారు. కొన్ని దశాబ్దాలుగా మూతపడి ఉన్న ఈ ఆలయానికి కనీసం 250 ఏళ్ల చరిత్ర ఉందని కూడా హిందువులు చెబుతున్నారు. దీనితో అక్కడ నిత్యపూజలు ప్రారంభం కావాలన్న డిమాండ్ ఊపందుకుంటున్నది.




డిసెంబర్ 16వ తేదీన సామాజిక మాధ్యమాలలో వచ్చిన ఒక పోస్ట్ కలకలం సృష్టించింది. అది ఈ ఆలయానికి సంబంధించినదే. అప్రమత్తం కండి. శివాలయం మూతపడి ఉంది అన్నదే ఆ పోస్ట్ సారం. దీనితో సనాతన రక్షాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు పండిట్ అజయ్‌శర్మ వెంటనే స్పందించారు. వెంటనే తన బృందంతో ఆలయం ఉన్న చోటికి వెళ్లారు. హౌస్ నం 31 వద్ద ఈ ఆలయం ఉంది. ఈ ఆలయం ప్రస్తావన కాశీఖండంలో ఉందని, వారణాసి భౌగోళిక స్వరూపం వర్ణించిన పలు పురాతన హిందూ గ్రంథాలు కూడా ఆ విషయం వెల్లడించాయని ఆయన చెప్పారు. ఇది పుష్పదంతేశ్వర స్వామి ఆలయానికి దక్షిణంగా ఉంది. 250 నాటిదని నమ్ముతున్న ఈ ఆలయం ఒక దశాబ్దకాలంగా మూతపడి ఉంది. అందుకే లోపలంతా మట్టి పుట్టలు కట్టింది. ఎక్కడ అణచివేత ఉంటుందో అక్కడల్లా ఆలయాలలో పూజలు జరుగుతాయని ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవప్రసాద్ మౌర్య అన్నారు. ప్రార్థనా స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్న సూచన ఆయన మాటలలో ఉందని కొందరు భావిస్తున్నారు. అయితే గుడి ఉన్న స్థలం మహమ్మద్ షహబుద్దీన్ అనే అతడి పేరు మీద ఉంది. ప్రశాంతంగా పూజలు నిర్వహించుకోవడానికి ఇక్కడకు ఎవరు వచ్చినా అభ్యంతరం లేదని ఆయన చెబుతున్నాడు. అయితే మదన్‌పురాలో మత సామరస్యాన్ని చెడగొట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు, ఎమ్మెల్యే శివపాల్ సింగ్ యాదవ్ వ్యాఖ్యానించారు.

# అక్టోబర్ వారికి హిందూ వారసత్వ మాసం

**అ**క్టోబర్‌ను హిందూ వారసత్వ మాసంగా గుర్తిస్తూ ఒహియో (అమెరికా) సెనేట్, స్టేట్ హౌస్ ఒక బిల్లును ఆమోదించాయి. ఇది అమెరికా, ఒహియో హిందువులు సాధించిన ఘన విజయమని, ఇక ప్రతి ఏడాది అక్టోబర్‌ను హిందూ వారసత్వ నెలగా అధికారికంగా నిర్వహించుకుంటామని స్టేట్ సెనేటర్ నీరజ్ అంతానీ వెల్లడించారు. నీరజ్ అమెరికా చరిత్రలోనే స్టేట్ సెనేటర్‌గా గెలిచిన తొలి భారతీయ మూలాలు ఉన్న అమెరికా జాతీయుడు. ఇలాంటి బిల్లును ప్రవేశపెట్టడానికి, ఆమోదింప చేయడానికి ఎందరో కార్యకర్తలు, న్యాయవాదులు పనిచేశారని వారందరికీ ధన్యవాదాలని నీరజ్ చెప్పారు. ఈ బిల్లును ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి.



# 'క్రైస్తవుడిని అయినందుకు గర్విస్తున్నాను!'



భారత్ నుంచి సనాతన ధర్మాన్ని పెకలించివేయాలని, అది డెంగ్యూ లేదా కరోనా లాంటిదని కుసంస్కారానికి పరాకాష్ట వంటి మాటలు మాట్లాడిన ఉదయనిధి స్టాలిన్ మొత్తానికి మరొకసారి తన నిజ రూపం తానే బయట పెట్టాడు. భారత్ విచ్ఛిన్నత కోసం పని చేస్తున్న అంతర్జాతీయ క్రైస్తవ ముఠాలో భాగస్వామినేని నిస్సంకోచంగా ప్రకటించాడు. ఇటీవల చెన్నైలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఉదయనిధి స్టాలిన్ తాను నిరుడు క్రిస్మస్‌కు కూడా క్రైస్తవుడిని అయినందుకు గర్విస్తున్నానని చెప్పాననీ, ఈ ఏటి ఉత్సవాలలోను అదే చెబుతున్నాననీ చెప్పేశాడు. అయితే తాను మత సామరస్యాన్ని గౌరవిస్తానని మాత్రం ముక్తాయించాడు. మరొక మహత్తర సందేశం కూడా జాతి ముందు పెట్టాడు. ఎవరైనా తనని క్రైస్తవుడు అనుకుంటే క్రైస్తవుడట. ముస్లిం అనుకుంటే ముస్లిం కూడానట. అన్నట్టు ఎవరైనా హిందువు అనుకుంటూ అది కూడానట. అన్ని మతాలు ప్రేమ, దయ గురించే చెప్పాయట. సనాతన హిందూధర్మం మాత్రం డెంగ్యూ కలరా కింద కనిపిస్తుంది ఇతడి కంటికి.

# బాంగ్లా ప్రభుత్వ సలహాదారుడి పైత్యం

బాంగ్లాదేశ్‌లో ఇప్పుడు తాత్కాలిక ప్రభుత్వం ఉంది. దానికి మహమ్మద్ యూనస్ అనేవాడు తాత్కాలిక పాలకుడు. ఈ తాత్కాలిక పాలకుడికి మహఫజ్ ఆలమ్ అనే సలహాదారు ఉన్నాడు. ఇప్పుడు పాకిస్తాన్ చంకలో ఉన్న ఈ దేశం, దాని నాయకత్వం ఎటు పోతున్నదో అర్థం కావడం లేదు. డిసెంబర్ 16న పాకిస్తాన్ నుంచి విముక్తమైన రోజుగా ఉత్సవాలు జరిపారు. ఆరోజే ఆలమ్ ఒక పోస్ట్ పెట్టాడు. తరువాత అంతా ఛీ అనడంతో తొలగించాడు. ఈ ఆలమ్




ఉద్దేశం భారత్‌లో ఈశాన్యం, ఉత్తర భారతం అంటూ వర్గీకరించి తంపులు పెట్టడం. ఒక మ్యాప్ తయారు చేసి అందులో పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాంలు బాంగ్లాదేశ్‌లో భాగాలుగా చిత్రించాడు. ఆ రాష్ట్రాలలో నివసించేవారికీ బాంగ్లాదేశీయులకీ మతాచారాలలో భేదాలు ఉన్నా, ఒకే జీవన విధానమని పెద్ద పెద్ద కబుర్లు చెప్పాడు. తూర్పు పాకిస్తాన్ ఎందుకు ఏర్పడిందంటే, హిందువులలో అగ్రకులాల వారు బెంగాల్ పట్ల అనుసరించిన వైఖరి వల్లనేనని కూడా తేల్చేశాడు. ఇండియా నుంచి పూర్తి స్థాయి స్వాతంత్ర్యం తెచ్చుకోవడానికి 1971 ఉదంతాలను 2024లో పునరావృతం చేస్తామని కూడా హెచ్చరించాడు. చూద్దాం, ఈ పదిరోజులలో ఏం జరుగుతుందో!

# పర్యాటకం అంటే కాసుల పంట

ప్రపంచంలో పర్యాటరంగం ఆధారంగానే ఆర్థిక వ్యవస్థను నడుపుకుంటున్న పరిపుష్టం చేసుకుంటున్న దేశాలు ఉన్నాయి. భారత్ కూడా పర్యాటరంగాన్ని అభివృద్ధి చేసుకుంటే తన ఆర్థిక వ్యవస్థను గొప్పగా సుసంపన్నం చేసుకోగలుగుతుందని ఉత్తరప్రదేశ్ నిరూపించింది. అంతే తప్ప ముస్లిం కట్టడాలు, కోటలు చూపించి ఇవే భారతదేశం అని నమ్మించే ప్రయత్నం



చేసే పర్యాటకరంగం అడుగు కూడా ముందుకు వేయదు. ఇదే రుజువు చేసింది ఉత్తరప్రదేశ్.

ఉత్తరప్రదేశ్ జలవనరులు, నమామి గంగ శాఖల మంత్రి స్వతంత్ర దేవ్ సింగ్ డిసెంబర్ 18న ఇచ్చిన వివరాలు చూడండి! రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 3 లక్షల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతున్నది. భదోహి అనే చోట రామ్‌జానకి ట్రస్ట్ నిర్మించ తలపెట్టిన భారీ శివాలయానికి పునాదిరాయి వేసే కార్యక్రమంలో మంత్రి ఈ విషయం చెప్పారు. 180 అడుగుల ఎత్తయిన శివాలయం ఇక్కడ నిర్మిస్తారు. కేవలం హిందువులకు సంబంధించిన కట్టడాలే కాకుండా, అన్ని మతాల వారి పురాతన కట్టడాల గురించి ప్రచారం చేసి





# సరైన ఉద్యమం

రెండు మూడు దశాబ్దాల క్రితం దలైలామా ఒక విశిష్ట ఉద్యమం నిర్వహించారు. బొమ్మ తుపాకులు కనిపిస్తే ధ్వంసం చేయడమే ఆ ఉద్యమం. వాటి మూలంగా చిన్నారులలో హింసా ప్రవృత్తి ప్రబలుతున్నదని ఆయన వాదన. నిజమే మరి! ఇప్పుడు అంతటి పోరాటం అవసరమైన పెద్ద బెడద చిన్న పిల్లలలో ఫోన్ వ్యవసనం. నిజం, చిన్న పిల్లలకు సెల్‌ఫోన్ ఒక వ్యవసనం స్థాయికి చేరుకుంది. అత్యంత తీవ్ర స్థాయికి చేరిపోయిన ఈ వ్యసనం నుంచి చిన్నారులను రక్షించడానికి దావూదీ బోహ్రా వర్గం అంతర్జాతీయ స్థాయిలో ఒక ఉద్యమం ఆరంభించింది. సెల్‌ఫోన్‌ను అతిగా వినియోగించడం వల్ల దాపురించే తీవ్ర పరిణామాలను చిన్నారులకే కాదు, తల్లిదండ్రులకు కూడా తెలిపి, కన్ను తెరిపించే పనిని స్వీకరించింది. ఇందుకోసం విద్యాసంస్థలు, ప్రజా సంఘాల సాయంతో గోష్ఠులు, సభలు నిర్వహిస్తున్నది. ఇలా మామూలు వ్యక్తులు చెబితే ఎదురు ప్రశ్నించే తల్లిదండ్రులు చాలామందే ఉంటారు. కాబట్టి మానసిక శాస్త్రవేత్తలు, వైద్యులతో కౌన్సిలింగ్ (తల్లిదండ్రులకి) ఇచ్చే కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. దావూదీ బోహ్రా వర్గం నాయకుడు సయెద్నా ముఫద్దల్ సైఫుద్దీన్ నుంచి ప్రేరణ పొంది ఆ వర్గం ఈ ఉద్యమం చేపట్టింది. ఇది ప్రపంచ స్థాయి ఉద్యమం.

మొబైల్ ఫోన్‌కు అతుక్కుపోవడం వల్ల ప్రతికూల ప్రభావాలు చాలా ఉన్నాయి. మానసికమైనవి, శారీరకమైనవి, ఉద్విగ్నతకు సంబంధించిన రుగ్మతలు పెరుగుతున్నాయి. అందుకే పిల్లల సెల్‌ఫోన్ వాడకం మీద ప్రపంచ వ్యాప్తంగానే ఆందోళన ఉంది. అతిగా ఫోన్ స్క్రీన్‌ను చూడడం వల్ల కళ్లు తీవ్ర శ్రమకు గురికావడమే కాకుండా, మయోపియాకు గురి అవుతాయని డాక్టర్ దీపక్ గార్గ్ అనే పిల్లల కంటి వైద్య నిపుణుడు చెబుతున్నారు. అందువల్ల నిద్రలేమి వస్తుంది. ఏకాగ్రత తగ్గుతుంది. ఆత్రుత, అసహనం, పీడన మొదలవుతున్నాయి. ఫోన్‌లకే అతుక్కు పోవడం వల్ల శరీరానికి అవసరమైన వ్యాయామం తగ్గిపోతోంది. ఆటలు ఆడవలసిన సమయంలో కూడా ఫోన్‌లు చూడడానికే మొగ్గు చూపుతున్నారు. అందుకే పిల్లల్లో స్థూలకాయం పెరిగిపోతున్నది. అతిగా ఫోన్ చూడడం వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బ తిన్న కేసులు కూడా ఉంటున్నాయని డాక్టర్ అబిజర్ మన్కడ్ చెబుతున్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బలహీన పడడం, తల్లిదండ్రుల పెంపకంలో వస్తున్న సున్నితత్వం చిన్నారులకు శాపంగా పరిణమించిందనే చెప్పాలి. ఏమైనా ఇలాంటి ఉద్యమం ప్రపంచమంతా రావాలి. ప్రజలంతా స్వాగతించాలి.


# స్వాతంత్ర్యం సత్యాగ్రహంతో రాలేదు

భారత్‌కు స్వాతంత్ర్యం ఎలా వచ్చింది? వెంటనే సమాధానం రాదు. కానీ ఆ స్వాతంత్ర్యం సత్యాగ్రహం వల్ల మాత్రం రాలేదు, దేశ ప్రజలు ఆయుధాలు పట్టడం వల్లనే వచ్చింది అన్నారు బిహార్ గవర్నర్ రాజేంద్ర అర్లేకార్. గోవా రాజధాని పనాజీలో డిసెంబర్ 20న జరిగిన ‘ఈశాన్యం భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం, సంక్షిప్త చరిత్ర (1498-1947)’ పుస్తకావిష్కరణ సభలో రాజేంద్ర ప్రసంగించారు. ఆనందితా సింగ్ ఈ పుస్తకం రాశారు. దేశ ప్రజల చేతులలో ఆయుధాలు చూసిన తరువాతే బ్రిటిష్‌వాళ్లు ఇక్కడ నుంచి జారుకుంటే మంచిదన్న నిర్ణయానికి వచ్చారని ఆయన అన్నారు. గోవాను పోర్చుగీసు వారు ఆక్రమించిన తీరుతెన్నుల గురించి చెబుతూ, ఇప్పటికైనా చరిత్రను



ఎవరికీ భయపడకుండా చెప్పుకోవడం మంచిదని పిలుపునిచ్చారు. నీవు పుట్టుకతోనే బానిసవు అన్న భావనను ఐసీహెచ్‌ఆర్ నూరిపోసిందని, దానినే నాటి ప్రభుత్వం సమర్థించిందని బిహార్ గవర్నర్ కాంగ్రెస్ పేరు ప్రస్తావించకుండా వ్యాఖ్యానించారు. దేశవాసులు ఆయుధాలు ఎత్తడం వల్లనే బ్రిటిష్ జాతి దేశం నుంచి వైదొలగిందని, నాడు బ్రిటిష్ పార్లమెంట్‌లో వినపడిన ఎంపీ ఉపన్యాసాలలో ఇదే ధ్వనించిందని అర్లేకార్ గుర్తు చేశారు. నాటి బ్రిటిష్ ఎంపీల మాటలలో ఈ దేశంలో సాయుధ తిరుగుబాటు భయం ధ్వనిస్తుందని ఆయన అన్నారు. అర్లేకార్ స్వస్థలం గోవాయే. గతంలో ఆయన అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పనిచేశారు. ★

ఆ రాష్ట్ర ఇతోధికంగా ఆదాయం సమకూర్చుకుంటున్నది. ఇదంతా ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వం వల్లనే సాధ్యమైందని కూడా మంత్రి వెల్లడించారు. వివిధ చారిత్రక, పౌరాణిక ప్రాధాన్యం ఉన్న నడవాలను అభివృద్ధి చేయడం వల్ల ఇంతవరకు రాష్ట్రానికి 60 కోట్ల మంది పర్యాటకులు వచ్చారని ఆయన చెప్పారు. త్వరలోనే ప్రారంభం కానున్న మహా కుంభమేళా కోసమే 45 కోట్ల మంది రాష్ట్రానికి వస్తారని అంచనా వేస్తున్నట్టు కూడా మంత్రి వెల్లడించారు. దీనితో వందకోట్ల మంది పర్యాటకులు వచ్చినట్టు అవుతుందని అన్నారు. మతం, రాష్ట్ర భద్రతల గురించి రాష్ట్ర ప్రజలలో కొత్త దృక్పథం ఏర్పడిందని చెప్పారు. మోదీ, యోగి అధికారంలోకి వచ్చిన తరువాత సనాతన ధర్మం పట్ల ఉన్న అభిమానం చాటుకునే ప్రక్రియ బలం పుంజుకుందని చెప్పారు. కొద్దికాలం క్రితం వరకు తల్లీకూతుళ్లు అయినా రాత్రి వేళ వేధింపులకు గురి కాకుండా ఇంటికి వచ్చే అవకాశం ఉండేది కాదని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి చెప్పారు.



# కథ

ఆ రోజు నాకు ఇంకా గుర్తుంది. అప్పటికి నా వయసు పదేళ్లు కూడా నిండలేదు. నాన్న బడి నుంచి ఇంటికి రాగానే ఆయన చుట్టూ తిరుగుతూ "నాకు చీర కొను నాన్నా!" అంటూ మారాం చేశాను. అమ్మ ఇచ్చిన మంచినీళ్లు తాగి గ్లాసు బల్ల మీద పెట్టి, నా తల నిమురుతూ "కొంటాన్లేరా బంగారు తల్లీ! ఇంకా నువ్వు చిన్నపిల్లవేగా. పెద్దయ్యాక కొంటాగా!" అన్నాడు నాన్న నవ్వుతూ. మా ఇద్దరినీ మురిపెంగా చూస్తూ గ్లాసు తీసుకొని వెళ్లిపోయింది అమ్మ.

అమ్మ చీర కట్టుకోవటం చూసి నాలో కూడా – చీర కట్టుకోవాలనే కోరిక బలంగా నాటుకుపోయింది. అమ్మ కట్టే చీరలు ఖరీదైనవో, తక్కువ రకమో అప్పట్లో నాకు తెలిసేది కాదు. కానీ అమ్మ ఏ చీర కట్టినా ఆ చీరకే అందం వస్తుందని నేను కాలక్రమేణా గ్రహించాను.

నేను పెద్దమనిషి అయినప్పుడు మామయ్య నాకు లంగా, ఓణీ తెచ్చాడు. అమ్మా, నాన్న తాహతుకి మించి వేడుక చేశారు. లంగా, ఓణీ కట్టుకుంటే కొంత వరకు బాగానే ఉన్నా చీర కట్టలేదనే అసంతృప్తి మాత్రం నాలో అలాగే ఉండిపోయింది.

* * *

అమ్మ చీరలు దండెం మీద ఆరేసినప్పుడు చిరుగులు బయట పడేవి. అప్పుడు బామ్మ కోపంగా చూసి "మన దరిద్రమంతా ఊళ్లో వాళ్లకు ప్రదర్శించాలా? ఇంట్లోనో, వెనక దొడ్లోనో తగల బెట్టరాదూ!?" అని మండిపడేది.

అమ్మ విరక్తిగా నవ్వి "ఆడవాళ్ల జీవితాలు అంతేలే అత్తయ్యా! చీరల్లో చిరుగులు, సంసారంలో కష్టాలు బయట పడకుండా గుట్టుగా నెట్టుకు రావాలి" అనేది. బామ్మ అమ్మ నెత్తిన మొట్టి "వేదాంతం బానే నేర్చావు దొంగకానా!" అంటూ నవ్వేది. ఆ మాటలు నాకు అర్థం అయ్యేవి కావు.

ఇంటికి బంధువులు వచ్చినప్పుడు ఉన్న దుప్పట్లు వాళ్లకు ఇచ్చి, పాత ముతక చీరలు మాకు పక్కమీద పరిచేది అమ్మ. అలా పడుకున్నప్పుడు అమ్మ ఒడిలోనే పడుకున్నట్లు ఉండేది నాకు.

చీరలు బాగా చిరిగిపోయి కట్టుకునే యోగ్యత లేకపోతే, ముక్కలుగా చేసి దిండ్లకు గలీబులు కుట్టేది అమ్మ. అవి కూడా జీర్ణమైపోతే ఇల్లు తుడవటానికి ఉపయోగించేది. కొన్ని ముక్కలు నాన్న సైకిల్ తుడుచుకోటానికి ఇచ్చేది.

నాన్న కట్టుకునే పంచెలు పెద్దవే ఐనా ఇన్ని రకాలుగా వాడటం చూడలేదు. ఏ గుడ్డకీ లేనన్ని ఉపయోగాలు చీరకే ఉన్నందుకు నాకు ఆశ్చర్యం కలిగింది. అప్పుడే అనిపించింది నాకు 'చీర కూడా అమ్మ లాంటిదే' అని.

ప్రతి సంవత్సరం సంక్రాంతికో, ఉగాదితో అమ్మ పెద్దత్త, చిన్నత్తలని మా ఇంటికి పిలిచి వాళ్లకి చీరలు పెట్టేది. బామ్మ అమ్మని దొడ్లోకి తీసుకెళ్లి "ఇలా చిరిగిన చీరలు ఎన్నాళ్లు కడతావే పిచ్చి మొద్దూ! ముందు నువ్వు మంచి చీరలు కొనుక్కో. వాళ్లకు ఎప్పుడైనా పెట్టొచ్చు" అని రహస్యంగా చెప్పేది. అయినా అమ్మ వినేది కాదు. పాపం నాన్న తన అక్కకి, చెల్లెలికి మంచి చీరలు కొని, ఆ సొమ్ము వాయిదాల్లో తీర్చేవాడు.

ఒకసారి పెద్దత్తకి పెట్టిన చీర లోపల కొద్దిగా చిరిగిపోయి ఉందట. పెద్దత్త ఊరుకి వెళ్లిన రెండు రోజులకే తిరిగి వచ్చి నానా రభస చేసింది. ఆడపడుచుకి చిరిగిన చీర పెట్టి పుట్టింటి గౌరవం మంట కలిపిందని అమ్మని తిట్టి పోసింది. ఆవిడకి సర్ది చెప్పేసరికి బామ్మకి, నాన్నకి తల ప్రాణం తోకకు వచ్చింది.

మా ఎదురింట్లోకి ఒక అయ్యంగార్ కుటుంబం వచ్చింది. ఆయన భార్య చీర కట్టే విధానం నాకు వింతగా తోచేది. అమ్మని అడిగితే "అరవ్వాళ్లు అంతే! ఎనిమిది గజాల చీరలు కడతారు. మనమైతే మొయ్యలేం



# చీర చిరిగిపోయింది!

బలభద్రపాత్రుని శంకర్



కూడా" అని నవ్వింది.

నాకు మాత్రం అలాంటి చీర ఒకసారైనా కట్టుకోవాలని ఉండేది. ఇదే మాట నా స్నేహితురాలు కాత్యాయనితో అంటే "అలాగైతే గుజరాతీ స్త్రీలు పైట చెంగు కుడి వైపు వేసుకుంటారు. మరాఠీలు గోచీలాగా కడతారు. గిరిజన స్త్రీలు పిక్కల పైకి కడతారు, జాకెట్టు వేసుకోరు. కేరళ వాళ్లు ఐతే అసలు పైటే వేసుకోరు. నువ్వు అవి కూడా కడతావా ఏంటీ కొంపతీసి?" అని గలగలా నవ్వింది.

వాళ్ల నాన్నగారి ఉద్యోగరీత్యా వాళ్లు చాలా రాష్ట్రాల్లో ఉండటంతో దానికి చాలా విషయాలు తెలుసు. వాళ్ల అమ్మ ఐతే భారతీయ సంస్కృతిలో చీరకున్న విశిష్టత గురించి చిన్న ఉపన్యాసమే ఇచ్చి, "అసలు ప్రపంచంలో చీర అంత అపురూపమైన అందమైన వస్త్రం మరొకటి లేదు. అది భారతీయ సంస్కృతికి ప్రతిరూపం" అంటూ ముక్తాయించింది.

కాత్యాయని మాటలకు నవ్వొచ్చింది కానీ, వాళ్ల అమ్మ మాటలు వింటుంటే, రకరకాలుగా చీరలు కట్టుకోవాలనే కోరిక మాత్రం నాలో బలపడింది. కానీ అది తీరే కోరిక కాదని కూడా నాకు తెలుసు.

***

ఎస్సెల్సీ పాస్ అవగానే నా చదువు ఆగిపోయింది. కాలేజీ చదువులు చదివించే స్తోమత నాన్నకు లేదని అమ్మ బాధగా చెప్పింది. నేను నాలుగు రోజులు అలిగి కూర్చున్నాను. నన్ను శాంత పరచటానికి నాన్న నాకు చీర కొన్నాడు. నా పదహారో పుట్టినరోజున నేను ఆ చీర కట్టుకుని మామయ్య వాళ్లింటికి వెళ్లాను. అత్తయ్య, మావయ్య నన్ను చూసి "ఎంత ఎదిగిపోయావురా చిట్టి తల్లీ!" అని ఆనందించి "శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు" అంటూ మనసారా దీవించారు.

ఇంటికి వస్తుంటే మావయ్య వాళ్లింట్లో సన్నజాజి పందిరి గుంజకు పట్టుకుని నా చీర చెంగు చిరిగింది. తొలిసారి కట్టుకున్న చీర చిరిగిపోవటంతో నేను దుఃఖం ఆపుకోలేక అక్కడే ఏడ్చాను. అత్తయ్య నన్ను ఓదార్చి "ఇంత మాత్రానికే ఏడుస్తారా పిచ్చి పిల్లా! మరో చీర కొనుక్కోవచ్చులే" అన్నది కానీ, నాకు మాత్రం అమ్మ చెప్పిన మాటలే నా చెవుల్లో మారుమ్రోగుతున్నాయి.

నాకు పద్దెనిమిదేళ్లు నిండకుండానే పెళ్లి చేసేశారు. నాన్న పనిచేస్తున్న స్కూల్లోనే కొత్తగా చేరిన మాస్టారే పెళ్లి కొడుకు. పెళ్లి సమయంలో మా అత్తగారు నాకు కంచి పట్టు చీర పెట్టింది. ఆ చీరను మురిపెంగా ఎన్ని సార్లు చూసుకున్నానో నాకే తెలియదు.

తొలిరాత్రికి నన్ను ముస్తాబు చేస్తున్నప్పుడు నేను చీర చెంగు జారిపోకుండా పిన్ను పెట్టుకుంటుంటే అందరూ ఫక్కున నవ్వారు. నేను అమాయకంగా చూస్తుంటే మా వదిన "లోపలికి వెళ్లాక విప్పేదానికి ఇంత బందోబస్తు ఎందుకమ్మా?మా తమ్ముడిని ఇబ్బంది పెట్టటం కాకపోతే!?'' అంటూ పరాచికాలాడింది.

నేను సిగ్గుతో ముడుచుకు పోయాను. మా వదిన అన్నట్లుగానే మా ఆయన కాస్త ఇబ్బంది పడ్డారు. చివరికి గట్టిగా లాగటంతో కొద్దిగా చిరిగింది. ఒక్క క్షణం ఆయన వంక కోపంగా చూశాను. కానీ ఆయన్ని ఏమీ అనలేక వెంటనే తల దించుకున్నాను.

ఆయన నా వంక లాలనగా చూసి "సారీ. అయినా ఈ సందర్భంలో చీరకి పిన్ను అవసరమా?" అని నవ్వుతూ తన పని తాను చేసుకుపోతుంటే నా కళ్లలో ఎరుపు బుగ్గల్లోకి పాకింది.

ఆదేమిటో నేను ఏ చీర కొనుక్కున్నా ఏదో కారణంగా కొద్ది రోజుల్లోనే చిరిగిపోయేది. నేను కోపంతో "అసలు నేను చీరలే కట్టను ఫోండి" అంటే మా ఆయన నా భుజాల చుట్టూ చేతులు వేసి "మరీ మంచిది" అని సరసమాడేవాడు. రోజులు గడుస్తున్న కొద్దీ ఆయన నవ్వుల స్థానంలో కోపం వచ్చి చేరింది. "మాటిమాటికీ చీరలు చింపుకుంటే ఎవరు కొంటారు?" అని కోప్పడేవాడు.

భర్తకి ఎదురు చెప్పటం మంచి లక్షణం కాదని నాకు మా పెద్దవాళ్లు చెప్పారు. అందుకని చాలా సందర్భాల్లో మౌనంగానే ఉన్నా, విసుగొచ్చినప్పుడు మాత్రం "నేనేం కావాలని చించుతానా?" అని తిరగబడేదాన్ని. నన్ను చూసి మా ఆయన నవ్వుతుంటే, నేను చీర చెంగులో మొహం దాచుకునేదాన్ని.

పండుగలు పబ్బాలు వచ్చినప్పుడు చీరలు కొనేవారు కానీ నచ్చినవి ఎన్నిక చేసుకునే భాగ్యం

అత్తగారింట్లో ఉండేది కాదు. మాది ఉమ్మడి కుటుంబం. మావఁగారి మాటకి ఎవరూ ఎదురు చెప్పేవాళ్లు కాదు. పెద్దవాళ్లు ఏ చీరలు తెస్తే అవే మా తోడికోడళ్లు, ఆడపడుచులు కట్టుకొనేవారం.

మా మావఁగారు గతించాక మా ఉమ్మడి కుటుంబం ఛిన్నాభిన్నం అయింది. పాత కాలంనాటి ఇల్లు అమ్మేసి తలా కాస్త పంచుకున్నారు అన్నదమ్ములు. మా బావగారు, మరుదులు వేరే కాపురాలు పెట్టుకున్నారు. మేము కూడా ఒక చిన్న ఇల్లు కొనుక్కుని, అత్తగారితో సహా ఆ ఇంటికి మారిపోయాము.

* * *

చీరల మీద నాకు మోజు పూర్తిగా తీరలేదు. ఇప్పుడిక తీరే అవకాశం కూడా లేదు. నా ముచ్చట నా కూతురి ద్వారా తీర్చుకుందామని అనుకుంటే "ఎందుకమ్మా బలవంతం చేస్తావు? చీర కడితే ఎంత అసౌకర్యంగా ఉంటుందో తెలుసా! మాటిమాటికీ కాళ్లకు అడ్డం పడుతుంది" అనేది. ఈ కాలం పిల్లలతో వాదించి గెలిచే సత్తా నాకు లేదు. దానికి చూడిదార్లే కొనేవాళ్లం.

నా కోడలూ అంతే! పెళ్లిపీటల మీదా, కార్యం రోజు తప్ప, ఏ సందర్భంలోనూ చీర కట్టిన పాపాన పోలేదు. ఆ విషయంలో కోడలు కూతుర్ని మించిపోయింది. ఏవేవో విచిత్రమైన డ్రెస్సులు వేసుకొని ఫ్యాషన్ పెరేడ్లో తిరిగినట్లు ఇల్లంతా తిరిగేది.

పిల్లల పెళ్లిళ్ల సందర్భంగా నా పెట్టెలోకి కొత్త చీరలు వచ్చి చేరాయి కానీ... నా దురదృష్టం ఏమిటో ఎంత కొత్త చీరైనా ఎక్కడో ఒక చోట డామేజ్ ఉండటమో, లేదంటే కొద్ది రోజులకే రంగు వెలిసిపోవటమో, అదీ కాకపోతే కట్టిన కొన్నాళ్లకే చిరిగిపోవటమో జరిగేది. దాంతో నాకు కొత్త చీరలు కొనాలంటేనే విరక్తి కలిగేది.

చూస్తుండగానే నా హోదా కన్నెపిల్ల, భార్య, అమ్మ స్థాయి నుంచి అమ్మమ్మ, బామ్మ స్థాయికి ఎదిగింది. ఇక సిల్కు చీరలు, ఫ్యాన్సీ చీరలు కడితే బాగుండదని నేత చీరలు కట్టటం మొదలెట్టాను.

మా ఆయన నన్ను చూసి "నేతచీరలో పాత సినిమా హీరోయిన్లా ఉన్నావు" అని ఎగతాళి చేస్తుంటే "ఏం చెయ్యను? కనీసం పిల్లలైనా చక్కగా రకరకాల చీరలు కడితే చూసి మురిసిపోదామనుకుంటే వీళ్లకసలు చీరలంటేనే పడదాయే!'' అని వాపోయాను ఎన్నోసార్లు.

నా బాధ అర్థం చేసుకున్న మా వారు "మనవ రాళ్లు కూడా పెద్ద వాళ్లయ్యారు కదా! ఈసారి పండక్కి వచ్చినప్పుడు నువ్వు దగ్గరుండి వాళ్ల చేత చీరలు కట్టించవోయ్! అసలు కంటే కొసరు ముద్దు కదా!" అనే వారు నన్ను అనునయిస్తూ.

చివరికి ఆ ముచ్చటా తీరింది. అమెరికా నుంచి

నా బాధ అర్థం చేసుకున్న మా వారు "మనవ రాళ్లు కూడా పెద్ద వాళ్లయ్యారు కదా! ఈసారి పండక్కి వచ్చినప్పుడు నువ్వు దగ్గరుండి వాళ్ల చేత చీరలు కట్టించవోయ్! అసలు కంటే కొసరు ముద్దు కదా!" అనే వారు నన్ను అనునయిస్తూ.



కొడుకు, ఆస్ట్రేలియా నుంచి కూతురు కుటుంబాలతో సంక్రాంతి పండక్కి వచ్చారు. మా వారు చేసిన హడావిడి అంతాఇంతా కాదు. కూతురికి, కోడలికి, ఇద్దరు మనవరాళ్లకి ఖరీదైన సిల్కు చీరలు తెచ్చారు.

మేము బలవంతం చేస్తే బొమ్మల కొలువు పేరంటం మొదలవక ముందు కాసేపు చీరలు సింగారించి సందడి చేశారు నా కూతురు, కోడలు. పేరంటం మధ్యలోనే చిరాగ్గా ఉందని, గుచ్చుకుంటున్నాయని విసుక్కుంటూ చీరలు విప్పి అవతల పడేసి నైటీల్లోకి మారిపోయారు.

టీనేజ్ దాటుతున్న నా మనవరాళ్లు చీరలు కట్టటానికి ఉత్సాహం చూపిం చారు. నాకు చాలా ముచ్చటేసింది. ఎప్పుడూ జీన్స్, స్కర్ట్ లాంటి డ్రెస్సులు ధరించే పిల్లలకి చీర కట్టటం చేతకాదేమోనని "ఎలా కట్టుకోవాలో నేను నేర్పిస్తాను రండర్రా!" అంటూ గదిలోకి పిలిచాను.

పిల్లలు సిగ్గుపడ్డట్లున్నారు. నన్ను దగ్గరకు రానివ్వలేదు. గంట తర్వాత మనవరాళ్లు ఇద్దరూ చీరలు కట్టుకొని ఆపసోపాలు పడుతూ బయటికి వచ్చారు. హాల్లో ఉన్న పేరంటాళ్లతో పాటు నేను కూడా వాళ్లని చూసి నోరు తెరిచి అలాగే చూస్తుండి పోయాను.

వాళ్లు తొడుక్కున్న జాకెట్లు ముందు భాగాన్ని, వెనుక భాగాన్ని పూర్తిగా కప్పలేక పోతున్నాయి. చీరలైతే బాగా బొడ్డు కిందకి కట్టుకున్నారు. నడుం, పొట్ట పచ్చగా దర్శనం ఇస్తున్నాయి.నాకు కోపం నషాళానికి అంటింది. గట్టిగా ఒక్క అరుపు అరిచి "ఏమిటే... ఏమిటే... ఆ చీరలు కట్టటం? ఎవరు నేర్పారు ఇలా కట్టుకోవాలని" అంటూ ఇంతెత్తున లేచాను.

పాపం పిల్లలు బిక్కచచ్చిపోయారు. నా కోపం చూసివాళ్ల అమ్మలు కూడా మౌనంగా ఉన్నారు. కాసేపటికి నా కూతురు పీల గొంతుతో "ఇది యూట్యూబ్ చూసి నేర్చుకున్నారమ్మా! ఇప్పుడు బయట అందరూ ఇలాగే కడుతున్నారు" అన్నది సంజాయిషీ ఇస్తున్నట్లు.

ఆడవాళ్ల విషయాల్లో జోక్యం చేసుకోవటం ఇష్టం లేదు మా ఆయనకి. మా పిన్ని మాత్రం "ఆడవాళ్లను చూస్తే అమ్మను చూసినట్లో, అమ్మవారిని చూసినట్లో ఉండాలి కానీ చిత్తచాపల్యం కలగకూడదు. ఇలా చీరలు కట్టటం ఎప్పుడైనా చూశామా!?" అని ముక్కున వేలేసుకుంది.

మా కోడలు పిల్లల వంక తీక్షణంగా చూసి "తీరిందిగా బులపాటం. చేతకానప్పుడు కట్టుకోవటం దేనికి? ఆ దిక్కుమాలిన చీరలు అవతల పారేసి మీ డ్రెస్సులు వేసుకోండి" అని పిల్లలిద్దర్నీ గదిలోకి తోసింది. చీరలు వద్దనటానికి ఆవిడగారికి మంచి అవకాశం దొరికింది.

దిక్కుమాలిన వేషాలు వేసే వాళ్లకి చీర దిక్కుమాలినదైపోయింది. నాకు ఇష్టమైన చీరలు నా వారసులకి ఇష్టం లేదు. నా తర్వాత ఇక ఈ చీర సంస్కృతి మా ఇంట్లో కనబడదు. నా మనసు చివుక్కుమంది. పండుగ పూట గొడవెందుకని నేను మిన్నకుండి పోయాను.

నాలుగు రోజుల తర్వాత పిల్లలు వెళ్లిపోయారు. ఇల్లు బావురుమంటుంది. మా ఆయన ఇంట్లో ఉండలేక ఏదో వంక పెట్టుకొని బయటకు వెళ్లారు. నేను కాలక్షేపం కోసం పిల్లల గదుల్లోకి వెళ్లి చిందరవందరగా పడున్న బట్టలను తీసి మడతలు పెట్టి బీరువాలోకి సర్దాను.

పిల్లల కోసం మా ఆయన కొన్న చీరలు బట్టల స్టాండ్ మీదనే దర్శనం ఇచ్చి నన్ను వెక్కిరిస్తున్నట్లు ఉన్నాయి. నాలో ఉక్రోషం పెరిగిపోయింది. మరో ఆలోచన లేకుండా ఆ చీరల్ని ముక్కలుగా కత్తిరించాను. సరిగ్గా అప్పుడే ఇంట్లోకి అడుగు పెడుతున్న మా ఆయన కంగారుగా "అదేంటి కొత్త చీరల్ని చించి ముక్కలు చేస్తున్నావు? నీకు పిచ్చిగానీ పట్టలేదు కదా!" అన్నారు.

నేను గట్టిగా నిట్టూర్చి "ఈ చీరలు పిల్లలు కట్టినప్పుడే చిరుగుపట్టాయి. మీ కంటికి అవి కనబడలేదేమో కానీ నాకు మాత్రం స్పష్టంగా కనిపించాయి" అన్నాను. మా ఆయన ఏదో అర్థమైనట్లు "చిరిగింది చీర కాదు దేవీ! మన సంస్కృతి" అన్నారు విచారంగా.

నేను టేపు తీసుకుని చీర ముక్కలు కొలుస్తూ "కిటికీలు, గుమ్మాలకు కట్టిన కర్టెన్లు పాతబడ్డాయి. ఈ చీరలతో కొత్తవి చేస్తాను" అన్నాను నవ్వుతూ. పసుపు రాసిన గుమ్మాలు కొత్త చీరల కోసం ఎదురు చూస్తున్నాయి.

వచ్చేవారం కథ..

**సామంపాతు సరస్వతీ**

– ఉలి










భారత క్రీడాచరిత్రలో 2024 పలు చిరస్మరణీయ విజయాలు అందించిన ఏడాదిగా నిలిచిపోతుంది. చదరంగం, క్రికెట్, బిలియర్డ్స్‌లో భారత్ విశ్వవిజేతగా నిలువగలిగింది.ఏడాది కాలంలో టీమ్, వ్యక్తిగత విభాగాలలో పలు అపూర్వ విజయాలు, అరుదైన రికార్డులు దక్కాయి.

# నవతరం విజయాల 2024!

సంవత్సరాలు వస్తూ పోతూ ఉంటాయి. అయితే క్రీడాపరంగా కలకాలం గుర్తుండిపోయే సంవత్సరంగా 2024 క్రీడాభిమానుల స్మృతి పథంలో నిలిచిపోతుంది. 11 సంవత్సరాల విరామం తరువాత ప్రపంచ పురుషుల చదరంగ టైటిల్, 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత పురుషుల టీ–20 ప్రపంచకప్ ట్రోఫీ భారత్‌కు గత ఏడాదికాలంలోనే దక్కాయి.

**యువతరం విజయాలు....**

ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా కలిగిన భారత్‌లో 18–25 సంవత్సరాల మధ్య వయసున్న క్రీడాకారులు అంచనాలకు మించి రాణించారు. కెనడాలోని టొరాంటో వేదికగా జరిగిన ప్రపంచ క్యాండిడేట్స్(చాలెంజర్), సింగపూర్ వేదికగా ముగిసిన ప్రపంచ చదరంగ పురుషుల టైటిల్ పోరులో భారత యువగ్రాండ్ మాస్టర్, 18 ఏళ్ల గుకేశ్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించాడు. చైనా గ్రాండ్మాస్టర్ డిన్ లీరెన్‌తో జరిగిన 14గేమ్స్ ల టైటిల్ సమరంలో గుకేశ్ 7.5- 6.5 పాయింట్ల తేడాతో నెగ్గడం ద్వారా విశ్వవిజేతగా అవతరించాడు. సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్ తరువాత క్యాండిడేట్స్ టోర్నీతో పాటు ప్రపంచ టైటిల్‌నూ నెగ్గిన భారత రెండో గ్రాండ్ మాస్టర్‌గా గుకేశ్ రికార్డుల్లో చేరాడు.

**2007 తరువాత భారత్ కు టీ-20 ప్రపంచకప్....**

క్రికెట్ అభిమానులు ఎంతకాలంగానో ఎదురుచూస్తూ వచ్చిన ఐసీసీ ప్రపంచకప్ ఎట్టకేలకు భారత్‌కు చిక్కింది. కరీబియన్ ద్వీపాలు, అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆతిథ్యంలో జరిగిన 2024 ఐసీసీ టీ–20 ప్రపంచకప్‌ను రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత్ చేజిక్కించుకోగలిగింది. టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాను అధిగమించడం ద్వారా భారత్ 2007 తరువాత మరోసారి టీ–20 ప్రపంచకప్ ను, 2011 వన్డే ప్రపంచకప్ తరువాత మరో ఐసీసీ ట్రోఫీని సాధించగలిగింది. వ్యక్తిగతంగా భారత యువఓపెనర్ యశస్వి జైస్వాల్ కళ్లు చెదిరే పలు రికార్డులు సాధించగలిగాడు.

2025 ఐపీఎల్ మెగా సీజన్ కోసం నిర్వహించిన వేలంలో కోటీ 5 లక్షల రూపాయల ధర దక్కించుకోడం ద్వారా 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రికార్డుల్లో చేరాడు. 13 సంవత్సరాల ప్రాయంలోనే జైపూర్ ఫ్రాంచైజీ ( రాజస్థాన్ రాయల్స్) జట్టులో చేరడం ద్వారా వైభవ్ రికార్డు నెలకొల్పాడు.

మహిళా క్రికెట్ వ్యక్తిగత విభాగంలో భారత ఓపెనర్ స్మృతి మంధన నాలుగు వన్డే శతకాలు బాదడం ద్వారా మహిళా క్రికెట్ చరిత్రలోనే నాలుగు వన్డే శతకాలు దక్కించుకున్న తొలి క్రికెటర్‌గా గుర్తింపు సంపాదించింది. కెప్టెన్‌గా బెంగళూరు రాయల్ చాలెంజర్స్‌కు 2024 ఐపీఎల్ మహిళా ట్రోఫీని అందించింది.

**ఒలింపిక్స్ రజత పతక వీరుడు నీరజ్...**

2024 పారిస్ ఒలింపిక్స్ పతకాల పట్టికలో భారత్ దిగజారినా..పురుషుల జావెలిన్ త్రో విభాగంలో రజత పతకంతో పరువు దక్కించాడు. టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ నెగ్గిన నీరజ్..పారిస్ ఒలింపిక్స్ లో మాత్రం రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

మహిళల పిస్టల్ షూటింగ్ లో 22 ఏళ్ల మను బాకర్ అరుదైన రికార్డు సృష్టించింది. ఏర్ పిస్టల్ 10 మీటర్ల వ్యక్తిగత విభాగంలో కాంస్య, మిక్సిడ్ టీమ్ విభాగంలో మరో కాంస్య పతకం సాధించి తనకు తానే సాటిగా నిలిచింది. అయితే..ఒకే ఒలింపిక్స్ లో రెండు పతకాలు సాధించిన భారత తొలి మహిళగా మను బాకర్ రికార్డుల్లో చోటు సంపాదించడమే కాదు..తనకు తానే సాటిగా నిలిచింది.

రెండు దశాబ్దాల భారత ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి మహిళ ఘనతను కరణం మల్లీశ్వరి సాధిస్తే..రెండు వేర్వేరు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన మహిళగా మరో తెలుగుతేజం పీవీ సింధు నిలిచింది.

**హాకీలో భారత్ అదేజోరు.....**

హాకీ పురుషుల విభాగంలో భారత్ మరోసారి ఆసియా అత్యుత్తమజట్టుగా నిలిచింది. డ్రాగ్ ఫ్లిక్ స్పెషలిస్ట్ హర్మన్ ప్రీత్ సింగ్ నాయకత్వంలో భారతజట్టు ఆసియా చాంపియన్స్ ట్రోఫీ బంగారు పతకంతో పాటు, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతకాన్ని నిలుపుకోగలిగింది. వరుసగా రెండు ఒలింపిక్స్ (2020 టోక్యో, 2024 పారిస్ )లో రెండు పతకాలు సాధించిన జట్టుగా భారత్ నిలిచింది.

నాలుగు పదుల వయసులో ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్ నెగ్గడం ద్వారా భారత ఎవర్ గ్రీన్ స్టార్ పంకజ్ అద్వానీ తన ప్రపంచ రికార్డును తానే అధిగమించాడు. ఒకటి కాదు..రెండుకాదు. ఏకంగా 28వసారి ప్రపంచ ట్రోఫీని అందుకోడం ద్వారా వారేవ్వా అనిపించాడు. తొలిసారిగా 2003లో ప్రపంచ స్నూకర్ టైటిల్ సాధించడం ద్వారా జైత్రయాత్రకు శ్రీకారం చుట్టాడు. 2003 నుంచి 2018 మధ్య మొత్తం 18 ప్రపంచ టైటిల్స్, 2024 వరకూ 28 ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్స్ సాధించాడు. భారత క్రీడాచరిత్రలోనే అత్యధిక ప్రపంచ టైటిల్స్ సాధించిన ఏకైక క్రీడాకారుడిగా రికార్డుల్లో చోటు సంపాదించాడు.

2005, 2008, 2014, 2016, 2017 2018 సంవత్సరాలలో పంకజ్ అద్వానీ 150 పాయింట్ల ఫార్మాట్లో ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడమే కాదు...టైమ్ ఫార్మాట్లోనూ 2005, 2007, 2008, 2009, 2012, 2014, 2015 సంవత్సరాలలో విశ్వవిజేతగా నిలిచాడు. గత ఏడేళ్లుగా ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్స్ నెగ్గుతూ తన ట్రోఫీల సంఖ్యను 28కు పెంచుకోగలిగాడు.

మొత్తం మీద గత ఏడాదికాలం భారత్‌కు మిశ్రమఫలితాలు ఎదురైనా క్రికెట్, హాకీ, చదరంగం, బిలియర్డ్స్ క్రీడల్లో సాధించిన విజయాలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయి. ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# వైభవంగా సాగర హారతి

**చీరాల:** బాపట్ల జిల్లా చీరాల ఓడరేవులో డిసెంబర్ 14, మార్గశిర పౌర్ణమి నాడు సామూహిక సాగర హారతి కార్యక్రమం వైభవంగా జరిగింది. డాక్టర్ తాడివలస దేవరాజ్ పర్యవేక్షణలో ఇది జరిగింది. భారత ధర్మదేవత బిరు దాంకితులు, తాళ్లాయపాలెం శ్రీ శైవ క్షేత్ర పీఠాధి పతులు శ్రీశ్రీశ్రీ శివస్వామీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని, సంస్కృతి, సంప్రదాయాలు పాటించాలని, భారతమాతను పూజించటం ద్వారా దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.





హైందవధర్మంలోని గొప్పతనాన్నీ, సామూహిక సాగర హారతి విశిష్టతనూ వివరించారు. జనవరి 5, 2025 న విజయవాడలో జరుగుతున్న హైందవ శంఖారావానికి లక్షలాదిగా హిందూ బంధువులు తరలి రావాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక ప్రాంత సహ సంయోజక్ అంబటి మారుతీరామ్, బాపట్ల జిల్లా సహ సంయోజక్ బండారు జ్వాలానరసింహం, ఏబీవీపీ అఖిలభారత కార్యవర్గ సభ్యురాలు అంబటి వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అహిల్యాబాయి త్రిశతాబ్ది ఉత్సవాలు

**విశాఖపట్నం:** ఆంధ్ర విశ్వవిద్యాలయం మహిళా సమన్వయం ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలు డిసెంబర్ 19, 2024న జరిగాయి. జస్టిస్ ఆనంది, సామాజిక సమరసత అఖిల భారత సంయోజక్ శ్యాంప్రసాద్, రాష్ట్ర సేవికాసమితి ఆంధ్రప్రదేశ్ సహ కార్యవాహిక ఉజ్వల పాల్గొని ప్రసంగించారు.






# వక్కలంక నరసింహమూర్తి ఇక లేరు

విశ్వహిందూపరిషత్ జ్యేష్ఠ కార్యకర్త వక్కలంక నరసింహమూర్తి డిసెంబర్ 11న తుదిశ్వాస విడి చారు. తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట దగ్గర కొంద్రుప్రోలు గ్రామంలో 1933లో ఆయన జన్మిం చారు. బాల్యం నుండి స్వయంసేవక్. ఉపాధ్యాయుడిగా ఉంటూ కొంతకాలం విస్తారక్‌గా పని చేశారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె సేవికాసమితి తెలంగాణ ప్రాంత సహకార్యవాహిక. మరొక కుమార్తె వాత్సల్య భారతి సంయోజిక. వీరు విహెచ్‌పి ప్రారంభం నుండి కార్యకర్తగా, కరెడ్ల సత్య నారాయణ, కేబీ సోమయాజులు, అశోక్ సింఘాల్ మార్గ దర్శనంలో పని చేశారు. ఏకాత్మత యాత్ర, రామ జన్మభూమి, అల్‌కబీర్, రామసేతు ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. వరంగల్ విభాగ్ కార్యదర్శిగా అన్ని కార్యక్రమాలు విజయవంతం చేస్తూ వచ్చారు. గణిత అధ్యాపకులుగా పనిచేస్తూ, కుటుంబ సహకారం తీసుకుంటూ వీహెచ్‌పీ కార్యక్రమాలలో నిర్విరామంగా పనిచేశారు.



# ఎస్సీ ముత్తయిదువులకు పాదపూజ

**తాండూరు** : తాండూరు తులసిగార్డెన్‌లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ముత్తైదువుల పాదపూజ కార్యక్రమం తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమానికేశ మహాసంస్థానం పీఠాధిపతి శంకరస్వామీ ఆధ్వర్యంలో డిసెంబర్ 8న జరిగింది. దీనిలో 108 మంది మహిళలకు శంకరస్వామీ పాదపూజ చేసి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 300 మంది మహిళలకు వస్త్రాలు, తులసిమాల ప్రసాదంగా ఇచ్చారు. ఎస్సీ దంపతులచే గోపూజ, యజ్ఞం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవ్‌రావత్ పరమాత్మ నందగిరిస్వామీ, ఇతర స్వామీజీలు, ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సభ్యులు భాగయ్య, సంఘ





# 'అఖండజ్యోతిలా జీవించారు!'

### జస్టిస్ పర్వతరావు సంస్మరణ సభలో భాగయ్య





**భాగ్యనగర్ :** క్రమశిక్షణే ఊపిరిగా, సంఘ విలువలే కట్టుబాటుగా రుషి వంటి జీవనాన్ని గడిపిన పూర్వ క్షేత్ర సంఘచాలక్ స్వర్గీయ జస్టిస్ పర్వతరావు అందరికీ మార్గదర్శకులని సంస్మరణ సభలో వక్తలు నివాళి ఘటించారు. హైదరాబాదు నారాయణగూడలోని కేఎంఐటీలో డిసెంబర్ 21న జస్టిస్ పర్వతరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన మిత్రులు, స్వయంసేవకులు, ఆత్మీయులు, కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్వతరావుతో గల తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయకోవిదునిగా వృత్తి జీవితంలోను, ఆర్ఎస్ఎస్‌లో పలు బాధ్యతలు చేపట్టిన సందర్భాలలోను, వ్యక్తిగా తమ కుటుంబ జీవనంలోను పర్వతరావు చూపిన విలువలను, మానవీయతను సభ స్మరించుకుంది. ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సదస్యులు భాగయ్య స్పందిస్తూ జస్టిస్ పర్వతరావు సంఘం కోసం తనను తాను మార్చుకుని సంఘంలో లీనమై అఖండ జ్యోతివలె జీవించారన్నారు. జీవితంలోని ఒడిదుడుకులకు ఏనాడు చలించని ఈ ఆదర్శమూర్తి తిరుమల తిరుపతి సంఘర్షణ సమితి ఉద్యమ కాలంలోను, పలు ఇతర సందర్భాలలోను చేసిన త్యాగాలను వివరించారు.

తెలంగాణ ప్రాంత సంఘచాలక్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ జస్టిస్ పర్వతరావు సంఘం ఏ బాధ్యత ఇచ్చినా క్రమశిక్షణతో నిర్వహించేవారని, కేశవ మెమో రియల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులుగా కూడా విశేష సేవలు అందించారని ఆయనతో తన అనుబంధాన్ని సభలో పంచుకున్నారు. జస్టిన్ పర్వతరావు మనుమరాలు, సైకాలజిస్ట్ నందిని తన తాతయ్యను స్మరించుకుంటూ ఈ సభను నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ అఖిలభారత అధ్యక్షులు కొండా శ్రీనివాస మూర్తి, కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు జస్టిస్ నరసింహారెడ్డి, క్షేత్ర ప్రచారక్ భరత్‌కుమార్, ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ సహప్రాంత సంఘచాలక్ సుంకవల్లి రామకృష్ణారావు, ఆర్ఎస్ఎస్ ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్య కారిణిసభ్యులు యుగంధర్, వనవాసీ కల్యాణ పరిషత్‌లో అఖిలభారత స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తున్న కె.రామచంద్రయ్య, జస్టిస్ పర్వతరావు కుమార్తెలు పాల్గొన్నారు. కార్యక్రమంలో జస్టిస్ పర్వతరావు జీవితవిశేషాలను తెరపై ప్రదర్శించారు.

---


నాగర్ కర్నూల్

## జాగృతి పాఠకుల సమావేశాలు

**నాగర్‌కర్నూల్ : తెలంగాణ ప్రాంతంలో జాగృతి పాఠకుల సమావేశాలు ప్రారంభమయ్యాయి.**

**డిసెంబర్ 21న నాగర్‌కర్నూల్‌లో జరిగిన జాగృతి పాఠకుల సమావేశంలో పాలమూర్ విభాగ్ సంఘచాలక్ ఏమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రాంత ప్రచారప్రముఖ్ రాజగోపాల్. అలాగే డిసెంబర్ 22న కల్వకుర్తిలో పాఠకుల సమావేశం జరిగింది.**

## మాధవ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కరినగర్**: మాధవ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆరెపల్లి సీతారాంపూర్ బస్తీ శ్రీరాజరాజేశ్వర కాలనీలో డిసెంబర్ 15, 2024న జరిగింది. ఈ కార్యక్రమంలో డా.చక్రవర్తుల రమణాచారి, డా.ఎల్.రవికాంత్, డా. శేషశైలజ వైద్య బృందంతో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. బస్తీ లోని పెద్ద బొజ్జయ్య. బస్తి స్థితిగతులు, ఆరోగ్యసమస్యల గురించి వివరించగా, రమణాచారి ఆరోగ్యసూచనలు పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ శిబిరంలో మాధవ సేవాసమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు, కార్యదర్శి గుర్రాల మహేశ్వర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్, సమితి సభ్యులు, విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ పాల్గొన్నారు.




## తెలుసుకుందాం

# మహాలక్ష్మీ ఆలయం - కొల్హాపూర్



మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో కొలువుదీరిన ఆలయమిది. ఈ క్షేత్రంలో 108 శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ మహాలక్ష్మి అమ్మవారిని స్థానికులు అంబాబాయి అని పిలుస్తారు. 7వ శతాబ్దంలో ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరణ్‌దేవ్ నిర్మించినట్లు తెలుస్తోంది. సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి తాకే విధంగా ఈ ఆలయాన్ని నిర్మించడం ఇక్కడి ప్రత్యేకత. శివుని ఆజ్ఞ మేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యారని ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలుస్తోంది.

## కథ | మూర్ఖులకు సలహాలు ఇవ్వరాదు!

అనగనగా ఓ అడవి. ఆ అడవిలో ఒక జింక, కాస్త దూరంలో ఒక నక్కల గుంపు జీవిస్తున్నాయి.

ఆ జింక చాలా తెలివైనది. పైగా ఎవరి జోలికి వెళ్లేది కాదు.

చలికాలం వచ్చింది. చలి తీవ్రత బాగా పెరిగింది.

చలికి తట్టుకోలేక నక్కలు చలి మంట వేసుకోవాలనుకున్నాయి.

కొన్ని మిణుగురులను చూసి నిప్పు అనుకుని చలి కాచుకోసాగాయి.



## పద్యం

స్థానము తప్పివచ్చునెడఁ దానెటువంటి బలాఢ్యుడున్ నిజ
స్థానికుడైన యల్పుని కతంబుననైనను మోసపోవుగా
కానలలోపలన్ వెడలి గంధగజం బొకనాడు నీటిలో
గానక చొచ్చినన్ మొసలికాటున లోబడ కున్నె భాస్కరా!

**భావం :** భాస్కరా! మధించిన ఏనుగు అడవిని వదిలి నీటియందు ప్రవేశము గల్గిన తోడనే మొసలికి లొంగిపోయినది గదా! అలాగే మానవుడెంత బలము గల వాడైననూ తన స్థానమును విడిచి, అన్య స్థానమును చేరినచో బలము తగ్గి పరాభవములు పొందునని భావం.

## శ్లోకం

అమంత్ర మక్షరం నాస్తి, నాస్తిమూలమనౌషధమ్
అయోగ్యః పురుషోనాస్తి, యోజకస్తత్ర దుర్లభః

**భావం :** మంత్రం కాని అక్షరం లేదు. మందుకు పనికిరాని మూలిక లేదు. అయోగ్యుడైన వ్యక్తిలేదు. అయితే యోజకుడు దొరకడం కష్టం. మంచి యోజకునిగా మనం తయారైతే చాలు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| కలరా | ఎడ్వర్డ్ జెన్నర్ |
| స్మాల్ ఫాక్స్ | లూయిస్ పాశ్చర్ |
| టీబీ | అలెగ్జాండర్ ఫ్లెమింగ్ |
| పోలియో | జోనాస్ ఇ. సాల్క్ |
| పెన్సిలిన్ | కామిల్లే గురైన్ |

**సమాధానాలు :** కలరా–లూయిస్ పాశ్చర్; స్మాల్ ఫాక్స్–ఎడ్వర్డ్ జెన్నర్; టీబీ–కామిల్లే గురైన్; పోలియో–జోనాస్ ఇ. సాల్క్; పెన్సిలిన్–అలెగ్జాండర్ ఫ్లెమింగ్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### అలేఖ్ పాత్రా



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అలేఖ్ పాత్రా జూలై 1, 1923న ఒడిశాలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఉద్యమం పట్ల ఆసక్తి చూపారు. దాదాపు 18 ఏళ్ల వయస్సులో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. తన స్నేహితులతో కలిసి బ్రిటిష్ పాలనకు నిరసనగా నిమపాడా పోలీస్ స్టేషన్‌ను తగలబెట్టారు. ఈ సందర్భంగా పోలీసు కాల్పులు జరిగాయి. అతని స్నేహితుడొకరు అక్కడికక్కడే మరణించగా పాత్రా ప్రాణాలతో బయటపడి, అరెస్టయ్యారు. ఆయనను పూరీ జైలులో బంధించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా ఏమాత్రం వెనకడుగు వేయకుండా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. నవంబర్ 17, 1999న మరణించారు.



వాటి తెలివి తక్కువతనాన్ని దూరం నుంచి చూసి జింక నవ్వుకుంది.

వాటి దగ్గరకు వచ్చి 'మిత్రులారా..! అది నిప్పు కాదు, మిణుగురులు. వాటి వల్ల మీకు వెచ్చదనం రాదు.' అని సలహా ఇచ్చింది.

ఆ మాటలు విన్న నక్కల గుంపునకు కోపం వచ్చింది.

మాకే సలహాలు ఇచ్చేంత గొప్పదానివా? అంటూ జింకను చుట్టుముట్టి దాడిచేశాయి.

ఎలాగోలా వాటి నుంచి తప్పించుకున్న జింక.. మూర్ఖులకు సలహాలు ఇవ్వడం తప్పని తెలుసుకుంది.

★

## జనరల్ నాలెడ్జ్

1. జీవశాస్త్ర పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
2. కుంటాల జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
3. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ద్వీపకల్పం ఏది?

సమాధానాలు : 1. అరిస్టాటిల్; 2. తెలంగాణ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా); 3. భారత్.

## మెదడుకు మేత

ఒకటే తొట్టి,
రెండు పిల్లలు..
ఏమిటది?

జవాబు : వేరుశనగ

## మంచిమాట

**ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దాని వల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.**



# వారఫలాలు 30 డిసెంబర్ 2024- 05 జనవరి 2025




సింహంభట్ల సుబ్బారావు
6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

అనుకున్న కార్యక్రమాలు ఇబ్బందులు అధిగమిస్తారు. ప్రముఖులతో పరిచయాలు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనందంగా గడుపుతారు. వ్యాపారులు కొత్త పెట్టుబడులు సమీకరిస్తారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు లభించే అవకాశం. రాజకీయవేత్తలు, కళా కారులకు కార్యసిద్ధి. ఐటీ నిపుణులు, రచయితలకు మరింత అనుకూల వాతావరణం. 30,31 తేదీల్లో అనారోగ్యం. ఆకస్మిక ప్రయాణాలు. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆదాయం ఊరటనిస్తుంది. కొన్ని కార్యక్రమాలు సాఫీగాచేస్తారు. కుటుంబసమస్యలను పరిష్కరించుకుంటారు. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వాహనసౌఖ్యం. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు ఆశించిన లాభాలు. ఉద్యోగులకు అనుకూలస్థితి. రాజకీయవర్గాలకు ఒత్తిడులు తొలగుతాయి. కళాకారులు, క్రీడాకారులకు పరిస్థితులు అనుకూలం. 31,1తేదీల్లో ఖర్చులు అధికం. దూరప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. విద్యార్థులకు నూతనోత్సాహం. రాబడి గతం కంటే మెరుగ్గా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. మీ అంచనాలు కొన్ని నిజం చేసుకుంటారు. వ్యాపారులకు మరింత లాభాలు. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. కళాకారులకు విశేషంగా కలిసివస్తుంది. 2,3తేదీల్లో బంధువులతో విభేదాలు. శారీరక రుగ్మతలు. శివపంచాక్షరి పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సమాజంలో ప్రత్యేక గుర్తింపు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. ఇంటాబయటా అనుకూల పరిస్థితులు. స్థిరాస్తి కొనుగోలు యత్నాలు. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు. ఉద్యోగస్తులకు ఇబ్బందులు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు శుభవర్తమానాలు. రచయితలు, క్రీడాకారులకు మరింత అనుకూల సమయం. 4,5 తేదీల్లో దూరప్రయాణాలు. ఆప్తులతో విభేదాలు. ఆదిత్య హృదయం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆత్మీయులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఆదాయం సంతృప్తికరం. శత్రువులు కూడా స్నేహితులుగా మారతారు. వ్యాపారస్తులు లాభసాటిగా ఉండి ఊరట చెందుతారు. ఉద్యోగస్తులకు అనుకూల సమాచారం. పారిశ్రామికవేత్తలు, కళాకారుల ప్రయత్నాలలో పురోగతి. రచయితలు, క్రీడాకారులకు నూతన అవకాశాలు. జనవరి 3,4 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

పరిస్థితులను మీకు అనుకూలంగా మలచుకుంటారు. ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. ఆదాయంతోపాటు ఖర్చులు కూడా పెరిగే అవకాశం. అయితే ఖర్చులు కూడా పెరుగుతాయి. స్థిరాస్తుల కొనుగోలులో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారస్తులు లాభాల బాటలో పయనిస్తారు. ఉద్యోగస్తులకు ఉన్నతస్థితి. 30,31 తేదీల్లో దూర ప్రయాణాలు. సూర్యారాధన మంచిది.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అదనపు ఆదాయం సమకూరి ఎటువంటి అవసరాలైనా తీరతాయి. కొత్త కాంట్రాక్టులు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. వ్యాపారులకు తగినంత లాభాలు. ఉద్యోగులకు పరిస్థితులు అనుకూలం. రాజకీయవేత్తలకు ఊహించని అవకాశాలు. కళాకారులు, రచయితలకు ముఖ్య సమాచారం. 1,2తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిళ్లు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ముఖ్యమైన కార్యక్రమాలు కొన్ని వాయిదా వేస్తారు. స్వల్ప శారీరక రుగ్మతలు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. గృహనిర్మాణాల్లో కొంత జాప్యం. వ్యాపారులకు పెట్టుబడులు ఆలస్యం. ఉద్యోగులకు కొన్ని ఊహించని మార్పులు. కళాకారులకు కొన్ని చికాకులు తప్పవు. రాజకీయ వేత్తలు, క్రీడాకారులకు అంచనాలలో పొరపాట్లు. 2,3 తేదీల్లో శుభవార్తలు. ఉద్యోగయోగం. విష్ణుధ్యానం చేయండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

రాబడి మరింత ఉత్సాహాన్నిస్తుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. వ్యాపారులు తగినంత లాభాలు అందుకుంటారు. కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఉన్నతస్థితి. పారిశ్రామికవేత్తలకు కొత్త ఆశలు. కళాకారులు, రచయితలు పట్టుదలతో అవకాశాలు. 4,5తేదీలలో స్నేహితులతో వివాదాలు. అనుకోని ఖర్చులు. శ్రీ నృసింహస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. బంధువులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. ఆలయాలు సందర్శిస్తారు. ఉద్యోగులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. కళాకారులకు కొత్త అవకాశాలు. రచయితలు, క్రీడాకారులు లక్ష్యాలు సాధిస్తారు. 31,1 తేదీల్లో అనుకోని ఖర్చులు. బంధువులతో వివాదాలు. శారీరక రుగ్మతలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

రాబడి కోసం ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. సోదరులతో విభేదాలు పరిష్కరించుకుంటారు. స్థిరాస్తి విషయంలో అగ్రిమెంట్లు చేసు కుంటారు. ఒక కోర్టు వ్యవహారంలో అనుకూల పరిస్థితులు కనిపిస్తాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఉత్సాహవంతంగా గడుస్తుంది. 3,4తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్య పరమైన చికాకులు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొంత నిరాశ కలిగినా క్రమేపీ ఉత్సాహంగా గడుపుతారు. పరిస్థితులు అనుకూలించి ముందడుగు వేస్తారు. కుటుంబంలో శుభకార్యాలు. పరిచయాలు విస్తృతం. వాహనసౌఖ్యం. విద్యార్థులకు ఫలితాలు సంతోషదాయకం. వ్యాపారస్తులకు మరింత లాభాలు. ఉద్యోగస్తులకు సహచరులతో సఖ్యత. రచయితలు, క్రీడాకారులకు ఉన్నతమైన కాలం. 4,5తేదీల్లో వృథా ఖర్చులు. స్వల్ప అనారోగ్యం. అంగారక స్తోత్రాలు పఠించండి.

# పదరసం-494

### ఆధారాలు

**అడ్డం**

1) రాత్రివేళ పొలాల్లో విరామం లేకుండా అరిచే పురుగులు (4)
3) దయలేనివాడు, అతిక్రూరుడు (5)
6) అందమైన, నాజూకుతనం (3)
7) ఒక రకమైన తేనెటీగ (4)
9) తాకట్టు (3)
11) స్థిరత్వం సవ్యంగా లేదు (4)
14) క్షేమం (3)
16) నింపాది, నిదానం (4)
18) గుదికాలు, చీలమండ క్రిందిభాగం (3)
19) తిరగబడ్డ ఒక నది (3)
20) పేరు ప్రతిష్ఠలు లేని సామాన్యుడు (5)
22) ... బియ్యం ఒంటికి మంచిదట (3)
24) అటు నుంచి బురద (2)
26) సొగసు, అందం (3)
28) లోహాలను బంగారంగా మార్చేది (5)
29) తిరస్కారం, ఎదిరించడం (3)

**నిలువు**

1) పురుగు (3)
2) వర్షంతో పడే మంచుముక్కలు సరిగాలేవు (4)
3) కలత, ఆందోళన పటాపంచలైంది (4)
4) డప్పుకొడుతూ చేసే చాటింపు (3)
5) తలకిందులైన పెళ్లికొడుకు (3)
8) పూర్తిగా నష్టపోతే...తీసాడంటారు (3)
10) ధ్వంసమైన అంగడి (3)
12) తక్కిన, మిగిలిన (3)
13) పెద్దవారిలా మాట్లాడే చిన్నపిల్ల పైకొచ్చింది (4)
14) కులాలుడు (3)
15) సంగీత సంబంధమైన వేదం (4)
17) శివుడు (3)
21) సత్యవతి, వ్యాసుని తల్లి (4)
23) వర్షాకాలంలో వచ్చే మామిడి రకం(3)
25) జలుబు (2)
26) ఎరుక, కొందరు జానపద మహిళలు ఇది చెప్పి బియ్యం తీసుకుంటారు (2)
27) భయానకం, దారుణం (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | ■ | 3 | | 4 | | 5 |
| | ■ | ■ | 6 | | | ■ | | ■ | |
| 7 | 8 | | | ■ | | ■ | 9 | 10 | |
| ■ | | ■ | 11 | 12 | | 13 | ■ | | ■ |
| 14 | | 15 | ■ | | ■ | 16 | | | 17 |
| | ■ | 18 | | | ■ | | ■ | ■ | |
| 19 | | | ■ | ■ | 20 | | 21 | | |
| ■ | ■ | 22 | 23 | | ■ | ■ | | ■ | ■ |
| 24 | 25 | ■ | | ■ | 26 | | | ■ | 27 |
| ■ | 28 | | | | | ■ | 29 | | |

## పదరసం - 493 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కొ[1] | రి | వి[2] | ■ | ■ | పి[3] | ల్ల | న[4] | గ్రో | వి[5] |
| ల్ల | ■ | పా[6] | మ | రు | డు | ■ | క | ■ | జ |
| గొ[7] | డ్రా | లు | ■ | ■ | గు[8] | భే[9] | లు | ■ | య |
| ట్టు | ■ | న్న[10] | ప[11] | గో | ■ | ష | ■ | మా[12] | వి |
| ■ | చిం[13] | ■ | న్నా | ■ | భ[14] | జం | త్రీ[15] | ■ | లా |
| అం[16] | త | రం | గం | ■ | ద్ర | ■ | కం[17] | త[18] | సం |
| ■ | కా | ■ | ■ | స్వ[19] | త | హా[20] | ■ | మ | ■ |
| ■ | య | ■ | నా[21] | ■ | ■ | హా[22] | స | ల | ■ |
| క[23] | లు | పు | గో | లు | ■ | హూ | ■ | పా[24] | టు |
| ద్దు | ■ | ■ | బా | ■ | ఉ[25] | హూ | ■ | కు | ■ |




# విజయాలను మించిన వివాదాలు!

**ప్రతి సంవత్సరంలానే 2024లోనూ తెలుగు సినిమా విజయాలను వెలుగులను విరజిమ్మింది. జాతీయ స్థాయిలో 'పుష్ప-2' చిత్రం అతి తక్కువ సమయంలో రూ.1500 కోట్ల గ్రాస్ ను సాధించి, నయా రికార్డ్ను నెలకొల్పింది. ఒకపక్క అంతర్జాతీయ యవనికపై తెలుగు సినిమా తన కీర్తి పతాకాన్ని రెపరెపలాడిస్తూ ఉంటే... అదే రంగానికి చెందిన పలువురు పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ చక్కర్లు కొడుతూ తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునే పనిలో పడటం శోచనీయం.**

ఈ యేడాది స్ట్రయిట్ తెలుగు సినిమాలు దాదాపు 250 విడుదల అయ్యాయి. అనువాద చిత్రాలు 60కు పైగా జనం ముందుకు వచ్చాయి. వెరశి సుమారు 310 సినిమాలు ఈ యేడాది తెలుగువారిని పలకరించాయి. అగ్ర కథానాయకుల సినిమాలతో పాటు కొత్తవారి సినిమాలు అనేకం వెలుగు చూశాయి. కొత్త సంవత్సరం ప్రారంభం రోజునే ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాశ్ హీరోగా పరిచయం అయిన 'సర్కారు నౌకరి' మూవీ విడుదలై నిరాశకు గురిచేసింది. అయితే సంక్రాంతికి విడుదలైన సినిమాలలో 'హనుమాన్' అఖండ విజయాన్ని అందుకుంది. తేజ సజ్జా నటించిన ఆ సోషియో ఫాంటసీ మూవీ ఏకంగా రూ. 300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. మహేశ్‌బాబు నటించిన 'గుంటూరు కారం' కూడా కమర్షియల్‌గా సక్సెస్‌ను అందుకుంది. వెంకటేశ్ 'సైంధవ్', నాగార్జున 'నా సామిరంగా' ప్రేక్షకులను మెప్పించలేక పోయాయి.

ఫిబ్రవరిలో విడుదలైన చిత్రాలలో సుహాస్ నటించిన థాట్ ప్రొవోకింగ్ మూవీ 'అంబాజీ పేట మ్యారేజి బ్యాండ్' ఫర్వాలేదనిపించింది. ఈ నెలలో వచ్చిన రవితేజ 'ఈగల్', రజనీకాంత్ 'లాల్ సలామ్', సందీప్ కిషన్ 'ఊరిపేరు భైరవకోన' వంటి సినిమాల ఉన్నా... బాక్సాఫీస్‌లో ఇవి పెద్దంత ప్రభావాన్ని చూపించలేకపోయాయి. మార్చిలో వచ్చిన సినిమాలలో విజయాన్ని అందుకుంది కేవలం 'టిల్లు స్క్వేర్' ఒక్కటే. 'డీజే టిల్లు'కు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రాన్ని సైతం ప్రేక్షకులు ఆమోదించారు. అలానే శ్రీవిష్ణు 'ఓమ్ భీమ్ బుష్' సైతం ఫర్వాలేదని పించుకుంది.

ఏప్రిల్‌లో భారీ అంచనాలతో వచ్చిన విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించడంలో విఫలమైంది. కేరళలో సూపర్ హిట్ అయిన 'ప్రేమలు', 'మంజుమల్ బోయ్స్' వంటి సినిమాలు ఇక్కడ పెద్దంత ఆడలేదు. అనువాద చిత్రాలు 'రత్నం, డిమోంటీ కాలనీ' పరిస్థితి కూడా అదే. మే నెల సినిమా రంగానికి గడ్డుకాలంగా నిలిచింది. ఈ నెలలో అనువాద చిత్రాలతో కలిపి 28 విడుదల అయినా... ఏ ఒక్కటీ జనాలను మెప్పించలేదు. విశ్వక్ సేన్ నటించిన 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఓ వర్గాన్ని మాత్రమే ఆకట్టుకుంది.

జూన్‌లో కాజోల్ నటించిన లేడీ ఓరియంటెడ్ మూవీ 'సత్యభామ', చాందిని చౌదరి నటించిన 'యేవమ్', చిత్రాలు వచ్చాయి. ఇక విజయ్ సేతుపతి నటించిన 50వ చిత్రం 'మహారాజ' కూడా ఇదే నెలలో విడుదలైంది. బెస్ట్ స్క్రీన్ ప్లే కారణంగా ఈ చిత్రం తమిళులనే కాదు తెలుగువారినీ మెప్పించింది. ఈ నెలాఖరులో వచ్చిన ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి.' సినిమా జాతీయ స్థాయిలో మరోమారు ప్రభంజనాన్ని చూపించింది. ప్రభాస్‌తో పాటు దీపికా పదుకునే, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి అగ్రతారలు అందులో నటించడంతో భారీగా ప్రచారం జరిగింది. దానికి తగ్గట్టుగానే ఓపెనింగ్స్ వచ్చాయి. కొంత కాలంగా సాలీడ్ హిట్ లేకుండా అల్లల్లాడుతూ ఉన్న సినిమా రంగానికి 'కల్కి' విజయం కొత్త ఊపిరిలూదింది. అయితే ఆ తర్వాత నెలలోనే వచ్చిన 'ఇండియన్-2' బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టి దర్శకుడు శంకర్, హీరో కమల్ హాసన్, సిద్ధార్థ్ అభిమానులను నిరాశకు గురిచేసింది.

ఆగస్ట్‌లో వచ్చిన 'కమిటీ కుర్రాళ్లు'తో పాటు 'ఆయ్' సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలానే నాని 'సరిపోదా శనివారం' ఫర్వాలేదని పించింది. సెప్టెంబర్‌లో వచ్చిన 'మత్తువదలరా-2' గౌరవప్రదమైన విజయాన్ని అందుకోగా, దేవర' భారీ ఓపెనింగ్స్‌ను సాధించింది. 'ట్రిపుల్ ఆర్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్ అభిమానులను బాగానే మెప్పించింది. దీపావళి కానుకగా వచ్చిన మూడు చిత్రాలు ...దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్', కిరణ అబ్బవరం 'క', శివ కార్తికేయన్ 'అమరన్' చిత్రాలు విజయం సాధించడం విశేషం. నవంబర్‌లో వచ్చిన సినిమాలేవీ ఆ విజయాలను కొనసాగించలేక పోయాయి. ఈ నేపథ్యంలో వచ్చిన 'పుష్ప-2' పాత రికార్డులను తిరగరాసి, భారతీయ సినిమాలలో అతి తక్కువ కాలంలో వేయి కోట్లు సంపాదించిన చిత్రంగా నిలిచింది.

తెలుగు సినిమాలు, అవి సాధించిన విజయాలు యావత్ భారతీయ సినీ ప్రేక్షకులను ఇటువైపు చూసేలా చేశాయి. ఇదే సమయంలో సినిమా రంగంపై ముసురుకున్న నీలినీడలు సామాన్యమైనవి కావు. డ్రగ్స్ వాడకం మొదలు, అనైతిక సంబంధాల కొనసాగింపు కేసులలో నటీనటులు ఇరుక్కున్నారు. రాజకీయ పార్టీల అండదండలతో అత్యుత్సాహంతో విమర్శలు చేసి పోలీసు కేసులు ఎదుర్కొంటున్న ప్రముఖులు కొందరు ఉన్నారు. కుటుంబ వ్యవహారాలతో రోడ్డెక్కిన వారు, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోలు వివిధ కారణాలతో వార్తలలో నిలిచారు. అయితే... ఈ వివాదాలకు ఈ యేడాది చివరిలోపు ఫుల్‌స్టాప్ పడుతుందా? లేక కొత్త సంవత్సరంలోనూ వీటిపై జనాలు దృష్టిపెట్టేలా చేస్తుందా? అనేది చూడాల్సి ఉంది.

**అరుణ,** సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



# తొలి వార్షికోత్సవం దిశగా...



ఐదు వందల ఏళ్ల ఉద్యమం తరువాత అయోధ్యలో బాలరాముడిని భవ్య మందిరంలో తిరిగి ప్రతిష్ఠించుకున్నాం. ఆ శుభ ఘడియ చరిత్రలో చోటు చేసుకుని అప్పుడే ఏడాది. తొలి వార్షికోత్సవానికి అయోధ్య రామమందిరం ముస్తాబవుతున్నది. పౌష్య శుక్ల ద్వాదశికి (జనవరి 22, 2024) ప్రతిష్ఠ జరిగింది. భారతీయ పంచాంగం ప్రకారం ఆ తిథి ఈసారి జనవరి 11, 2025న వచ్చింది. ఈ సందర్భంగా మూడు రోజుల ఉత్సవాలకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 11వ తేదీ మధ్యాహ్నం 12.20కి కార్యక్రమాలు మొదలవుతాయి. ఆరోజు అంగద్ తిల అనే ప్రత్యేక ప్రసాదం భక్తులకు అందిస్తారు. ఈ ఉత్సవానికి నాటి ప్రాణప్రతిష్ఠకు పిలవలేకపోయిన వారందరినీ ఆహ్వానించాలని నిర్ణయించారు. ఆలయ ప్రాంగణంలోనే ఐదు ప్రదేశాలలో యజ్ఞశాలలు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో యాగ మంటపం కార్యక్రమం ఒకటి. ఇక్కడ హోమం చేసి అగ్నిదేవుడికి పూర్ణాహుతి చేస్తారు. ఆరు లక్షల మంత్రాలతో కూడిన శ్రీరామ మంత్ర యజ్ఞం కూడా రెండు దశలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. రామరక్షా స్తోత్రం, హనుమాన్ చాలీసా, పురుషసూక్తం, శ్రీసూక్తం, ఆదిత్య హృదయం, అధర్వశీర్ష పఠిస్తారు. తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఈ వివరాలు వెల్లడించారు.







From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 10


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.300/-




వెల : ₹.300/-





వెల : ₹.100/-





వెల : ₹.360/-




వెల : ₹.200/-





వెల : ₹.499/-





వెల : ₹.300/-





వెల : ₹.120/-





వెల : ₹.300/-





వెల : ₹.250/-





వెల : ₹.350/-




వెల : ₹.799/-




వెల :₹.399/-




వెల : ₹.549/-




వెల : ₹.400/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138
వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠి, హైదరాబాద్. 9440589722.
సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687